ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కడప
: fb.com/vaartha Digital
Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-1-2026 ఆదివారం సంపుటి: 31 సంచిక: 354 పేజీలు: 10+4 వెల: 8.00

అమెరికాలో మంచుతుపాను..
8వేల విమానాలు రద్దు 5వ
భారత్‌పై 25 శాతం
సుంకాలు తగ్గొచ్చు: అమెరికా

# సంస్కరణల దిశగా భారత్ పరుగులు

### 11 లక్షల మందికి రోజ్‌గార్ మేళా నుంచి ఉద్యోగాలు

### ప్రపంచంలో అత్యధిక యువ జనాభా భారత్‌లోనే: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 24:** సంస్కరణల దిశగా భారత్ పరుగులు పెడుతోందని, ఇందు కోసం ప్రపంచంలోని పలు దేశాలతో వాణిజ్య,మొబైలిటీ రంగాల్లో ఒప్పందాలు చేసుకుంటున్నదని ప్రధాని మోడీ అన్నారు. దీనివల్ల భారతీయ యువతకు ప్రభుత్వం పలు అవకాశాలు కూడా సృష్టించగలుగుతున్నదన్నారు. రోజ్‌గార్‌మేళాలో నియామక ఉత్తర్వులు పంపిణీచేసిన సందర్భంగా మోడీ మాట్లాడుతూ యువతకు ఉద్యోగ లక్ష్యంగా ప్రారంభం అయిన రోజ్‌గార్‌మేళా నేడు ఒక సంస్థగా మారిందని, ఈ వేదికపై లక్షలమంది ఉద్యోగాలు పొందారని, సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా భారత్ ఎదుగు తోందని, ప్రపంచంలో అత్యధిక యువజనాభా మనదేశంలోనే ఉందని, వారికి సమగ్ర అవకాశాలు కల్పించడమే ప్రభుత్వప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. అందుకోసం నిబద్ధ తతో పనిచేస్తున్నామని, వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలుకూడా చేసుకుంటున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందాలవల్ల దేశవిదేశాల్లోని భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిసానతయనిమోడీ అన్నారు. రోజ్‌గార్‌మేళా ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలమందికిపైగాయువతకు నియామకపత్రాలు అందించామన్నారు. దేశవ్యాప్తంగా 45 కేంద్రాల్లో 18వ రోజ్‌గార్‌మేళాను నిర్వహించారు.

మోడీ వర్చువల్‌గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో 61 వేలమందికి నియామక పత్రాలు అందించారు. వీటిలో 49,200 మంది హోంమంత్రిత్వశాఖ, పారా మిలిటరీ దళాలకు సంబంధించినవేనన్నారు. మహిళాకానిస్టేబుళ్లు భారీగా నియ మితులవుతున్నారని, గడచిన 11ఏళ్లలో ప్రభుత్వం అనేక సౌలభ్యకరమైన చర్యలు తీసుకున్నామన్నారు. బిఎస్ఎఫ్ మహిళాదళాలు సరిహద్దుల్లో జీరోలైన్‌వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్‌డే పెరేడ్‌లో సిఆర్‌పిఎఫ్ పురుషదళానికి మహిళా అసిస్టెంట్ కమాండర్ నాయకత్వం వహిస్తున్నదన్నారు. రోజ్‌గార్‌మేళా ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలుకల్పించడం ప్రభుత్వ నిబద్ధతను చాటి చెపుతోందని ప్రధాని అన్నారు.



రిపబ్లిక్‌డే కోసం శనివారం రాజధాని అమరావతిలో పోలీసు కవాతు దృశ్యం

### తొలిసారి అమరావతిలో

# ఆర్-డే వేడుకలు

### భారీ ఏర్పాట్లు చేసిన అధికారులు

### ముఖ్యఅతిథిగా రానున్న గవర్నర్ నజీర్ అహ్మద్

### హాజరుకానున్న సిఎం చంద్రబాబు, మంత్రులు, రాజధానికి భూములిచ్చిన రైతులు

**విజయవాడ, జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని పరిధి విశాల విస్తీర్ణంలో సువి శాలంగా, సుందరంగా అభివృద్ధి చేసిన కోర్ క్యాపిటల్ ఏరియాలో తొలిసారిగా ఆహ్లాదకర వాతా వర ణంలో భారీ ఏర్పాట్లు చేశారు. పచ్చదనం, విశాల ప్రాంగణాలు, అత్యుత్తమ మౌలిక వసతులతో ఆ ప్రాంతం వేడుకలకు మరింత శోభనిచ్చి, పాల్గొన్న వారందరికీ మరిచిపోలేని అనుభూతిని కలిగించ నుంది. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జనవరి 26 సోమవారం ఉదయం

>>2

# స్వచ్ఛతలో ఏపిని నం.1 చేస్తా

### ఇల్లు మనది.. రోడ్డు మనది కాదనే భావన ప్రజల్లో పోవాలి

### స్వచ్ఛతను తల్లిదండ్రులే తొలుత నేర్పాలి

### త్వరలో రాజమండ్రి, కడప, నెల్లూరులో చెత్త నుంచి విద్యుదుత్పత్తి ప్లాంట్లు

### నగరి 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**పుత్తూరు( చిత్తూరు జిల్లా), జనవరి 24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు తాను వివిధ మార్గాల్లో అనేక ప్రయత్నాలు చేస్తున్నానని, ఈ బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర ప్రజలు పరిశుభ్రత పాటించడం ద్వారా తనకు సహకరిస్తే కేవలం ఐదేళ్లలో స్వచ్ఛతలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచంలోనే నెంబరు వన్ స్థానంలో నిలపుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రజల్లో మార్పు రావాలని, ఇల్లు మనది..రోడ్డు మనది కాదనే భావన పోవాలని తెలిపారు. స్వచ్ఛత అనేది ప్రజల జీవన విధానంగా మారాలని ఆకాంక్షించారు. చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం పరిధిలోని నగరి పట్టణంలో శనివారం జరిగిన స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యక్తిగతంగానే కాకుండా ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుంటూ స్వచ్ఛత పాటించడాన్ని తల్లితండ్రులు చిన్నప్పటి నుంచే పిల్లలకు నేర్పే బాధ్యత తీసుకో వాలని సూచించారు. ఊరు పరిశుభ్రంగా వుంటనే ఇళ్లు శుభ్రంగా వుంటాయని తద్వారా ప్రజలు రోగాల బారిన పడకుండా ఆరోగ్యం వుంటారని తెలిపారు. రసాయనిక ఎరువులు వినియోగం ద్వారా భూమిలో నైట్రేట్, ఫ్లోరైడ్ వంటి రసాయనాలు భూగర్భ నీటిలో చేరిపోతున్నాయని, ఆ నీళ్లే తాగుతూ ప్రజలు క్యాన్సర్ వంటి రోగాలు కొనితెచ్చుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభు త్వం రాష్ట్రంలో 105 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిందని ఆరో పించారు. ఎక్కడ చూసినా చెత్త గుట్టల వల్ల గాలి, నీరు కలుషి తమైపో



శనివారం నగరి స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఇప్పటి వరకూ 90 శాతం చెత్తను శుభ్రం చేశామని, ఈ ఏడాది మార్చి నాటికి 1,12,00,000 చెత్త ను పూర్తిస్థాయిలో శుభ్రం చేసే బాధ్యత తాను తీసుకుం టానని హామీ ఇచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లను విశాఖపట్నం, గుంటూరులో నెలకొ ల్పామని,త్వరలోనే రాజమండ్రి, కర్నూలు, కడప,

>>2



సిఎం సభకు పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలు



రాష్ట్రం మీదుగా వెళ్లే హైదరాబాద్ - బెంగళూరు యాక్సెస్ హైవే

# 5 గంటల్లో బెంగళూరు!

### 44నం. హైవే ఆరు వరుసలుగా విస్తరణ

### కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వశాఖ తాజా నిర్ణయం

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మీదుగా టీజీ రాజధాని హైదరాబాద్ నుంచి కర్ణాటక కెపిటల్ బెంగుళూరు రోడ్డు మార్గంలో అయిదుగంటల్లోనే చేరుకొవచ్చు.అతి త్వరలో ఈ అవకాశం అందుబాటులోకి అధికారికంగా రానున్నది హైదరాబాద్ నుంచి ఏపీలోని కర్నూలు, అనం తపురం మీదుగా బెంగళూరు వరకు ఉన్న హైవే 44ను ఆరు వరుసలుగా విస్తరించి, యాక్సెస్ కంట్రోల్ చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ (మోర్త్) తాజాగా నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌బెంగళూరు హైవే44ను విస్తరించకుండా, దానికి సమాంతరంగా మరో గ్రీన్‌ఫీల్డ్ హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని భావించారు. ఈ మేరకు మూడు ఎలైన్‌మెంట్లతో అధ్యయనం చేయించారు. గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ప్రస్తుత ఎన్‌హెచ్44 నుంచి 1015 కి.మీ. దూరంలోనే సమాంతరంగా వెళ్తోంది. హైదరాబాద్- బెంగళూరు మధ్య ఎన్‌హెచ్44 ప్రస్తుతం 576 కి.మీ. ఉం డగా, గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ కూడా దాదాపు అంతే దూరం వస్తోంది. ఎన్‌హెచ్ 44 నుంచి 3040 కి.మీ. దూరంగా గ్రీన్‌ఫీల్డ్ కారిడార్‌ను తీసుకెళ్లాలని భావిస్తే దాని పొడవు, ఎన్‌హెచ్44 కంటే మరింత ఎక్కువవుతోంది. వీట న్నింటి నేపథ్యంలో గ్రీన్‌ఫీల్డ్ కారిడార్‌ను కొత్తగా నిర్మించే బదులు, ప్రస్తుత హైవేనే ఆరు వరుసలుగా విస్తరించి, దాన్ని యాక్సెస్ కంట్రోల్ చేయడం మేలన్న నిర్ణయానికి వచ్చారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను ఐదు నెలల్లో సిద్ధం చేయాలని గుత్తేదారు సంస్థను ఆదేశించారు. భూసేకరణ, నిర్మాణ వ్యయం తదితరాలన్నీ కలిపి ఎంతవుతుందనేది డీపీఆర్‌లో తేలనుంది. గ్రీన్‌ఫీల్డ్ కారిడార్‌కు రూ.13వేల కోట్లు అవు తుందని గతంలో అంచనా వేశారు. ఇప్పుడు పాతహైవేనే విస్త

>>2



కాలంతో పాటు బాధ్యతలు పెరుగుతాయి...
అందుకే మీ బీమా రక్షణ కూడా పెరగాలి.
మీ జీవిత గమ్యాలతో పాటు పెరిగే ఒక ప్యూర్ రిస్క్ ప్లాన్
సమర్పిస్తున్నాం
ఎల్ఐసి వారి బీమా కవచ్
యుఐఎన్: 512N360V01 | ప్లాన్ నం.: 887
నాన్-పార్, నాన్-లింక్డ్, లైఫ్, ఇండివిడ్యువల్, ప్యూర్ రిస్క్ ప్లాన్
ప్లాన్ ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంది
- బీమా మొత్తాన్ని స్థిరముగా లేదా పెంచుకొనే సౌలభ్యత
- సరళమైన ప్రీమియం చెల్లింపుల ఎంపికలు - సింగిల్, రెగ్యులర్ లేదా పరిమిత (5, 10 లేదా 15 సంవత్సరాలు)
- జీవితకాల బీమా భద్రత (100 సంవత్సరాల వరకు)
- నిర్ధారిత జీవిత దశలలో జీవిత బీమా రక్షణ పెంచుకునే సౌలభ్యత*
*40 సంవత్సరాల కంటే తక్కువ లేదా సమానమైన వయస్సు (చివరి పుట్టినరోజు) ఉన్న ప్రామాణిక జీవితానికి, రెగ్యులర్ ప్రీమియం చెల్లింపుతో లెవల్ సమ్ అష్యూర్డ్ ఆప్షన్ కింద మాత్రమే లభిస్తుంది.
డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827 | మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి
వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి/www.licindia.inని సందర్శించండి.
మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512
LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC/R1/2025-26/24/Tel

వరికపూడిశెల ప్రాజెక్టుకు

# పర్యావరణ అనుమతి

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన ప్రాజెక్టుకు కేంద్రం నుంచి లైన్ క్లియర్ అయ్యింది. పల్నాడు జిల్లాలో ప్లాన్ చేసిన వరికపూడిశెల ఎత్తి పోతల పథకానికి పర్యావరణ అనుమతులు మంజూరు అయ్యాయి. ఈనెల 9న జరిగిన సమావేశంలో కేంద్ర పర్యావరణ శాఖ ఆధ్వ ర్యంలోని నిపుణుల మదింపు కమిటీ చర్చిం చింది. ఈ మేరకు ఈ ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రతిపాదనలను కమిటీ పరిశీలించింది. అల్ప వర్షపాతం, వెనుకబాటుతనం వంటి అంశా లను పరిగణనలోకి తీసుకుంది. ఈ ప్రతి పాదనలపై చర్చించిన తర్వాత అనుమతులకు సిఫార్సు చేసింది. గత పదేళ్లుగా ఈ ప్రాజె క్టుకు అనుమతుల కోసం ఎదురు చూస్తున్నా క్రమంలో ప్రతిపాదనకు సమ్మతి లభించింది. ఈ ప్రాజెక్టు ద్వారా 84,500 ఎకరాలకు సాగునీరు, 20వేల మందికి తాగునీరు అం దించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ. 3,227.15కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు వల్ల 25 గ్రామాలకు సాగునీరు, 20 వేల మందికి తాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్ట్ కోసం 270 హెక్టార్ల భూమి అవ సరమని గుర్తించారు. అడిగొప్పుల, ఆత్మ కూరు, దరివేములప్రాంతాల్లో సేకరిం చనున్నారు. ఈభూములి 19.13

>>2



# రాష్ట్రంలో డబ్ల్యుఇఎఫ్ కేంద్రం ఏర్పాటు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఏర్పాటు కానున్నదని రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు.సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తన ఖాతా లో చేసిన పోస్టుద్వారా సీఎం ఈ విషయాన్ని నాల్గవ పారిశ్రామిక విప్లవం కోసం ప్రపంచవ్యాప్తంగా ఐదు కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయాలని వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. భారత్‌లోని ముంబై, తెలంగాణల్లో ఇప్పటికే రెండు డబ్ల్యూఈఎఫ్ కేంద్రాలు ఉన్నాయి. ఏపీలోనూ ఏర్పాటయ్యే సెంటర్‌తో వీటి సంఖ్య మూడుకు పెర గనుంది. ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఫ్రాన్స్, బ్రిటన్, యూఏఈల్లో ఈ కొత్త కేంద్రాలు ఏర్పాటుకానున్నాయి. ఈ కేంద్రాలు ప్రభుత్వాలు, ప్రైవేటు పరిశ్రమలతో కలిసి ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఎనర్జీ వంటి రంగాల్లో సవాళ్లను పరిష్కరిస్తాయని, సాంకేతికత ప్రయోజనాలను సమాజానికి అందేలా పనిచేస్తాయని డబ్ల్యూఈఎఫ్ అధ్యక్షుడు, సీఈవో బోర్జ్ బ్రెండే తెలిపారని వివరించారు. డబ్ల్యూఈఎఫ్‌తో ఈ భాగ స్వామ్యం, అవసరమైన చోట సామర్థ్యాన్ని పెంపొందించడంలో తమ నిబద్ధతను

>>2

మావోయిస్టు కీలక నేతలు అరెస్టు
కేడర్‌తో పాటు, ఫ్రంట్ సంస్థల సభ్యుల పట్టివేత
2వ
సిహెచ్‌సిల్లో 13 డయాలసిస్ కేంద్రాలు
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

# స్వచ్ఛతలో ఏపిని నం.1 చేస్తా

>> నెల్లూరులో ఏర్పాటు చేస్తామన్నారు. తిరుపతి, విజయవాడలో కూడా ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తం గా ఘన వ్యర్థాలనిర్వహణ కోసం 10,790 సెంటర్లు ఏర్పాటు చేసి వాటిని డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తామని తెలిపారు. త్వరలోనే వారానికి ఒకసారి ఇంటింటికీ స్వచ్ఛ రథాలు వస్తాయని ప్రజల నుంచి డ్రై వేస్ట్ అయిన ప్లాస్టిక్, పాలిథిన్ కవర్లు వంటి వాటిని సేకరించి ఆ చెత్తకు బదులుగా ప్రజలకు నిత్యావసర వస్తువులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యక్తులు కూడా చక్కగా తయారై పరిశుభ్రంగా వుండాలనే ఉద్దేశ్యంతో స్కూళ్లలో విద్యార్థులకు ముస్తాబు పథకం అమలు చేస్తున్నామన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని తాను ఒక ఉద్యమంగా చేపట్టానని చెబుతూ స్వచ్ఛ ఆంధ్ర కోసం రూ. 573 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ. 6.7 కోట్లు మంజూరు చేశామన్నారు. 200 ఆటోలు, 1200 ట్రై సైకిళ్లు, 5000 తోపుడు బండ్లు ఇచ్చామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా వచ్చే నాలుగేళ్లలో 26 వేల కిలోమీటర్ల మేరకు మ్యాజిక్ డ్రెయిన్‌లు నిర్మించి మురుగునీరు లేకుండా చర్యలు చేపతామని తెలిపారు.

**సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాను : సిఎం:** ఎన్నికలకు ముందు తాను సూపర్ సిక్స్ పథకాలకు హామీ ఇస్తే వాటిని అమలు చేయడం అసాధ్యమని ప్రతిపక్షం ప్రచారం చేసిందన్నారు. తాను అధికారంలోకి రాగానే ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పెన్షన్ల పెంపు, ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం వంటి సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసి సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశానని తెలిపారు. ఏడాదికి రూ. 33,000 వేల కోట్ల పెన్షన్లు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ రాక్షస పాలనపై తన మిత్రుడు పవన్‌కల్యాణ్‌తో కలిసి పోరాడానని, ప్రధాని నరేంద్ర మోడి సహకారం అందించారన్నారు. ఫలితంగా గత ఎన్నికల్లో 94 శాతం మంది అభ్యర్థులను గెలిపించారని తెలిపారు. గత 18 నెలల్లో 20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని, దేశ వ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు రావడానికి సుపరిపాలన కారణమని తెలిపారు.

**2027 నాటికి పోలవరం పూర్తి చేస్తా:** 2027 సంవత్సరాని కల్లా పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కృష్ణా నది నీళ్ల రాయలసీమకు తీసుకురావచ్చుననే ఆలోచన స్వర్గీయ ఎన్టీరామరావుకు వచ్చిందని, ఆ స్ఫూర్తితో తామను హంద్రీ - నీవా ద్వారా కృష్ణా నీళ్ల రాయలసీమకు తీసుకువచ్చానని తెలిపారు. గత ప్రభుత్వం రాయలసీమను రాళ్ల సీమగా మార్చిందని విమర్శించారు. కుప్పం నియోజకవర్గానికి కృష్ణా నీళ్ల తీసుకువచ్చామని, త్వరలోనే గాలేరు - నగరి ద్వారా చిత్తూరు జిల్లాలోని తూర్పు మండలాలకు సాగు, తాగు నీరు అందిస్తామని తెలిపారు. తాము అధికారంలో వుండే అయిదేళ్లలో కరెంట్ ఛార్జీలు పెంచమని స్పష్టం చేశారు. అలాగే రూ. 4,600 కోట్ల విద్యుత్ పన్ను భారం ప్రజలపై పడకుండా రద్దు చేశామని తెలిపారు. అనంతరం నగరి మునిసిపాలిటీలోని పరిశుభ్రంగా వుంచడంలో బాగా పనిచేసిన గ్రీన్ అంబాసిడర్స్ రాజేంద్రన్, మురుగమ్మ, నారాయణమ్మ తదితరులను ఆయన శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. బహిరంగ సభలో చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఛైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్, చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ల ప్రసాదరావు, నగరి, పూతలపట్టు, గంగాధరనెల్లూరు, కాళహస్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు గాలి భాను ప్రకాశ్, మురళిమోహన్, థామస్, సుధీరరెడ్డి, నెలవల విజయశ్రీ, కలెక్టర్ సుమిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారి అమరావతిలో ఆర్-డే వేడుకలు

>> నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్దం చేసింది. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్, అతిథిలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, హైకోర్టు న్యాయాధిపతులు, రాజధానికి భూములిచ్చిన రైతులు హాజరుకానున్నారు. శనివారం ఉదయం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ ఫుల్ డ్రెస్ రిహార్సల్‌ను ఘనంగా నిర్వహించారు. పరేడ్ రిహార్సల్‌కు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జే.శ్యామలరావు హాజరై పరేడ్ ను పరిశీలించారు. జంగారెడ్డిగూడెం ఏఎస్పీ పరేడ్ కమాండర్ ఆర్.సుస్మిత నుంచి డీజీపీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ముందుగా ఇండియన్ ఆర్మీ నాయిబ్ సుబేదార్ ఎల్.కే.ప్రసాద్, కర్నూలు ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ జీవీ రామి రెడ్డి, సీఆర్పీఎఫ్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ చెన్వీర్ గౌడ, కేరళ ఆర్మ్ డ్ పోలీస్ సీవీ జన్ సాన్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్ కు ఎస్వీ రమణ, ఏపీ బ్రాస్ బాండ్‌లో ఏపీఎస్పీ 11 వ బెటాలియన్ కు చెందిన టీవీ. రమణ, ఏపీఎస్పీ 6 వ బెటాలియన్ కు చెందిన ఎస్. శ్రీనివాసులు, ఇండియన్ ఆర్మీ పైప్ బాండ్ కు సుబేదార్ మొహంతీ, జీవీ సుబ్బారావు, ఎన్.సీ.సీ. బాయ్స్ కు జయంత్ వర్లోత్, ఎన్.సీ.సీ. గర్ల్స్ కు రేవతి, ఏపీ సోషల్ వెల్ఫేర్ కు కే. సునీత్ కుమార్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు ఏపీ మోడల్ స్కూల్, పాణ్యం కు చెందిన వై. ఇషాక్ రాజు, యూత్ రెడ్ క్రాస్ కు పి. సాయి రోహిత్‌లు కమాండర్ లుగా వ్యవహరించారు. వివిధ కంటింజెంట్స్ పరేడ్ లో ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ కవాతు ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివిధ శాఖలకు చెందిన 22 శకటాలను ప్రదర్శించారు.. వీటిలో వందేమాతరం కు 150 వసంతాలు ఇతివృత్తంగా సాంస్కృతిక శాఖ, పది సూత్రాల మిషన్ కింద పేదరికం లేని సమాజం ఇతివృత్తంతో ప్రణాళికా శాఖ, సెర్ప్ శాఖ లు, జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి ఇతివృత్తంతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ లు, నైపుణ్యం, ఉపాధి ఇతివృత్తంతో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, పర్యాటక శాఖ లు, నీటి భద్రత ఇతివృత్తంతో జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖలు, రైతువ్యవసాయ సాంకేతికత ) తో వ్యవసాయ శాఖ, మత్స్యశాఖ లు, ప్రపంచ ఉత్తమ లాజిస్టిక్స్ అంశంతో మౌలిక వసతులు పెట్టుబడులు, సముద్ర మరియు వైమా నిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ (ఖర్చు తగ్గింపు)- శక్తి, ఇంధనం ఇతివృత్తంతో నెడ్కాప్ (ఇంధనం), ఉత్పత్తి పరిపూర్ణత చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖలు, స్వచ్ఛ ఆంధ్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ (స్వచ్ఛాంధ్ర కార్పొరే షన్), పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలు, జీవితంలోని అన్ని రంగాల్లో లోతైన సాంకేతికత ఇతివృత్తంతో ఆర్టీజిఎస్ శాఖల శకటాలను రూపొందించారు. పరేడ్ ఫుల్‌డ్రెస్ రిహార్సల్స్‌లో గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, పోలీస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ అనుమతి

>> హెక్టార్లు అటవీ భూమి ఉంది. 4.86 టీఎంసీల నీటిని వెల్దుర్తి, దుర్గి, మాచర్ల, కారంపూడి మండలాల్లోని పొలాలకు సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకువరికపూడిశెల వాగు నుంచి ఎత్తిపోయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు గ్రామస్థులు చేసిన విజ్ఞప్తి మేరకు మొదట 24,900 ఎకరాలకు పరిమితమైన ఈ ప్రాజెక్టు పరిధిని 84,500 ఎకరాలకు పెంచారు. దీని కోసం గతేడాది అక్టోబర్ 31న జీవో కూడా విడుదలైంది. ఈ ప్రాజెక్టు వల్ల పల్నాడు జిల్లాలోని అనేక ప్రాంతాల ప్రజలకు మేలు జరుగుతుంది. మరోవైపు మరో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకుకు కూడా అనుమతులకు లైన్ క్లియర్ చేశారు. కడప, ప్రకాశం జిల్లాల్లో ఏపీ జెన్‌కో, ఎన్‌హెచ్‌పీసీ, గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కలిసి 334.8 హెక్టార్లలో తలపెట్టిన 800 మెగావాట్ల రాజుపాలెం క్లోజ్‌లూప్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును ప్లాన్ చేశాయి. ఈ ప్రాజెక్టుకు కూడా పర్యావరణ అనుమతులకు లైన్ క్లియర్ అయ్యింది. మరో వైపు అన్నమయ్య జిల్లాలో 489.1 హెక్టార్లలో నిర్మించాలని ప్లాన్ చేసిన వీరబల్లి ప్రాజెక్టుకు (పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్) సంబంధించిన అనుమతులను ప్రస్తుతం నిలిపివేశారు.

## రాష్ట్రంలో డబ్ల్యుఇఎఫ్ కేంద్రం ఏర్పాటు

>> తెలియజేస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇక 'ఎక్స్'లోనే మరో పోస్టులో ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదకశక్తి, పట్టణాభివృద్ధి, పర్యాటకం, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై యుఎఈ ముందుకు వచ్చిందని సీఎం చంద్రబాబు వివరించారు. అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటకశాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రితోను, యూఏఈకి చెందిన షరాఫ్ గ్రూప్తో ఏపీలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చ జరిగిందని వివరించారు. లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమింగ్ సాంకేతికతతో అమరావతిలో ఆధునిక నిర్మాణ యూనిట్ ఏర్పాటు, డీపీ వరల్డ్‌తో కలిసి పెద్ద స్థాయి పోర్ట్ టెర్మినల్స్, లాజిస్టిక్స్ మౌలిక వసతుల అభివృద్ధి కోసం పని చేయనున్నారు. విశాఖలో లూలూ గ్రూప్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణం పైనా చర్చించారు. యూఏఈతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఏపీలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, ఎగుమతులు మరింత వేగంగా పెరుగుతాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తితో కొత్త చరిత్రకు నాంది పలికామన్న సీఎం ఇక ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోనూ డ్రోన్లను ఉపయోగించబోతున్నామన్నారు. 2026లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీలో ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని గుర్తు చేశారు. 1000 కిలోమీటర్లకు పైగా సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీకి ఉన్న బలం అన్నారు. వచ్చే 34 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వెల్లడించారు. ఏపీకి వచ్చి అమలు చేస్తున్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా చూడాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి విధానాలను పరీక్షించాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఏపీకి మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ఏపీ పారిశ్రామికవేత్తలకు అతిపెద్ద మార్కెట్ అవుతుందని స్పష్టం చేశారు.

## 5 గంటల్లో బెంగళూరు!

>>రించి, యాక్సెస్ కంట్రోల్‌గా మార్చనున్నందున ప్రాజెక్ట్ వ్యయం తగ్గే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఎన్‌హెచ్44 మూడు రాష్ట్రాల పరిధిలో ఉంది. తెలంగాణలో 210 కి.మీ., ఏపీలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలో 260 కి.మీ., కర్ణాటకలో 106 కి.మీ. కలిపి మొత్తం 576 కి.మీ.ఉంది. దీన్ని ఆరు వరుసల యాక్సెస్ కంట్రోల్‌గా మారిస్తే వాహనాలు ఎటువంటి అవాంతరాలు లేకుండా వెళ్తాయి. అలాగే పరిమితంగా కొన్నిచోట్ల మాత్రమే ఈ హైవేలోకి ప్రవేశించేందుకు (ఎంట్రీ), అందులో నుంచి బయటకు వచ్చేందుకు (ఎగ్జిట్) అవకాశం కల్పిస్తారు. ఇందులో ప్రయాణించిన దూరం మేరకే టోల్ వసూలు ఉంటుంది. ఇరువైపులా రెండేసి వరుసలతో సర్వీస్ రోడ్లు నిర్మించనున్నారు. హైవేకు ఆనుకొని ఉండే గ్రామాలు, పట్టణాలకు చెందినవారు సర్వీసు రోడ్లపై రాకపోకలు సాగించొచ్చు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు వంటివి సర్వీస్ రోడ్లలో ప్రయాణించాల్సి ఉంటుంది. దక్షిణ భారతదేశంలోని మూడు ప్రధాన రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడును అనుసంధానం చేస్తూ నిర్మాణం జరుగుతున్న బెంగళూరుచెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే ఇప్పుడు తుదిదశకు చేరుకుంది. ఈ హైవే అందుబాటులోకి వస్తే చిత్తూరు జిల్లా వాసులు గంటన్నరలోనే బెంగళూరు లేదా చెన్నై చేరుకునే వీలుంటుంది. వి.కోట ప్రాంతం నుంచి అయితే కేవలం గంటలోనే బెంగళూరు చేరుకోవడం సాధ్యమవుతుంది. గరిష్ఠ వేగం గంటకు 120 కి.మీగా నిర్ధారించిన ఈ రహదారి, రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపునిచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## సిహెచ్‌సిల్లో 13 డయాలసిస్ కేంద్రాలు



### రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జనవరి 24,ప్రభాత వార్తప్రతినిధి:**గ్రామీణ కిడ్నీ రోగులకు కష్టాలు తొలగించేలా రాష్ట్రంలో కొత్తగా 13 డయాలసిస్ (రక్త శుద్ధి) కేంద్రాలను సెకండరీ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలను వేగవంతం చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకు మార్ యాదవ్ వెల్లడించారు. ఇంతకుముందు ప్రకటించిన వాటితో పాటు కొత్తగా మంజూరైన 5 తో కలిపి మొత్తం 13 డయాలసిస్ సెంటర్లు సెకండరీ ఆస్పత్రుల్లో రాబోతున్నా యని తెలిపారు. ఇందులో 2 కేంద్రాలు గిరిజన ప్రాంత ఆసుపత్రుల్లో ఉన్నాయని, వీటిల్లో అతి త్వరలో సేవలు ప్రారంభం అవుతాయని, మిగిలిన కేంద్రాలు ఏప్రిల్ నాటికి సిద్ధం అవుతాయని వెల్లడించారు.

**కొత్తగా 5 కేంద్రాల మంజూరు:** ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తిరుపతి జిల్లా రైల్వేకోడూరు, ప్రకాశం జిల్లా కొండేపి, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు, కడప జిల్లా మైదుకూరు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఒక్కొక్కటి చొప్పున డయాలసిస్ కేంద్రాన్ని ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పీఎంఎన్డీపీ) కింద మంజూరైనట్లు మంత్రి సత్యకుమార్ శనివారం తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. వీటికి ముందుగానే మరో ఆరు సెకండరీ ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు టెండర్లు పిలిచారు. ఈ జాబితాలోనికి తాజాగా ప్రకటించిన 5 కేంద్రాల (మొత్తం 11) ఆసుపత్రుల పేర్లను చేర్చనున్నారు.

**టెండర్ల దశలో ఉన్న కేంద్రాలు:** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు ఏరియా ఆసుపత్రుల్లో, ఎస్పీఎస్ఆర్ జిల్లా వెంకటగిరి, ప్రకాశం జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్ సి, కడప జిల్లా జమ్మలమడుగు ఆసుపత్రిలో ఒక్కొక్క డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ఇప్పటికే టెండర్లు పిలిచారు.

**అతి త్వరలోనే సీతంపేట, ఎస్.కోట ఆసుపత్రుల్లో సేవలు:** పైన పేర్కొన్న వాటితో నిమిత్తం లేకుండా ..విజయనగరం జిల్లా ఎస్.కోట, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రాలు రోగులకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి. కిడ్నీ రోగులకు సేవలు అతి త్వరలో ప్రారంభం కానున్నాయి.ఒక్కొక్క కేంద్రంలో రూ.85 లక్షలతో యంత్రాలు/పరికరాలు ఏర్పాటు ఒక్కొక్క కేంద్రంలో సగటున సుమారు రూ.85 లక్షలు విలువచేసే రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలు అందుబాటులోనికి వస్తాయి.

**13 కేంద్రాలకు కలిపి రూ. 11.05 కోట్ల వరకు వ్యయం:** ఒక్కొక్క కేంద్రంలో ఐదు చొప్పున మిషన్లు ఉంటాయి. ప్రతి కేంద్రంలో రోజుకి మూడు సెషన్ల లో రక్త శుద్ధి జరుగుతుంది. తద్వారా ఒక్కో కేంద్రం ద్వారా నెలకు 375 సెషన్ల ద్వారా బాధితులకు రక్త శుద్ధి జరుగుతుందని మంత్రి సత్యకుమార్ వివరించారు.



ఇంధన శాఖకు ప్రతీకాత్మ ఛాయా చిత్రం

## గ్రేడింగ్ పెంచుకుంటున్న ఏపి డిస్కంలు

### కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్తు డిస్కంలు క్రమంగా తమ గ్రేడింగ్‌ను పెంచుకుంటున్నాయి. కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించిన సమాచారాన్ని అనుసరించి గత ఆర్థిక సంవత్సరంలో ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్‌లు గ్రేడింగ్ పెరిగింది. 2023-24తో పోలిస్తే ఈ ఏడాది రెండు డిస్కంలు గ్రేడింగ్‌లు మెరుగుపరచుకున్నాయి. అదే సమయంలో ఏపీఈపీడీసీఎల్ గ్రేడింగ్ తగ్గింది. మొత్తం 54 విద్యుత్ సంస్థలకు కేటాయించిన గ్రేడింగ్ జాబితాలో సీపీడీసీఎల్ 23, ఎస్‌పీడీసీఎల్ 27 స్థానంలో ఉన్నాయి. ఈపీడీసీఎల్‌కు 31వ స్థానం దక్కింది. విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక, అంతర్గత పనితీరు, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు ఆధారంగా పనితీరు అంచనా వేసేందుకు కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ సమగ్ర విధానాన్ని రూపొందించింది. వాటిలో చూపిన పురోగతి ఆధారంగా 100 మార్కులను డిస్కంలకు కేటాయించింది. అందులో డిస్కంలు సాధించిన మార్కుల ఆధారంగా గ్రేడింగ్‌లు ఇచ్చింది. 15 బేస్ రేటింగ్ మెట్రిక్స్, 9 డిజ్ఇన్సెంటివ్ ఆధారంగా కేంద్రం డిస్కంల పనితీరును అంచనా వేసింది. ప్రతి యుటిలిటి పనితీరు సమగ్రంగా అంచనా వేసేందుకు 100 పాయింట్లు కేటాయించింది. డిస్కంలు సాధించిన మార్కుల ఆధారంగా (ఎ+, ఎ, బి, బి, సి, సి, డి) గ్రేడ్‌లు కేటాయించింది. డిస్కంల ఆర్థిక పనితీరు, కార్యాచరణ, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని గ్రేడింగ్‌ను డిస్కంలకు ఇచ్చింది. కేంద్రం 2024 25లో కేటాయించిన గ్రేడింగ్‌ల ప్రకారం ఏపీసీపీడీసీఎల్ 67.53 మార్కులతో బి గ్రేడ్ సాధించగా, 2024లో 31.52తో సి గ్రేడ్‌లో నిలిచింది. ఏపీఎస్‌పీడీసీఎల్ 54.24 మార్కులతో బి గ్రేడ్‌లో నిలవగా గత సంవత్సరం 19.52తో సిగ్రేడ్ వచ్చింది. ఏపీఈపీడీసీఎల్ 50.46 మార్కులతో బి గ్రేడ్ సాధించగా, 2024లో 65.12తో ఎ గ్రేడ్‌లో ఉంది. మొదటి రెండు డిస్కంలు గతంతో పోలిస్తే గ్రేడింగ్ పెంచుకుంటే ఎప్పుడూ గ్రేడింగ్‌లో ముందుండే ఈపీడీసీఎల్ గ్రేడింగ్ తగ్గింది. దీంతో మూడు డిస్కంలూ ఇప్పుడు ఒకే గ్రేడింగ్‌కుచేరాయి. డిస్కంలు సరఫరా చేసిన విద్యుత్‌కు బిల్లుల వసూల్లు 99.26 శాతంగా ఉంది. గత ఏడాది 94.91 శాతంగా ఉండేది. వార్షిక సాంకేతిక, వాణిజ్య నష్టాలు 2025లో 7.87 శాతంగా ఉంటే 2024లో 12.05గా ఉన్నాయి. సీపీడీసీఎల్‌కు రూ.9,688 కోట్లు నష్టాలు రాగా రూ.21,204 కోట్ల రుణాలు ఉన్నాయి. ఈపీడీసీఎల్ రూ.7,155 కోట్లు నష్టాలు సహా రూ.20,693 కోట్లు రుణాలు, ఎస్‌పీడీసీఎల్‌కు రూ.12,577 కోట్లు నష్టం రాగా, రూ.35,687 కోట్ల రుణం ఉంది.

## కేంద్రమంత్రి మేఘవాల్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**గన్నవరం(కృష్ణా), జనవరి 24, ప్రభాతవార్త :** కేంద్రన్యాయశాఖా మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌తో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భేటీ అయ్యారు. శనివారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయంలో వీరిభేటీ జరిగింది. నగరి నుండి హెలికాప్టర్‌లో గన్నవరం విమానాశ్రయానికి చంద్రబాబునాయుడు చేరుకున్నారు. డిల్లీ వెళ్ళేందుకు కేంద్రమంత్రి విమానాశ్రయానికి చేరుకోగా విఐపి లాంజ్‌లో వీరిద్దరూ కలుసుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్రానికి సంబందించిన పలు అంశాలపై కేంద్రమంత్రితో చంద్రబాబు చర్చలు జరిపారు. న్యాయశాఖ పరిధిలోని రాష్ట్ర సమస్యలను సత్వరమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. భేటీ అనంతరం రోడ్డుమార్గాన ఉండవల్లి నివాసానికి సియం బయలుదేరి వెళ్ళగా, ప్రత్యేక విమానంలో కేంద్రమంత్రి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఏపి బిజెపి అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్, యంపి సియం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ తవ్వకాల కేసు: వాయిదా వేసిన సుప్రీం కోర్టు

**విజయవాడ. జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:**వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమ మైనింగ్‌కు పాల్పడినందుకు రూ. 18 కోట్లు చెల్లించాలంటూ నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ జైప్రకాశ్ పవర్ వెంచర్స్ దాఖలు చేసిన కేసు విచారణను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఏజీ మసీహాతో కూడిన ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. విచారణ సందర్భంగా ఈ కేసులో ఇప్పటికే రూ. 8 కోట్లు డిపాజిట్ చేశారని, మిగతా డబ్బు డిపాజిట్ చేయాల్సి ఉందని జస్టిస్ కరోల్ ప్రస్తావించారు. రెండు ఆప్షన్లను సూచించారు. ఈ కేసును తిరిగి ఎన్జీటీకి పంపించి మిగిలిన మొత్తాన్ని ఎవరు చెల్లించాలనే అనే విషయాన్ని అక్కడ తేల్చడం లేదా సుప్రీంకోర్టే ఈ అంశంపై విచారణ జరిపి పర్యవేక్షణ కొనసాగించడంపై అభిప్రాయాన్ని చెప్పాలన్నారు. జైప్రకాశ్ వెంచర్స్ తరఫు న్యాయవాదులు తిరిగి ఎన్జీటీకి పంపించాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టే విచారించాలని కోరారు. జైప్రకాశ్ వెంచర్స్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ అందుబాటులో లేకపోవడం, కోర్టు సూచించిన ఆప్షన్లపై నిర్ణయం తీసుకోవడానికి సమయం కావాలని కోరడంతో తదుపరి విచారణను ధర్మాసనం బుధవారానికి వాయిదా వేసింది.

## కాలుష్యం గుప్పిట్లోకి విజయవాడ

**విజయవాడ.జనవరి24.ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యంత సౌలభ్యమైన ప్రణాళికబద్ధ నగరంగా విజయవాడకు గుర్తింపు. అటువంటి విజయవాడ ఇప్పుడు క్రమ.క్రమంగా కాలుష్యం గుప్పిట్లోకి చేరకుంటుంది. నగరంలో వాహనాల సంఖ్య పెరగడం, ఫ్యాక్టరీలు సహా పలు కారణాల వల్ల పొగ, కలుషిత వాయువులు గాల్లో చేరుతున్నాయి. దీనికితోడు గత ప్రభుత్వం నిరక్ష్యం కారణంగా ఈ సమస్య మరింత తీవ్ర మయ్యిందని సంబంధిత అధికారులు తెలుపు తున్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అత్యంత కా లుష్య నగరాలునా గుర్తించిన 131లో విజ యవాడ కూడా ఇప్పుడు చేరిందంటున్నారు. గణాంకాలను అనుసరించి కొవిడ్ నేపథ్యంలో 2020-21లో పీఎం10 (పర్టిక్యులేట్ మ్యాటర్) కాలుష్య పరిమాణం 56 పాయింట్లు నమో దైంది. 2022-23లో అత్యధికంగా 72 పాయిం ట్లు నమోదు కావడం ఆందోళన కలిగించింది. ఈ ఏడాది సైతం 65పాయింట్లు ఉన్నట్లు అధికా రులు తెలుపుతున్నారు. ప్రమాణాల ప్రకారం పీఎం10(కాలుష్య స్థాయి) 60 పాయింట్ల వరకు ప్రభావం ఉండదు. గత ఆరేళ్లగా నగరంలో కాలుష్య స్థాయి 56 నుంచి 72 మధ్య నమోదు కావడం పరిణామాలు తీవ్రంగా ఉన్నాయనే

## ప్రమాదవశాత్తు రైలు ఢీకొని 10 ఆవులు మృతి

**ఓబులవారిపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం సెకండ్ కాలనీ గ్రామం రైల్ ట్రాక్ వద్ద ప్రమాదవశాత్తు శనివారం రైలు ఢీకొనడంతో పది ఆవులు మృతి చెందాయి. టీకంపల్లి రోడ్డు రైల్వేట్రాక్ వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక ప్రజలు తెలిపారు. ఈ ఆవులు నూక నపల్లి లేక గాజుల రెడ్డిపల్లి గ్రామస్తులవిగా భావిస్తున్నారు. అంతేకాకుండా ఆవులు మేత మేసేందుకు ఆవులు మంద రోడ్డు ట్రాక్ వెంబడి వెళుతుండగా రైల్వే రోడ్డు దాటే సమయంలో ఒకసారిగా రైలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. దీంతో ఆవులు మృతి చెందడం చూసి పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### వారం - వర్జ్యం

25-01-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం,శ్రావణ కార్తె
సప్తమి రా.11.07
రేవతి మ.1.33
వర్జ్యం : ఉ.8.41-10.12
దు.సా.4.26-6.01
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం:**ఎదుటి వారి విషయంలో జోక్యం వద్దు. ఉద్యోగంలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. వైరి వర్గంలోని అనైక్యత మీకు లాభిస్తుంది.

**వృషభం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల లోని వారు ప్రభుత్వపరంగా ఆహ్వానాలు అందుకుంటారు. చిరకాల స్వప్నం నెరవేరే సమయం.

**మిథునం:**ఒక్కసారిగా అనేక అవకాశాలు మీ ముందుకు వస్తాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

**కర్కాటకం:**సానుకూలంగా ఆలోచించి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కీలక నిర్ణయాలు తీసుకోండి.

**సింహం:**మధ్యవర్తిత్వాలు, పంచాయితీలు లాభించవు. వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. క్రయ విక్రయాలలో లాభాలు.

**కన్య:** జీవిత భాగస్వామితో కొద్దిపాటి వివాదాలు తప్పకపోవచ్చు. మానసిక ప్రశాంతత కొంత లోపిస్తుంది.

**తుల :** సంఘంలో ఉన్నతమైనవారు మీకు అనుకూలంగా వ్యవహరించడం కొంత ఊరట కలుగుతుంది.

**వృశ్చికం:** కళారంగంలోని వారికి విదేశీ పర్యటనలు. సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** సోదర, సోదరీ వర్గంతో కలిసి ఇష్టాగోష్ఠి సాగిస్తారు. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త, వాహనసౌఖ్యం.

**మకరం:** ఏ పనిని చేపట్టినా ఆటంకాలు ఎదురవుతాయి. పని వత్తిడి అధికమవటం వలన క్షణం తీరక వుండదు.

**కుంభం:** సంతానం పరంగా అభివృద్ధిని సాధిస్తారు. పోటీ పరీక్షల అతి కష్టం మీద విజయం సాధిస్తారు.


**మీనం:**ఉద్యోగంలో అదనపు బాధ్యతలు పెరుగుతాయి. పై అధికారులతో మెలకువగా వ్యవహరించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మావోయిస్టు కీలక నేతలు అరెస్టు

## కేడర్‌తో పాటు, ఫ్రంట్ సంస్థల సభ్యుల పట్టివేత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భద్రతా బలగాలపై జరిగిన పలు నేరాలలో ప్రమేయం ఉన్న నిషేధిత సీపీఐ (మావోయిస్టు) సంస్థకు చెందిన కీలక నేతలతో పాటు అనుబంధ ఫ్రంట్ సంస్థల సభ్యులను అరెస్టు చేసినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రాంసింగ్ జి పాటిల్ తెలిపారు. శనివారం సాయంత్రం అచ్చంపేట పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ మావోయిస్టు కార్యకలాపాలను నల్లమల ప్రాంతంలో మళ్లీ పునరుద్ధరించేందుకు యత్నిస్తున్న సమయంలో మొత్తం ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. మన్ననూర్ నుంచి అచ్చంపేటకు ఎర్టిగా కారులో (టీఎస్07 ఎఫ్‌యూ 3992) ప్రయాణిస్తున్న సమయంలో సీఐ ఏ. నాగరాజు నేతృత్వంలోని బృందం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టైన వారిలో మావోయిస్టు కీలక క్యాడర్ మీసాల సాలమన్ సంతోష్ నాగరాజ్, అతని భార్య సాన్నబ్బి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) సహకన్వీనర్ ఎడ్ల అంబయ్య, సివిల్ లిబర్టీస్ కమిటీ సంయుక్త కార్యదర్శి జక్క బలయ్య, రైతు మాన్నెట్టి యాదయ్యలు ఉన్నారు. మీసాల సాలమన్ గత 32 సంవత్సరాలుగా మావోయిస్టు కార్యకలాపాల్లో కొనసాగుతూ, డీకే ఎస్‌జెడ్‌సీఎంమిలిటరీ ఇన్‌స్ట్రక్టర్స్ టీం కమాండర్‌గా పని చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. గెరిల్లా యుద్ధ శిక్షణలో నిపుణుడైన అతను ఇప్పటివరకు 200 మందికి పైగా క్యాడర్‌కు శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇతని తలపై రూ.20 లక్షల నగదు బహుమతి ఉన్నట్లు తెలిపారు. 1999 నుంచి 2004 మధ్య కాలంలో పోలీస్ వాన్‌లు, ట్రైనింగ్ క్యాంపులు, పోలీస్ స్టేషన్లపై జరిగిన పలు దాడుల్లో ఇతని ప్రమేయం ఉందని, ఈ దాడుల్లో పలువురు పోలీస్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని ఎస్పీ పేర్కొన్నారు. మిగతా నిందితులు మావోయిస్టు కార్యకలాపాలకు సహకరిస్తూ ఆశ్రయం, సమాచారాన్ని అందించినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు వెల్లడించారు. ఈ అరెస్టులతో నల్లమల ప్రాంతంలో మావోయిస్టు నెట్‌వర్క్‌ను గణనీయంగా దెబ్బతీశామని పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ మావోయిస్టుల నుంచి ఒక కారును, రూ.1,25,000నగదు, ఏకే47, ఇన్సాస్ ఆయుధాలకు సంబంధించిన లైవ్ రౌండ్లు, రేడియో, జెలటిన్ స్టిక్స్ సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.



మావోయిస్టుల వివరాలు వెల్లడిస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్. సం గ్రాంసింగ్ జి పాటిల్ ,సీజ్ చేసిన సామాగ్రి



# మా పూర్వీకులు వీరోచితులు

## - వారి స్మరణతో నా జన్మ ధన్యం

### బొబ్బిలి రాజుల మనవడు ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు

**బొబ్బిలి (విజయనగరం జిల్లా), జనవరి 24 ప్రభాతవార్త :** నా పూర్వీకులు వీరోచితులు. వారి స్మరణతో నా జన్మ ధన్యం కానున్నదని బొబ్బిలి రాజుల మనవడు ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు అభివర్ణించారు. 1757 జనవరి 24వ తేదీన బొబ్బిలి సంస్థాన సైన్యానికి ఫ్రెంచ్, విజయనగర సంస్థాన సంయుక్త సైన్యానికి మధ్య జరిగిన వీరోచిత యుద్ధంలో పోరాడి వీర మరణం పొంది అమరులైన వీర సైనికులకు బొబ్బిలి రాజుల అనువంశిక ప్రతినిధి ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు (బేబీ నాయన) శనివారం స్థానిక యుద్ధ స్థూపం దగ్గరికి వెళ్లి తన పూర్వీకులకు తాను మనస్ఫూర్తిగా మననం చేసుకొని ఆనాటి యుద్ధ వాతావరణం స్మరించుకొని నేటి తరాలకు తెలియజేసే విధంగా ఆయన యుద్ధ స్థూపం వద్ద తన యొక్క వినమ్రతను తెలియజేసి తన యొక్క ఆత్మీయ ప్రణామం చేశారు. ఈ సందర్భంగా బేబీ నాయన మాట్లాడుతూ బొబ్బిలి యుద్ధం ఆంధ్ర చరిత్రలో వీరత్వానికి, పౌరుషానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. బొబ్బిలి సైన్యం తనకున్న తక్కువ సంఖ్యలో ఉన్న వీరత్వానికి పౌరుషానికి ప్రత్యేకంగా నిలిచిన ప్రతి సైనికుడు ప్రతిఘటించి బొబ్బిలి పౌరుషాన్ని చూపించడంతో ఫ్రెంచ్ విజయనగరం సైన్యాలు డీల పడ్డాయన్నారు. తీవ్రస్థాయిలో ప్రత్యర్థి సైన్యం దొంగ దెబ్బ తీసేందుకు సంసిద్ధులయ్యారు. దీన్ని గమనించిన బొబ్బిలి రాణులతో సహా మహిళలు, పిల్లలు ప్రాణత్యాగానికి పాల్పడ్డారు. అంతటి మహా యుద్ధంలో ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడిన అమరవీరులకు ఇలా నివాళులర్పించడం నాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. కోట దగ్గర ఉన్న రాజా రంగారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజు కుటుంబీకులతో పాటు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన నివాళులర్పించారు.

## మండలి చైర్మన్ మోషెన్ రాజుపై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ వచ్చే నెల 13కి వాయిదా

**విజయవాడ.జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తూ తాను ఇచ్చిన రాజీనామా లేఖపై 4 వారాల్లో నిర్ణయం వెల్లడించాలని కోర్టు ఇచ్చిన ఆదేశాలను శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు ఉల్లంఘించారంటూ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హైకోర్టులో కోర్టు దిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు విచారణ జరిపింది. వెంకటరమణ తరఫు న్యాయవాది వాదనలు విని పిస్తూ... రాజీనామా లేఖపై 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ఇచ్చిన ఆదేశాలపై మోషేన్‌రాజు దాఖలు చేసిన అప్పీల్ సీజే ధర్మాసనం ముందు ఫిబ్రవరి 12న విచారణకు ఉందన్నారు. దీంతో అప్పీల్ పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో విచారణను ఫిబ్రవరి 13వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ప్రకటించారు.

## రష్యాలో షీట్ మెటల్ వర్కర్, ఫిట్టర్, మెషినిస్ట్, వెల్డర్ ఐటీఐ, డిప్లొమా కోర్సులు చేసినవారికి ఉద్యోగవకాశాలు

### - నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.మనోహార్

**విజయవాడ.జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:**ఐటీఐ, డిప్లొమా కోర్సులు చేసినవారికి రష్యాలో షీట్ మెటల్ వర్కర్, ఫిట్టర్, మెషినిస్ట్, వెల్డర్ ఉద్యోగాకాశాలు కల్పిస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.మనోహార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఒక సంవత్సరం ఒప్పందంతో ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నారని, తర్వాత ఒప్పందాన్ని పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. నెలకు 60వేల రూబుళ్ల (సుమారు రూ.72వేలు) జీతం వస్తుందని, అదనంగా ఆహార భత్యం కింద మరో 10 వేల రూబుళ్లు ఇస్తారని తెలిపారు. ఉచిత వసతి కల్పిస్తారని, విమాన ప్రయాణ ఖర్చులు, తిరిగి వచ్చేటప్పుడు ప్రయాణ ఖర్చులు కంపెనీయే భరిస్తుందన్నారు. ఉచిత వైద్య బీమా సౌకర్యం కూడా ఉంటుందని వివరించారు. అభ్యర్థులు ఏపీనైపుణ్యం వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 9988853335, 8712655686 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## చికెన్ బిర్యానిపై మక్కువ చూపుతున్న విజయవాడ

### - స్విగ్గీ 2025 వార్షిక సర్వేలో విజయవాడ ఆహారపు అలవాట్లు
### - 7.78 లక్షల ఆర్డర్లతో అగ్రస్థానంలో నిలిచిన చికెన్ బిర్యానీ



**విజయవాడ.జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర వాసుల్లో బిర్యాని పట్ల అత్యంత ఆసక్తి కన్పడుతుంది.బిర్యాని అంటే ఇక్కడి ఆహార ప్రియులు లొట్లు వేస్తున్నారు.అయితే ఇడ్లీకి ఈ నగరంలో విపరీతమైన డిమాండ్ కన్పడుతుంది. ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ విడుదల చేసిన 2025 వార్షిక నివేదికలో ఈ విషయాన్ని వివరించింది. అయితే ఈ సర్వే ఆ సంస్థకు వస్తున్న ఆర్డర్లును బట్టి నిర్వహించింది.ఇక సంస్థ సర్వేలో బిర్యానీ తర్వాత బెజవాడ వాసులు అత్యధికంగా ఇష్టపడుతున్నారని తెలింది. మెత్తటి, తెల్లటి ఇడ్లీ. స్విగ్గీ తెలిపిన సమాచారాన్ని అనుసరించి 2025 జనవరి 1 నుంచి నవంబర్ 30 వరకు విజయవాడలో ఏకంగా 7.78 లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు నమోదయ్యాయి. గత కొన్నేళ్లుగా ఇదే ట్రెండ్ కొనసాగుతుండగా, ఈసారి కూడా బిర్యానీ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఆ తర్వాత 3.2 లక్షల ఆర్డర్లతో ఇడ్లీ రెండో స్థానంలో నిలిచింది.సాధారణంగా టిఫిన్ ఐటమ్స్‌లో దోశకు ఎక్కువ ఆదరణ ఉంటుందనే అంచనాలను పక్కకు నెడుతూ ఇడ్లీ టాప్2లో చోటు దక్కించుకుంది. ఇక, 2.7 లక్షల ఆర్డర్లతో వెజ్ దోశ మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఈ సర్వేలో మరికొన్ని ఆసక్తికర విషయాలు కూడా వెలుగులోకి వచ్చాయి.

విజయవాడ వాసుల ఆహార అభిరుచుల్లో మార్పులు వస్తున్నాయని నివేదిక సూచిస్తోంది. ముఖ్యంగా బెంగాలీ, పంజాబీ వంటకాల వైపు నగరవాసులు మొగ్గు చూపుతున్నారు. 2024తో పోలిస్తే 2025లో ఈ వంటకాల ఆర్డర్లు 30 నుంచి 35 శాతం పెరిగినట్లు స్విగ్గీ పేర్కొంది.

# అమరావతిలో జ్యోతిరావు పూలే స్మృతి వనం



### - ఏప్రిల్ 11న సిఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన: మంత్రి సవిత - త్వరలో బిసి రక్షణ చట్టానికి తుదిరూపం

**విజయవాడ.జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతిలో మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతి వనం నిర్మించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. వచ్చే ఏప్రిల్ 11వ జ్యోతిరావు పూలే 200ల జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పూలే స్మృతి వనం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్ లు నిర్మించనున్నామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్లు లేనిచోట్ల నూతన స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల బాగు కోరుకునేది కూటమి ప్రభుత్వమేనని, బీసీలు ఆత్మగౌరవంతో జీవనం సాగించేలా చట్టాలతో పాటు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పలు బీసీ సంఘాల నేతలతో విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ మంత్రి సవిత శనివారం సమావేశమయ్యారు. 19 నెలల కూటమి పాలనలో బీసీల అభ్యున్నతికి అమలు చేసిన పథకాలతో పాటు త్వరలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఏయే పథకాలు అమలు చేస్తే బీసీలకు మరింత ఆర్థిక దన్ను లభిస్తోందో సంఘాల వారీగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను మంత్రి సవిత దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, టీడీపీతోనే బీసీలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ గుర్తింపు లభించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. మహిళలకు, బీసీలకు పాలనలో భాగస్వాములను చేసిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను అక్కున చేర్చుకున్నారన్నారు. బీసీల కుల వృత్తుదారులకు భరోసా ఇచ్చేలా సీఎం చంద్రబాబునాయుడు ఆదరణ, ఆదరణ 2.0 అమలు చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో, త్వరలో రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకం అమలు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతి వనాన్ని అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు. వచ్చే ఏప్రిల్ 11వ తేదీన జ్యోతిరావు పూలే 200వ జయంతి భారీ ఎత్తున నిర్వహించనున్నామన్నారు. అదే రోజు జ్యోతిరావు పూలే స్మృతి వనానికి సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా భూమి పూజ చేయనున్నామన్నారు. అమరావతిలో అయిదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ బీసీ స్టడీ సర్కిల్ కు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టనున్నామన్నారు. 28 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవనాలు నిర్మించనున్నామన్నారు. ఈ భవనాల కోసం ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లకు స్థలాలు కేటాయించాలని ఆదేశించామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్లు లేని జిల్లాలో నూతన స్టడీ సర్కిళ్లు నిర్మిస్తున్నామన్నారు. అమరావతిలో అయిదెకరాల్లో రాష్ట్ర స్థాయి బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు.బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా బీసీల ఆత్మగౌరవానికి భంగం కలగనీయకుండా త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

# ఒకరోజు వాహనసేవలకు సిద్ధం!

### - సీనియర్ అధికారులతో మాడవీధుల్లో పర్యవేక్షణ
### - సమన్వయంతో మెరుగైన సేవలు



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యజయంతి-రథసప్తమి పర్వదినం సందర్భంగా నేడు ఒకరోజు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఏడువాహనాలపై ఊరేగనున్నారు. నేటి ఉదయం 5.30గంటల నుండి రాత్రి రాత్రి 8గంటల వరకు జరిగే ఈ వేడుకలకు 2.50లక్షలమందికిపైగా భక్తులు తరలివస్తారని అంచనావేసి తదనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పటిష్ట ఏర్పాట్లు సిద్ధం చేశారు. శనివారం ఉదయం కూడా చివరగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవిమురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్,విజిలెన్స్ విభాగం, పోలీసు అధికారులు మాఢవీధులను తనిఖీ చేశారు. మలయప్పస్వామి ఉత్సవమూర్తి ఉదయం 5.30గంటలకు తోలివాహనసేవగా సూర్యప్రభపై ఆలయమాఢవీధుల్లో ఊరేగనున్నారు. నేటి ఉదయం సూర్యోదయం సమయంలో సూర్యకిరణాలు స్వామివారిపై ప్రసరించనున్నాయి. ఆతరువాత ఉదయం 9గంటలకు చిన్నశేషవాహనం ఇలా వరుసగా రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహనం వరకు సేవలు ఉంటాయి. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో పోలీసులు, శ్రీవారిసేవకులు, ఎస్‌పిఎఫ్, ఆక్టోపస్, విజిలెన్స్ బలగాలు భద్రతాపరంగా, సేవలకు సిద్ధమయ్యారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు 14రకాల అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులు సేవలందిస్తారు.5లక్షల లడ్డూలు అదనంగా నిల్వఉంచారు. రథసప్తమి వేడురలతో నేడు అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు,బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు.ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. తిరుమలలో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేసి వాహనసేవలను ప్రత్యక్షప్రసారం చేస్తారు.ఎప్పటికప్పుడు భక్తులకు సమాచారం అందించేందుకు పబ్లిక్ అడ్రసింగ్ విధానం కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది.

## మాజీ మంత్రి పరిటాల రవీంద్రకు సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ.జనవరి 24.ప్రభాత వార్తప్రతినిధి:** మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా టీడీపీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన నేతగా పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని ముఖ్యమంత్రి చంద్ర బాబు కొనియాడారు. ప్రజాసేవనే ధ్యే యంగా రాజకీయ జీవితాన్ని కొన సాగిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలతో అనం తపురం జిల్లా ప్రజల విశ్వాసాన్ని పొందారని ఆయన తెలిపారు. చంద్రబాబు తన ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా పరి టాల అభిమానులు, నాయకులు, కార్య కర్తలు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసిఘనంగా నివాళులర్పి ంచారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం, ఆ పై ప్రియుడి ఇంటిలో ప్రత్యక్షం

### - ఎన్టీఆర్ జిల్లాలో సంచలనం సృష్టించిన ఓ మైనర్ బాలిక

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:**ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన మైనర్ బాలుడిపై ప్రేమతో ఇళ్ళు విడిచి వెళ్ళిందో దాదాపు అదే వయస్సున్న ఎన్టీఆర్ జిల్లాకు చెందిన బాలిక. ఈ ఘటన తీవ్ర సంచలనంగా మారింది.. విజయవాడ గ్రామీణ మండలం ప్రసాదంపాడుకు చెందిన 16 ఏళ్ల బాలిక పదో తరగతి ఫెయిల్ అయింది. ఓ దుకాణంలో సహాయకురాలిగా పని చేస్తోంది. ఇన్‌స్టాలో తరచూ ఒకరితో ఛాటింగ్ చేస్తుండగా తల్లి మందలించింది. ఈ నెల 21వ తేదీ రాత్రి ఆమె సమీపంలోని అమ్మమ్మ ఇంటికి వెళ్లింది. అదే రోజు రాత్రి అమ్మ వద్దకు వెళ్తున్నానని అమ్మమ్మకు చెప్పింది. కానీ బస్సు ఎక్కి ఇన్‌స్టాలో పరిచయమైన మైనర్ బాలుడి వద్దకు వెళ్లింది. 22న కుమార్తె ఇంటికి రాకపోవడంతో తల్లి తన అమ్మకు ఫోన్ చేసింది. కిందట రోజు రాత్రే ఇంటికి వచ్చినట్లు ఆమె తెలిపింది. బాలికకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. 22న రాత్రే పటమట పోలీసులకు తల్లి ఫిర్యాదు చేసింది. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బాలుడి ఇన్‌స్టా ఐడీ ద్వారా లోకేషన్ కనిపెట్టారు. పామర్రు నియోజకవర్గం కూచిపూడిలో ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్తుండగా బాలుడి కుటుంబ సభ్యుల నుంచి బాలిక కుటుంబ సభ్యులకు ఫోన్ వచ్చింది. బాలిక తమ వద్ద ఉందని, తీసుకొస్తున్నామని చెప్పారు. దాంతో పోలీసులు బాలిక, బాలుడిని పటమట స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఆమెను తల్లికి అప్పగించారు. వాస్తవానికి బాలికను చూసిన బాలుడి తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఇంటికి వెళ్లాలని చెప్పినా ఆమె నిరాకరించింది. కుటుంబ సభ్యుల ఫోన్ నంబరు కూడా ఇవ్వలేదు. చివరికి చనిపోతానని కూడా బెదిరించింది. ఎలాగోలా ఆమెను ఒప్పించి విజయవాడ తీసుకువస్తుండగా పోలీసులు ఎదురుపడి స్టేషన్‌కు తీసుకెళ్లారు.పోలీసులు బాలిక,బాలుడికి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఎవ్వరి పిల్లలను వారికి అప్పగించారు.

# ఎస్సీ,ఎస్టీ బాధితులకు న్యాయపరిహారం వారి ఇంటివద్దకే వచ్చేలా చర్యలు తీసుకోవాలి

### డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు




మాట్లాడుతున్న డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 24,ప్రభాతవార్త** ఎస్సీ,ఎస్టీ వర్గాలపై జరుగుతున్న నేరాలలో పరిహారం వారి గుమ్మం వద్దకే చేరేలా ప్రాసిక్యూషన్ విభాగం బాధ్యత తీసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు సూచించారు. ఆయన నేతృత్వంలో శనివారం విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కార్యాలయంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పనితీరుపై రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీరో టాలరెన్సీ విధానాన్ని స్పష్టంగా ప్రకటించి, వారిపై జరిగే ఆఘాయిత్యాల కేసుల్లో భాధితులకు న్యాయం అందించడంలో ప్రాసిక్యూషన్ విభాగం తన దృఢమైన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ,ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు తప్పవన్న విషయం ప్రజల్లోకి బలంగా వెళ్ళేలా ప్రాసిక్యూషన్,దర్యాప్తు అధికారులు పూర్తి సమన్వయంతో అత్యున్నత భాధ్యతతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.భాధితులకు న్యాయం, గౌరవ పరిరక్షణ,పరిహారం సకాలంలో అందేలా ప్రతి కేసును అత్యున్నత ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్ళాలని ఆయన ఆదేశించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రాసిక్యూషన్ పాత్ర కేవలం కేసులు వాదించడానికే పరిమితం కాదని భాధితులకు గౌరవంతో కూడిన నిజమైన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నేరస్థులకు కఠిన శిక్షలు విధించడం ద్వారా సమాజానికి బలమైన నిరోధక సందేశం వెళ్తుందని,అదే సమయంలో భాధితుల్లో విశ్వాసం,ఆత్మస్థైర్యం,గౌరవం పునరుద్ధరించబడతాయని తెలిపారు. ఎస్సీ,ఎస్టీలపై నేరాలకు కఠిన శిక్షలు తప్పవన్న విషయం ప్రజల్లోకి స్పష్టంగా వెళ్ళేలా,ఇటువంటి నేరాలు సహించబోమన్న బలమైన సందేశం పంపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

# తిరుమల సమాచారం

## ఫిబ్రవరి 1న గరుడసేవ



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడసేవకు ఎంతో విశిష్టత ఉంది. గరుడసేవలో స్వామివారు లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరించి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షిస్తారు. ప్రతినెలా పౌర్ణమిరోజున గరుడసేవ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 1వతేదీ ఆదివారం పౌర్ణమిన గరుడసేవ జరగనుంది. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. రాత్రి 7గంటలకు మలయప్ప వాహనంపై అధిరోహించి భక్తులకు అభయమిస్తారు.

## అంతా మంచి జరగాలనివేడుకున్నాం: న్యాయమూర్తులు



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** మాఘ మాసం శనివారం రోజు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం శుభకరమని, అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు హైకోర్టు న్యాయమూర్తులు తెలిపారు. శనివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప్, జస్టిస్ రవినాథ్ తిల్హరీ వేర్వేరుగా కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం స్వామివారి నైవేద్యవిరామసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు.

తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలశాఖ ముఖ్యకార్యదర్శి సాల్మన్‌ఆరోఖ్యరాజ్, కర్నాటక డిప్యూటీ స్పీకర్ రుద్రప్పలమాని, నటుడు జీవన్‌కుమార్, నిర్మాత శిరీశ్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఫిబ్రవరి 26నుండి శ్రీవారి తెప్పోత్సవాలు - ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు ఫిబ్రవరి 26వతేదీ నుండి ఐదురోజులు వైభవంగా జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు ఫిబ్రవరి 26వతేదీ గురువారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. రెండవరోజు 27వతేదీ శుక్రవారం సాయంత్రం రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి తెప్పపై మూడు ప్రదక్షణలు విహరిస్తారు. మూడవరోజు 28వతేదీ నుండి మార్చి 2వరకు స్వామివారు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి పుష్కరిణిలో భక్తులకు అనుగ్రహిస్తారు. చివరిరోజు 2వతేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరిస్తారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 26,27తేదీల్లో రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, ఫిబ్రవరి 28,మార్చి 1,2తేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి. తెప్పోత్సవాలకు ప్రత్యేకంగా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, నీటివిభాగం అధికారులు బలమైన తండ్లతో తెప్పను తీర్చిదిద్దుతారు. తిరుమలలో శ్రీవారి ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన స్వామివారి పుష్కరిణిలో ఐదురోజులు జరిగే ఈ తెప్పోత్సవాలకు టిటిడి అన్ని చర్యలు తీసుకుని ఏర్పాట్లు చేస్తుంది.

## పూర్వ విద్యార్థుల చొరవతో తిరుపతిఐఐటికి మహర్దశ



ఒప్పందంలో అలిమేలు,సత్యనారాయణ

**శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త** పూర్వవిద్యార్థుల చొరవతో తిరుపతి ఐఐటికి మహర్థశ వస్తుందని డైరెక్టర్ ప్రొఫేసర్ కే.యన్ సత్యనారాయణ అన్నారు.శనివారం పిఏఎల్ఎస్ తో ఒప్పందం కుదుర్చుకోవటం అదృష్టమని ఆయన అభివర్ణించారు.తిరుపతి ఐఐటి సాంకేతిక పారిశ్రామిక రంగంలో ఒక్కొక్క అడుగు దాటుకుంటూ విజయాలు సాధించుకుంటూ ముందుకు సాగుతుందని వివరించారు. పాన్ ఐఐటి పూర్వ విద్యార్థుల అభ్యసనం, నైపుణ్యాభివృద్ధితో తిరుపతి ఐఐటి ఒప్పందం ఓ చారిత్రాత్మకం అని సత్యనారాయణ అన్నారు.ఐఐటిలోని కాంపిటెన్సి డెవలప్‌మెంట్ అండ్ ఔట్రిచ్ యూనిట్ వ్యూహాత్మక సహాకారాల ద్వారా నైపుణ్యాభివృద్ధికి,సామర్థ నిర్మాణంలో సంస్థాగత చొరవలను నడిపించటానికి బాధనయత వహిస్తుందన్నారు. పిఏఎల్ఎస్ అనేది వివిధ ఐఐటిల పూర్వ విద్యార్థుల నేతృత్వంలో స్వచ్ఛంద సేవకుల ఆధారిత విద్యా చొరవ అని వివరించారు. ఇది ఇంజనీరింగ్ విద్యను మెరుగుపరచటానికి సంస్థలు, పరిశ్రమకు సిద్దంగా ఉన్న గ్రాడ్యుయేట్లను, ఔత్సాహిక వ్యవస్థాపకులను ఉత్పత్తి చేయటానికి వీలు కల్పిస్తుందని వివరించారు.ఈ ఒప్పందం విద్యార్థి ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు, ఆధ్యాపకఅభివృద్ధి కార్యకపాలు మరియు భాగస్వామి సంస్థల కోసం ఉమ్మడి హ్యాకథాన్‌లు వంటి సహాకార చొరవలపై దృష్టి పెడుతుందన్నారు.సిడిఓ కార్యలయ అవగాహన ఒప్పందం కింద ఊహించిన కార్యకలాపాలను అమలు చేయటానికి నోడల్‌యూనిట్‌గా పని చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమాల్లో తిరుపతి ఐఐటి సీనియరన అధికారులలో సామర్థ్య అభివృద్ధి మరియు ఔట్రిచ్ డీన్ ప్రొఫేసర్ అరుణ్.కె. తంగిరాల,గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ పూర్వ విద్యార్థులు మరియు కార్పొరేట్ సంబంధాల డీన్ ప్రొఫేసత్ శశిధర్ గుమ్మా,విద్యావ్యవహారాల డీన్ ప్రొఫేసర్ రామకృష్ణసాయి గోర్తి,స్పాన్సర్ రిసెర్చ్ అండ్ కన్సల్టెన్సి డీన్ ప్రొఫేసర్ అనిల్ కుమార్ ఎమదబతుని డాక్టర్ సుబ్రమణ్యంగోర్తిడాక్టర్ కె.పి కృష్ణకుమార్ రుచిక ఒప్పంద సంస్థ ట్రస్టి ఎన్ అలమేలు,చైర్మెన్ సిఎన్ చంద్రశేఖరన్, చాంపియనన ఎస్ సుబ్రమణ్యం, పివి మోహన్ ఉన్నారు.

## సమాఖ్యవాదానికి విబి జి ఆర్ఎంం జి తూట్లు : పిసిసి అధ్యక్షురాలు షర్మిల



విజయవాడ,జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విబి జి ఆర్ఎంం జి చట్టం వల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని, సమాఖ్యవాదానికి తూట్లుపొడుస్తోందని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం అధికారాన్ని కేంద్రీకరించే దిశగా ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. ఆ మేరకు విజయవాడ ఆంధ్రరత్న భవనం నుంచి పీసీసీ ఒక ప్రకటన విడుదల చేసింది.రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతుందని తెలిసినా టిడిపి ఎంపిలు పార్లమెంట్‌లో ఈ బిల్లుకు మద్దతు తెలిపినట్లు చెప్పారు. నిధులు కోత పెట్టిన ఈ బిల్లుకు చంద్రబాబు మద్దతు ఇచ్చి, మరోవైపు ఆర్థిక పరిస్థితిపై బాగాలేదని పదేపదే ప్రస్తావించడం ఆయన రాజకీయ అవకాశవాదానికి నిదర్శమన్నారు. పత్యేక హోదా ఇవ్వనప్పుడు ప్రభుత్వానికి మద్దతు ఎందుకు ఉపసంహరించుకోవడం లేదని చంద్రబాబును ప్రశ్నించారు.

త్వరలో ఎన్నికలు జరగనున్న కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని, తమిళనాడులో బిజెపిని అడుగు పెట్టనివ్వకూడదని, పశ్చిమబెంగాల్‌లో వామపక్షాలు మరింత బలంగా ఎదగాలన్నారు. సర్ పేరుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తమకు ప్రతికూలంగా ఉన్న ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, రాష్ట్రాల హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హరిస్తోందని, పార్లమెంట్ ప్రజాస్వామిక వాతవరణం లేదని, ఇలాంటి చర్యలతో భారతదేశంలో ప్రజా స్వామ్యం ఉన్నదా అనే పరిస్థితులకు తీసు కొచ్చారని మండిపడాదరు. కృత్రిమ మేథస్సు నేపథ్యంలో వర్గ స్వభావం మారిందని, దీనిని కూడా పరిగణలోకి తీసుకొని పోరాట స్వరూపాలను రూపొందించుకోవల్సిన అవ సరం ఉందని వామపక్ష నేతలు అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో కేవలం ఒక పేరును మాత్రమే మార్చడం కాదని, మొత్తం లక్ష్యాలను మార్చారని విమర్శించారు. అందులో గ్రామీణ భారతాన్ని, అక్కడ ఉపాధిని ప్రశ్నార్థకం చేశారని అన్నారు. మావోయిస్టు పార్టీకి ఇతర వామపక్ష పార్టీలకు సైద్ధాంతిక విబేధాలు ఉన్నప్పటికీ ఎన్ కౌంటర్ల పేరుతో కాల్చి చంపడాన్ని నాగరిక సమాజం అంగీకరించబోదని, దానిని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. వామపక్షాలు మతోన్మాదానికి వ్యతిరేకమే తప్ప మతానికి కాదని స్పష్టం చేశారు. సిపిఐ వందేళ్ల ప్రస్థానం ఈ దేశానికి ఒక దిక్సూచిగా, రైతులు, కూలీల దగ్గర నుంచి కార్మికుల వరకు అన్ని వర్గాల పక్షాన నిలిచిన చరిత్ర వామపక్షాదేనని అన్నారు. వామపక్షలాన్ని కలిసి ఒక ఎర్ర జెండాగా మారాలని, ఢిల్లీలోని ఎర్రకోట పైన ఎర్ర జెండా ఎగురాలని, ఎర్ర జెండాలన్నీ ఒకటిగా ఉంటే పాలకులకు, దేశంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఉంటామని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఎర్రజెండాల వెనుక త్యాగాలెన్నో..

**నాగమణీంద్ర పల్లాపు**

ఎల్లవేళలా పేదలకు అండగా ఉండే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీనే. కమ్యూనిస్టు పార్టీ అంటే పేదోళ్ల తరపున పోరాడుతుంది, కార్మిక, కర్షక, రైతు, ఉద్యోగులకు అండగా ఉంటుంది. దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉండేది కమ్యూనిస్టు పార్టీలే. ఇక భారత దేశానికి వస్తే దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ కమ్యూనిస్టు పార్టీ పాల్గొన్నది. ఇండియాలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకుంది. కమ్యూనిస్టు పార్టీ అంటే పెట్టుబడిదారులకు, వ్యాపారులకు భయం. కమ్యూనిస్టు పార్టీ ఇండియాలో 1925లో ఏర్పడింది. సమరశీల పోరాటాలు, ఎన్నో ఉద్యమాలు, ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర్య పోరాటంతోపాటు ఎన్నో మిలిటెంట్ ఉద్యమాలను నిర్వహించింది. ఇండియాలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో స్థాపించబడింది. 1925లో ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏడాదిపాటు వందేళ్ల ఉత్సవాలను నిర్వహించింది. అందులో భాగంగా ఈ నెల 18న ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించింది. మార్క్సిజంలెనినిజం సిద్ధాంతాలతో, కార్మికులు, రైతుల హక్కుల కోసం సిపిఐ పోరాడుతుంది. స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకంగా వ్యవహరించింది. డిసెంబర్ 26, 1925న కాన్పూర్‌లో జరిగిన సమావేశంలో అధికారికంగా సిపిఐగా ఏర్పడింది. ఎం.ఎన్. రాయ్ నేతృత్వంలో పార్టీ ఏర్పడింది. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యంకావాలని మొదటగా చెప్పింది కమ్యూనిస్టు పార్టీనే. సిపిఐగా ఏర్పడిన తరువాత దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా, కార్మిక వర్గాల హక్కుల కోసం పార్టీ ప్రారంభం నుండి పోరాడుతూ వస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోనూ సిపిఐ తన ప్రభావం చూపింది. ముఖ్యంగా 1946 నుంచి 1951 వరకు తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతులను ఏకం చేసింది. తెలంగాణ సాయుధ పోరాటంలో 4వేల మంది ప్రాణాలను ఫణంగా పెట్టిపోరాడారు. సిపిఐగా దేశంలో కొనసాగుతున్న తరుణంలో 1962 చైనా యుద్ధం కారణంగా పార్టీలో సిద్ధాంతపరమైన విబేధాలు తలెత్తాయి. సిద్ధాంత విబేధాల కారణంగా సిపిఐ 1964లో రెండుగా చీలిపోయింది. ఒక వర్గం సిపిఐగా, మరొకటి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐ(ఎం))గా విడిపోయారు. అయితే ఉమ్మడిగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాగా ఉన్న సమయంలోనే 1957లోనే కేరళ శాసన సభ ఎన్నికలలో విజయం సాధించి అధికారాన్ని చేపట్టింది. ప్రపంచంలోనే ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికై మొదటిసారి




కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. సిపిఐలో వచ్చిన విబేధాల అనంతరం మరోసారి సిద్ధాంత విబేధాల మూలంగా 1967 నక్సల్‌బరి ఉద్యమం వచ్చింది. దీంతో సిపిఐ మార్క్సిస్టు, లెనిస్ట్(సిపిఐ ఎంఎల్)గా విడిపోయింది. సిపిఐ 1996 నుండి 1998వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది, దేవెగౌడ,గుజ్రాల్ ప్రభుత్వాల్లో ఇద్దరు కేంద్ర మంత్రులుగా కొనసాగారు. ప్రస్తుతం సిపిఐకి లోక్‌సభలో ఇద్దరు ఎంపిలు, రాజ్యసభలో ఇద్దరు ఎంపిలు కొనసాగుతున్నారు. మూడు రాష్ట్రాల్లో 20 మంది ఎమ్మెల్యేలున్నారు. బీహార్, తెలంగాణలో ఒక్కొక్క ఎమ్మెల్సీ కొనసాగుతున్నారు. కేరళలో కొనసాగుతున్న లెఫ్ట్ డెమోక్రాటిక్ ఫ్రంట్(ఎల్‌డిఎఫ్) ప్రభుత్వంలో నలుగురు మంత్రులు, డిప్యూటీ స్పీకర్ కొనసాగుతున్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఏర్పడిన సిపిఐ గత ఏడాది డిసెంబర్ 25తో వందేళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా వందేళ్ల ఉత్సవాలను నిర్వహించాలని సిపిఐ కేంద్ర కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగా 1924 డిసెంబర్ 26న కాన్పూర్ వందేళ్ల ఉత్సవాలను ప్రారంభించింది. అలా వందేళ్ల సంబురాలను ఏడాదిపాటు నిర్వహించి గత ఏడాది 2025 డిసెంబర్‌లో ఖమ్మం జిల్లాలో వందేళ్ల ముగింపు ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది. అయితే గత ఏడాది డిసెంబర్‌లో 10 నుంచి 17 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరిగినందున ముగింపు ఉత్స వాలను వాయిదా వేసుకొని ఈ ఏడాది జనవరి 18న ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించింది. అనంతరం ఈ నెల 20న జాతీయ సెమినార్‌ను నిర్వహించింది. ఈ నెల 21, 22 తేదీల్లో సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సమావేశంలో, జాతీయ సమితి, జాతీయ కౌన్సిల్ సమావేశాలను నిర్వహించింది. దేశ స్వాతంత్ర్యోద్యమంలో, నవ భారత నిర్మాణంలో సిపిఐ ముఖ్య పాత్ర పోషించింది. సిపిఐ పార్టీ వందేళ్లు పూర్తి చేసుకోవడం ఒక చరిత్ర. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించినపుడు భారతదేశం బ్రిటీష్, ఫ్రెంచ్, పోర్చుగీస్ వలస పాలనలో మగ్గుతుంది. పార్టీ ఏర్పడినప్పటి నుంచే భారతదేశానికి సంపూర్ణస్వరాజ్యం, స్వాతంత్ర్యం కావాలని ప్రకటించిన పార్టీ సిపిఐ. భారత దేశం స్వాతంత్ర్య కోసం, దాని పరిరక్షణ కోసం కమ్యూనిస్టులు పోరాడారు. స్వాతంత్ర్య అనంతరం కూడా నవ భారత కోసం కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారు. ఇకపై కూడా వారి పాత్ర అలానే కొనసాగుతుందని సిపిఐ నేతలు ప్రకటించారు. భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అగ్రభాగాన నిలిచిన రెండు కాంగ్రెస్, సిపిఐ వందేళ్ళు పూర్తి చేసుకున్నాయి. 1885లో ఏర్పడిన భారత జాతీయ కాంగ్రెస్ 140 ఏళ్ళు పూర్తి చేసుకోగా సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుంది. స్వాతంత్ర్యా నంతరం కూడా సిపిఐ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ, కేవలం భారతదేశ విముక్తి పోరాటమే కాకుండా ప్రపం చంలో ఎక్కడ విముక్తి పోరాటాలు జరిగినా అండగా నిలుస్తోంది. కమ్యూనిస్టులంటే అంతర్జాతీయవాదులని పేరుంది. అందుకే ప్రపంచంలో ఏ దేశంలో అన్యాయంజరిగిన కమ్యూనిస్టులు స్పందిస్తారు. వామపక్ష పార్టీలతోనే భారతదేశ భవిష్యత్తు ముడిపడి ఉందని వామపక్ష పార్టీల అగ్రనేతలు ఖమ్మంలో జరిగిన జాతీయ సెమినార్‌లో అభిప్రాయపడ్డారు. వామపక్షాల బలోపేతం ద్వారానే పీడిత వర్గాలకు న్యాయం జరుగుతుందని, అసమానతలులేని నవ సమాజ నిర్మాణానికి అవకాశం దక్కుతుందన్నారు. భారతదేశంలో పెట్రేగిపోతున్న ఫాసిజం, అత్యంత ప్రమాకరంగా మారిన మతత్వ శక్తులకు వ్యతిరేకంగా వామపక్షాలు బలమైన ఐక్య పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో పాతుకుపోయి న కుల వ్యవస్థ నిర్మూలనకు, ప్రజా,కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ అత్యంత ప్రమాదకరంగా మారిన మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించిందుకు ఐక్య కార్యాచరణతో ముందుకు సాగాలని, అప్పుడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లు తుందని వారు చెప్పారు. వర్తమాన భారతదేశంలో వర్గం, కుల వివక్ష, మత విద్వేషాలు, అసమానతలు, ప్రజాస్వా మ్యం, రాజ్యాంగంపై దాడి అనే సవాళ్ళను ఎదుర్కొంటోం దని, కమ్యూనిస్టులను రక్షి ంచుకుంటూనే, ప్రమాదకరమైన బిజెపిని అడ్డుకోవడం లాంటి అనేక సవాళ్లు వామపక్షాల ముందు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఐక్య ఉద్యమాలు చేపడుతున్నప్పటికీ ప్రస్తుత ప్రమాదకర పరిస్థితుల్లో వామపక్షాలు మరింత బలమైన శక్తిగా ఎదిగినప్పుడే భారతదేశ సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. వామపక్షాలు బలమైన శక్తిగా ఎదిగినప్పుడే పేదలు, కూలీలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, మహిళలకు తదితర వార్గలకు ఉపయోయుక్తంగా ఉంటుందని సూచించారు. ●

# 'కమల' వ్యూహం!

తమిళనాడు

**ఎ.వి.వి ప్రసాద్**

ముహూర్తం దగ్గరకు వస్తుండడంతో తమిళనాట ఎన్నికల వేడి పెరుగుతోంది. ఐదురాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నప్పటికి, ప్రధానంగా తమిళనాడు, పశ్చిమ బెంగాల్ పైనే అందరి దృష్టి పడుతోంది. ఈ రెండు చోట్ల ఏదోవిధంగా అధికారం చేజిక్కించుకొనడానికి బిజెపి పావులు కదుపుతూండడంతో ప్రత్యర్థి పార్టీలకు ఒంటిపై తేళ్లుపాకుతున్న ఫీలింగ్ కలుగుతోంది. తమిళనాడు వరకు చూస్తే, ఈ ఉపద్రవం నుంచి ఎలా బయట పడాలా అని అధికార డిఎంకె అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ తల పట్టుకొంటున్నట్లుగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ గత శుక్రవారంచెన్నై సమీపంలోని మదురాంతకంలో పార్టీ ఎన్నికల ప్రచారం ఆరంభిస్తూ రాష్ట్రంలో డిఎంకె టైం అయిపోయిందనీ, ఆ పార్టీని వ్యతిరేకించే వారందరూ ఏకం కావాల్సి న సమయం వచ్చిందనీ పిలుపు ఇవ్వడం ఇతర పార్టీలన్నిటిని ఆలోచించుకొనేట్లుగా చేసిందనే చెప్పాలి. దానికి రెండు రోజుల ముందు గవర్నర్ అసెంబ్లీలో వ్యవహరించిన తీరు, తర్వాత స్టాలిన్ చేసిన విమర్శలు తీవ్ర వివాదాస్పదం కావడం, ఆ వెంటనే ప్రధాని మోడీ ప్రచారానికి రావడం అంతా వ్యూహాత్మకంగా జరుగుతున్నట్లే కనిపిస్తుంది. యేడాది క్రితం సొంత పార్టీ ప్రారంభించి ఇప్పటికే సంచలనాలు సృష్టిస్తున్న ప్రముఖ సినీ నటుడు విజయ్‌కి కూడా ప్రధాని పిలుపు వినిపించే ఉంటుంది. డిఎంకెను తిరిగి అధికారంలోకి రాకుండా చేయడమే విజయ్ లక్ష్యం కూడా. అలాగే అన్నాడిఎంకె పార్టీది కూడా అదే లక్ష్యం. జయలలిత మరణానంతరం అన్నాడిఎంకె ప్రాభవం చాలా వరకు తగ్గినా ఇంకా 30 శాతం పైగా ఓట్ల మద్దతు ఉంది. ఆ పార్టీ మళ్లీ బిజెపితో కలిసి నడవాలనే నిర్ణయించుకొంది. మధ్యలో కొంత బ్రేక్ వచ్చినా, బిజెపి అన్నాడిఎంకె పొత్తు చాలా కాలంగానే సాగుతోంది. మదురాంతకం సభలో ప్రధానితోపాటు అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శిపళనిసామి కూడా పాల్గొనడాన్ని చూస్తే ఆ రెండు పార్టీలు ఉమ్మడిగా బరిలోకి దిగనున్నాయనే విషయం స్పష్టమవుతుంది. దక్షిణాదిన ప్రస్తుతం అత్యధిక లోక్‌సభ స్థానాలున్న రాష్ట్రం తమిళనాడు గనుక బిజెపి ఈ రాష్ట్రంపై దృష్టి కేంద్రీకరించడం సహజమే. పుదుచ్చేరితో కలిపితే మొత్తం 40 స్థానాలుంటాయి. కేంద్రంలో అధికారంలో కొనసాగాలంటే ఈ రాష్ట్రంలోని సీట్లు చాలా కీలకం. అయితే ఇప్పుడు జరుగుతున్నవి అసెంబ్లీ ఎన్నికలు గనుక ఇతర పార్టీలతో పొత్తు కుదుర్చుకొనడానికి ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని బిజెపి భావిస్తోంది. తమిళనాట గత ఐదు దశాబ్దాలుగా రెండు పార్టీలు మాత్రమే అధికారంలో కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ మద్దతుతో అధికారంలోకి వచ్చిన డిఎంకె గత ఐదేళ్లలో కొంత ప్రజా వ్యతిరేకతను కూడా మూటగట్టుకొంది. మొత్తం 234 సీట్లున్న అసెంబ్లీలో 38 శాతం ఓట్లతో డిఎంకెకు 133 సీట్లు ఉన్నాయి. బిజెపికి 3శాతం ఓట్లతో 4 సీట్లు మాత్రమే ఉన్నాయి. డిఎంకెను ఎదుర్కొనడానికి ఇతర 'లైక్ మైండెడ్' పార్టీలకు ప్రధాని పిలుపు ఇవ్వడానికి కారణం అందుకే.


ప్రధాని మోడీ

18 సీట్లున్న కాంగ్రెస్ ఇటీవల అధికారంలో వాటాకోరడం, దానిని డిఎంకె తిరస్కరించడంతో ఇప్పుడు కాంగ్రెస్ కూడా విజయ్ పార్టీ వైపు చూడడం మొదలు పెట్టింది. ఇటీవల జననాయగన్ సినిమా వివాదంలో రాహుల్ గాంధీ ఇచ్చిన మద్దతు అందుకే అనుకోవాలి. కాంగ్రెస్‌కు ఉన్నవి కూడా 4శాతం ఓట్లు మాత్రమే. విజయ్ పార్టీకి ఇంకా స్పష్టమైన అంచనా లేకపోయినా, దాదాపు 27శాతం ఓట్లు ఉండొచ్చనితెలుస్తోంది. దీనిని బట్టి విజయ్ పార్టీతో జతకడితే కాంగ్రెస్‌కు తగిన ప్రయోజనం ఉండదనే చెప్పాలి. అయితే విజయ్ పార్టీతో పొత్తుకు బిజెపి కూడాప్రయత్నిస్తోంది. 33శాతం ఓట్లున్న అన్నాడిఎంకె ఇప్పటికే బిజెపితో చేతులు కలపడంతో ఆ మూడు పార్టీలు ఉమ్మడిగా పోటీ చేస్తే విజయ దుందుభి మోగించవచ్చు. డిఎంకెకు వ్యతిరేకంగా విజయ్ పార్టీని ఏర్పాటు చేయడం వల్ల ఎన్డీయేలో చేరితే ఆయనకు ఉభయతారకంగా ఉంటుందనవచ్చు. అయితే అప్పుడు కాంగ్రెస్ డిఎంకెలోనే కొనసాగవలసి వస్తుంది. డిఎంకె వ్యతిరేక పార్టీలన్నిటిని ఓ 'రింగ్'లోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్న బిజెపికి ఆప్రయత్నం తేలికే అనిపిస్తోంది. తాజాగా ఎఎంఎంకె (అమ్మా మక్కళ్ మున్నేట్రకజగం) అధినేత టిటివి దినకరన్ ఎన్డీయేలో చేరడమే అందుకు ఉదాహరణ. పళనిసామితో విభేదాల వల్ల అన్నాడిఎంకెకు, ఎన్డీయేకు ఆయన దూరమయ్యారు. అయితే బిజెపి కొత్తఅధ్యక్షుడునితిన్ నబీన్ గతవారం బాధ్యతలు స్వీకరించగానే తమిళ రాజకీయాలపై దృష్టి పెట్టడం, తర్వాత రెండు రోజుల్లోనే దినకరన్ తిరిగి కూటమిలోకి రావడం జరిగిపోయాయి. దీనిని బట్టి చూస్తే విజయ్ పార్టీ కూడా ఎన్డీయేలోకి రావచ్చనే అభిప్రాయం పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. టివికె పార్టీపై సుప్రీం కోర్టులో ఉన్నకేసులు, ఇడికేసుల కారణంగా విజయ్ కూడా ఎన్డీయే వైపు మొగ్గు చూపవచ్చనే పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమిళ విశ్లేషకులు చెబుతున్న ప్రకారం, మరో రెండు మూడునెలల్లో జరిగేఎన్నికల్లో బిజెపి, అన్నాడిఎంకె, టివికె పార్టీలు ఉమ్మడిగా పోటీ చేస్తాయనే తెలుస్తోంది. గతవారం అన్నాడిఎంకె విడుదల చేసిన మేని ఫెస్టోలో అనేక ఆకర్షణీయ పథకాలతోపాటుపురు షులకు కూడా ఆర్టీసీబస్సులలో ఉచితప్రయాణ సౌకర్యంప్రకటించడం భారీగానే ఓట్లు ఆకర్షించగలదని భావిస్తున్నారు. ఇంకా బిజెపి, టివికె తమ మేనిఫెస్టోలు ప్రకటించవలసి ఉంది. వాటిలోను అటువంటి ఆకర్షణీయ పథకాలు అనేకం ఉంటాయనడంలో సందేహంలేదు. ఈ పరిస్థితిలో డిఎంకె ప్రభావం తగ్గగలదనీ, ఎన్డీయే 'డబు లింజన్' ప్రభుత్వం ఏర్పడగలదనీ విశ్లేషకులు అంటున్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు ప్రభావం విజయ్ పార్టీపై ఎక్కువ కనిపించగలదనే వినిపిస్తోంది. డిఎంకె వ్యతిరేక పార్టీలను ఏకం చేసే బలమైన వ్యూహామే బిజెపి రూపొందించినట్టు చెబుతున్నారు. ఫలితం ఎలా ఉంటుందో చూడాలి. ●

# మళ్లీన ట్రంప్ ఫోకస్!

మారిషస్

**గన్ని మోహన్**

వెనిజులా అధ్యక్ష దంపతులను సైనిక చర్యతో అరెస్టు చేసి అమెరికాకు రప్పించిన అగ్రరాజ్యం అధ్యక్షుడు గ్రీన్‌ల్యాండ్‌ను కూడా కైవసం చేసుకుంటామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడుగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వివాదాస్పద నిర్ణయాలతో ప్రపంచానికిసైతం ఆందోళన కలిగిస్తున్న మాట జగమెరిగిన సత్యం. వలసల కట్టడి నుంచి సైనిక చర్యలు, ఇరాన్‌తో యుద్ధానికి కవ్వింపు వంటి చర్యలు ఇప్పుడు మధ్యప్రాచ్యాన్ని గందరగోళానికి ఎరవేసారు. డెన్మార్క్, యూరోప్‌ల నుంచి తీవ్ర స్థాయిలో ప్రతిఘటన ఎదురైనా ట్రంప్‌మాత్రం గ్రీన్‌ల్యాండ్ తమ రక్షణస్థావరాలకు అత్యంత కీలకమని తమకే చెందాలని, దురాక్రమణ నుంచి గ్రీన్‌ల్యాండ్‌ను రక్షిస్తానంటూ కొత్తపల్లవిని అందుకున్నారు. ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు దావోస్‌లో సైతం ఇదే వ్యక్తంచేసారు. గాజాకోసం పీస్ ఆఫ్ బోర్డును ఏర్పాటుచేసిన ట్రంప్ దృష్టి మరో ద్వీపసమూహంపై పడింది. అదే డిగో గార్షియా ద్వీపం ఇప్పటికే అక్కడ స్థావరాలున్నప్పటికీ ఆ ద్వీపం బ్రిటన్ నియంత్రణలో ఉంది. 99 ఏళ్ల పాటు లీజు ఒప్పందంపై నడుస్తోంది. హిందూ మహాసముద్రంలోని మొత్తం 60 చిన్నచిన్న ద్వీపాలన్నింటినీ కలిపి చాగోస్ ద్వీపసమూహంగా పేర్కొంటుంటారు. మాల్దీవులకు దక్షిణాన, భారత్ తీరానికి కొంతమేర సమీపంలోనే ఉన్నట్లు ఈ దీవులు కనిపిస్తాయి. వీటిలో అన్నింటి కంటేకీలకంగా డిగోగార్షియా కనిపిస్తోంది. 1814 వరకూ ఈ ద్వీపాలు బ్రిటిష్ నియంత్రణలోనే కొనసాగాయి. ఆద్వీపంలో అమెరికా మిలిటరీ బేస్ కొనసాగుతోంది. వియత్నాం, ఇరాక్, అఫ్ఘానిస్థాన్‌లలో మిలిటరీ కార్యకలాపాలకు ఈ బేస్‌నే వినియోగించారు. 2008లో అమెరికా ఈ స్థావరాన్ని రహస్య చర్యలకు వినియోగించినట్లు వెల్లడించింది. 2500మంది కేవలం అమెరికా సిబ్బంది మాత్రమే ఈదీవిలో ఉంటారు. మధ్యప్రాచ్యం, దక్షిణాసియా, తూర్పు ఆఫ్రికాల్లో కార్యకలాపాలకు డిగో గార్షియా అత్యంత అనువైన కేంద్రంగా ఉంది. యెమెన్ వివాదంలో అణుసామర్థ్యం కలిగిన బి-2 బాంబర్లను ఈ స్థావరం నుంచే హౌతీ రెబెల్స్‌పై ప్రయోగించింది. చాగోస్ ద్వీప సమూహంలో కీలకంగా ఉన్న మొత్తం దీవులను మారిషస్ నుంచి విభజించింది. 1965తర్వాత బ్రిటన్ రెండువేల మందిని ఆ ద్వీపంనుంచి ఖాళీ చేయించడంతో అక్కడ డిగోగార్షియా కేంద్రంగా మిలిటరీ బేస్ అమెరికా ఏర్పాటుచేసింది. ద్వీప సమూహంలోని ప్రజలను నిర్బంధంగా ఖాళీ చేయించడంపై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసాయి. దీనితో తిరిగి ఈదీవులను 2022లో మారిషస్‌కు అప్పగించింది. 2025లో ఒక ఒప్పందం జరిగింది. బ్రిటన్ లీజుమొత్తం కింద 99 ఏళ్లకు మారిషస్‌కు నిధులు చెల్లిస్తుంది. బ్రిటన్ ప్రతిపక్షం వ్యతిరేకించినా అధికార పార్టీ మాత్రం ఈఒప్పందం చేసుకుంది. చైనా,రష్యాల నుంచిఎదురయ్యే రిస్క్‌ను తొలగించుకోవాలంటే చాగోస్


డిగో గార్షియా

మన అధీనంలోనే ఉండాలన్నది బ్రిటన్ లక్ష్యం. ఇందుకోసం ఏడాదికి 100 మిలియన్ డాలర్లు చెల్లించేందుకు సైతం ముందుకు వచ్చింది. బ్రిటన్‌తో అవగాహనకు వచ్చిన అమెరికా చాగోస్‌లో ఒక్కటిగా ఉన్న డిగోగార్షియాలో బేస్ ఏర్పాటు చేసింది. అక్కడి నుంచే ఉగ్ర అనుమానితులను రవాణాచేసేందుకు రహస్య విమానాలను కూడా నడిపింది. తర్వాత అణుసామర్థ్యం ఉన్న బి2 స్పిరిట్ బాండర్లను కూడా ఈ ద్వీపంలోకి చేర్చింది. రిచర్డ్ నిక్సన్ హయాంలోనే ఇక్కడ పూర్తి స్థాయి స్థావరం ఏర్పాటుచేసే లక్ష్యం ఉంది. అయితే భారత్‌సైతం మారిషస్‌కు ఆర్థిక ప్యాకేజి ఆరువేల కోట్లవరకూ ప్రకటించింది. చాగోస్ ద్వీపం ఇతరులకు కట్టబెట్టాలన్నా భారత్ అభిప్రాయం తప్పనిసరి అవుతుంది. చాగోస్ ద్వీప సమూహం పర్యవేక్షణ, అభివృద్ధి కూడా ఈ సాయంలో భాగమే. యుకె, మారిషస్ మధ్య జరిగిన 99ఏళ్ల లీజు ఒప్పందం వల్ల అమెరికాకు డీగోగార్షియా బేస్‌లో కొనసాగే వీలు కలిగింది. కానీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ద్వీపాన్ని మొత్తం కావాలని స్వాధీనానికి ప్రయత్నిస్తే మారిషస్ యాజమాన్య హక్కులుమొత్తంకోల్పోతుంది. అన్ని ఒప్పందాలు భారత్‌తో చేసుకున్న 680 మిలియన్ డాలర్ల ఆర్థికప్యాకేజి మొత్తం నష్టపోతుంది. అందువల్లనే డిగోగార్షియాను మొత్తం అమెరికా పరంచేస్తే భారత్‌కుసైతం కొంతమేర ముప్పు పొంచి ఉంటుందన్నది నిర్వివాదాంశం. ప్రపంచం మొత్తాన్ని తన గుప్పెట్లో పెట్టుకుని శాసించాలన్న ధోరణితో ఉన్న ట్రంప్ అటు గ్రీన్‌ల్యాండ్‌తోపాటు ఇటు డిగోగార్షియాను కూడా ఎట్టిపరిస్థితుల్లోను వదులుకోరు. రెండింటిలోనూ ఇప్పటికే అమెరికా స్థావరాలున్నాయి. ప్రపంచ దేశాలపై తన ఆధిపత్య ధోరణులు కొనసాగించుకునేందుకు ఇతర దేశాల్లోని మిలిటరీ, ఎయిర్ బేస్‌ల తరహాలోనే మారిషస్ నియంత్రణలోఉన్న డిగోగార్షియా, డెన్మార్క్ పరిధిలో స్వతంత్ర దేశంగా ఉన్న గ్రీన్‌ల్యాండ్ ద్వీపాలను ఎట్టిపరిస్థితుల్లోను వదులుకోరు. నయాన్నో, భయాన్నో చేజిక్కించుకోవడం ట్రంప్‌నకు వెన్నతో పెట్టినవిద్యఅన్నది వెనిజులా ఉదంతమే చాటిచెప్పింది. కేవలం 17 చదరపు కిలోమీటర్లు వైశాల్యం ఉన్న ఈ దీవిపై అమెరికా తన పరంచేసుకునేందుకు మంకుపట్టుతోనే ఉంది. అయితే చైనా రష్యాల దూకుడును కట్టడిచేసేందుకు బ్రిటన్ కూడా అమెరికాతో తప్పక చేతులు కలుపుతుంది. ఆ కోణం నుంచి చూస్తే బ్రిటన్ సమన్వయంతో అమెరికా ఈ ద్వీపకల్పంపై శాశ్వత మిలిటరీబేస్ ఏర్పాటు చేసుకోగలదు. అయితే మొత్తం చాగోస్ ద్వీపాలు తమ అధీనంలోనే ఉంచుకున్న మారిషస్‌పై గ్రీన్‌లాండ్ తరహాలోనేకాసులు ఎరవేస్తారా లేక నిర్బంధపుస్వాధీన ప్రక్రియను అమలుచేస్తారా అన్నదేతేలాల్సి ఉంది. తాను కావాలని కోరిన ఏ అంశాన్నిఅయినా సరే ట్రంప్ పట్టువీడని విక్రమార్కుడి తరహాలోసాధించుకునేతత్వం ఆయన సొంతం. అందుకే ఈ గ్రీన్‌ల్యాండ్, డిగోగార్షియాల స్వాధీనంపైనే ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న ఆందోళనకు జవాబుదారీగా ఎవరుంటారన్నదే మిలియన్‌డాలర్ల ప్రశ్న. ●

# బుల్లెట్ కంటే బలమైంది బ్యాలట్

**నేదునూరి కనకయ్య**

భారత దేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన తర్వాత జాతీయ నాయకులు దేశ పరిస్థితులను దృష్టిలో వుంచకొని ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంపిక చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది. ఎన్నికల కమిషన్ 2026 జనవరి 25న దేశంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహిస్తుంది. దీని ఉద్దేశం ఓటర్లు తమ హక్కులు బాధ్యతలు 'ఓటు హక్కు' 'ఓటు విలువ' ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన చైతన్యంకలిగిస్తారు. ఓటర్లతో సదస్సులు కళాశాల విద్యార్థులు యువజన సంఘాలచేత ర్యాలీలు, పోటీలు సెమినార్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశంలో ఇప్పటివరకు 17 లోక్‌సభ ఎన్నికలు రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి కార్యాలయానికి ఒక్కొక్క దానికి 16ఎన్నికలు 399 శాసన సభ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిర్వహించింది. బలమైన ప్రజాస్వామ్యం కోసం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితాల సవరణ(సర్) అనే నినాదంతో అన్ని రాష్ట్రాలలో ఓటర్ల పక్షాళన మొదలుపెట్టి ఎన్నికల కమిషన్ తన పని చేసుకుంటూ వెళుతుంది. యువకులు స్వచ్ఛందంగా, బాధ్యతాయుతంగా ఓటు వేయాలి అనే నినాదంతో ఈ ఏడాది 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది. భారత్ రాజ్యాంగం 326 ప్రకారం 18 సం॥రాలు నిండిన జాతీయ పౌరులకు వయోజన ఓటుహక్కు కల్పించబడింది. కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద వివక్ష లేకుండా అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటుహక్కు కలిపించి ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టింది. అభివృద్ధి చెందిన దేశాల కంటెముందే మన దేశంలో వయోజన ఓటింగ్ హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అన్న బరాక్ ఒబామా వ్యాఖ్య ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజాస్వామిక వాదుల ఆమోదం పొందింది. ఓటు హక్కు అందరికీ వజ్రాయుధం అయింది. సామాన్యుని గొంతుకైంది. ఓటు హక్కు ద్వారా ఓటరు స్వేచ్ఛగా ఓటు వేసేహక్కు కలిగి ఉన్నాడు. తమకు నచ్చిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అధికారం వుంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల చేతిలో సార్వభౌమాధికారం వుంటుంది. ఓటు హక్కు ద్వారా 5ఏళ్లకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ సార్వభౌమాధికారాన్ని వినియోగిస్తారు. అమెరికా మాజీ అధ్యక్షులు 'అబ్రహం లింకన్' అభిప్రాయం ప్రకారం 'ప్రజల చేత ప్రజల కొరకు నిర్వహించబడే ప్రజల ప్రభుత్వం' ప్రజాస్వామ్యం అని నిర్వచించారు ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజాస్వామ్య మనుగడకు ఓటే పునాది. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతి పత్తితో పనిచేస్తూ ఓటరు నమోదు, ఓటరు జాబితా తయారు, దేశంలో చట్ట సభల స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎన్నికల్లో ఓటర్లు అందరు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. దేశంలో చాలా మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం లేదు. 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 45 శాతం ఓటర్లుమాత్రమే ఓటు హక్కును వినియోగించారు. 2024నాటికి 66.10 శాతం మంది ఓటు వేశారు. కేవలం 22 శాతం మాత్రమే ఓటింగ్ పెరిగింది 72 ఏళ్లలో కేవలం 22 శాతం ఓటింగ్ పెరగడం గమనార్హం. మొత్తం ఓటర్లలో 90 శాతం ఓటింగ్ జరిగితే దేశం అభి వృధి పథంలో పురోగమిస్తుందన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్య ఓటర్లకు కనువిప్పు కావాలి. యువత దేశ భవిత. దేశ రాజకీయాల్లో యువత క్రియాశీలకంగా పాల్గొ నాలి. యువత రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఓటు వేయడంపై ఆసక్తి చూపడం లేదు. సాధారణ ఎన్ని కల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాల కంటే తక్కువ వుంటుంది. పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు ఓటింగ్ పై ఆసక్తి చూపడం లేదు. ప్రజాస్వామ్యానికి ఓటు ఆయుధం. ఓటరు నిష్పక్షపాతంగా ఓటు హక్కు విని యోగించుకోవాలి. కానీ రాజకీయ పార్టీలు ఓటును అంగడి సరుకుగా మార్చాయి. డబ్బు, మద్యం వివిధ ప్రలోభాలకు ఓటును అమ్ముకునే నోటుకు ఓటు సంస్కృతి పెరిగి ప్రజా స్వామ్యానికి చేటుగా పరిణమించింది. రాజకీయ పార్టీలు ఓటర్లకు డబ్బులు ఎరగా చూపి ఓటు వేయించుకుంటున్నా రు. దేశంలో రాజకీయ పార్టీలు గెలుపే ఏజెండాగా పోటీ పడుతున్నాయి ధనబలం పెరిగిపోయింది. దేశంలో మధ్య తరగతి ప్రజల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాజకీయ పార్టీలు ఓట్లను అంగడి సరుకుగా మార్చివేశాయి. రాజకీయ పార్టీలు హామీల హర్రసుపాట పాడుతూ ఓటర్లను వంచి స్తున్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఎన్నికల వ్యయం చేస్తున్న రాజకీయ పార్టీల మీద నియంత్రణ లేదు. ఈ పరిస్థితు లు ప్రజాస్వామ్య వ్యవస్థస్ఫూర్తికి విఘాతంగా పరిణమించాయి. ఓటును అమ్ముకోవడం ద్వారా ప్రజలు ప్రజా ప్రతినిధులను ప్రశ్నించే హక్కును కోల్పోతారు. ప్రజాసంక్షేమం కుంటుపడుతుంది. దేశ భవిష్యత్తు నాయకుల చేతుల్లో వుంటుంది. ఆ నాయకుల తల రాత మార్చేది ఓటు కాళోజీ అన్నట్లు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటి వాడో చూడాలి' ప్రజలకు ఇప్పటి వరకు ఏమిచేశాడో గమనించి నేరచరిత లేని నిజాయితీ వంతులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకొని అవినీతి రహిత, నేరరహిత రాజకీయ వ్యవస్థకు ఓటర్లు ఉద్యమించాలి. దేశ భవిష్యత్తు అభివృద్ధి ప్రభుత్వాల మార్పుకు ఓటు వజ్రాయుధం లాంటిది. ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానాన్ని అమలు చెయ్యాలి. ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచారంలో చూయిస్తున్న శ్రద్ధకంటే ఎక్కువగా ఓటింగ్ హక్కు వినియోగం, ఎన్నికల విధానం ఎన్నికల అక్షరాస్యత, ఇవిఎంల ఉపయోగం మీద ఎన్నికల కమిషన్ దృష్టి పెట్టాలి. బలమైన ప్రజాస్వామ్యం కోసం ప్రత్యేక సమగ్ర జాబితాల సవరణలో అందరూ భాగస్వాములు కావాలి. రాజకీయపార్టీలు యువత ఆధ్వర్యంలో ఓటు నమోదు, ఓటరు గుర్తింపు, ఆధార్‌కార్డుతో ఓటరు కార్డు అనుసంధానం, దొంగ ఓటర్ల గుర్తింపు, ఎన్నికల అక్షరాస్యత వ్యాప్తికి శిక్షణ తరగతులు నిర్వహించి ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చెయ్యాలి. ప్రభుత్వం ఎన్నికల కమిషన్ పౌరసమాజం యువత, మహిళా సంఘాలు, స్వచ్ఛంధ ఖిసామాజిక సేవా సంస్థలు ఓటు హక్కు వినియోగం పై అవగాహన చైతన్యం కలిగించాలి. కళాశాలల్లో ఓటు హక్కు వినియోగం మీద సాంస్కృతిక కళా బృందాల ప్రదర్శనల ద్వారా ఓటర్లను చైతన్య పరచాలి . ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటు వేసి ఎన్నుకుంటానని ప్రతిజ్ఞ చెయ్యాలి. అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బల్లోపేతం అవు తుంది. భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు భారత దేశం చారిత్రకంగా వెనుకబడి న వర్గాలు, దళితులు, ఆదివాసీలు, తాడితులు, పీడితవర్గా లు రాజకీయంగా అభివృద్ధి చెందటానికి ఓటు హక్కుముఖ్య మైన మార్గం అని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఓటు విలువ తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించు కోవాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం ప్రజల సామాజిక బాధ్యత. ఓటరుగా వున్నందుకు గర్వపడుతున్న ఓటు వేయడానికి సిద్ధంగా వున్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానంగా వర్ధిల్లాలి. ఓటువేద్దాం ప్రజాస్వామ్య పరిపుష్టికి పాటు పడుదాం అని ఓటర్లు ప్రతిజ్ఞ చేయాలి. ●




**ప్రస్వామ్యానికి ఓటు ఆయుధం. ఓటరు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. కానీ రాజ కీయపార్టీలు ఓటును అంగడి సరుకుగా మార్చాయి. డబ్బు, మద్యం వివిధ ప్రలోభాలకు ఓటును అమ్ముకునే నోటుకు ఓటుసంస్కృతి పెరిగి ప్రజాస్వామ్యానికి చేటుగా పరిణమించింది. రాజకీయ పార్టీలు ఓటర్లకు డబ్బులు ఎరగా చూపి ఓటు వేయించుకుంటున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు గెలుపే ఏజెండాగా పోటీపడుతున్నాయి ధనబలం పెరిగిపోయింది. దేశంలో మధ్యతరగతి ప్రజల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాజకీయ పార్టీలు ఓట్లను అంగడి సరుకుగా మార్చివేశాయి. రాజకీయ పార్టీలు హామీల హర్రసుపాట పాడుతూ ఓటర్లను వంచిస్తున్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఎన్నికల వ్యయం చేస్తున్న రాజకీయ పార్టీల మీద నియంత్రణ లేదు. ఈ పరిస్థితులు ప్రజాస్వామ్య వ్యవస్థస్ఫూర్తికి విఘాతంగా పరిణమించాయి.**

# టాప్ మిలటరీ బాస్‌లపై విచారణ



**పలు అవినీతి కేసులలో చిక్కిన అధికారులపై కఠిన చర్యలకు జిన్‌పింగ్ ఆదేశం**

**బీజింగ్,జనవరి 24:** చైనా సైన్యంలో వరసగా టాప్ మిలిటరీ అధికారులపై విచారణ ఇపుడు ఆసక్తిగా మారింది. చైనా సైన్యంలో అత్యున్నత స్థాయి సైనికాధికారుల్లో ఒకరైన జాంగ్ యౌషియాపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో విచారణకు జిన్‌పింగ్ ఆదేశించారు. గతంలో కూడా ఇలాగే చాలా మంది సైనికాధికారుల్ని విచా రించిన సందర్భంలో కూడా చైనా అవినీతి ఆరోపణల్నే ప్రస్తావించింది. విస్తృత అవినీతి నిర్మూలన చర్యల్లో భాగంగానే జిన్‌పింగ్ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటుందని అంతా భావిస్తున్నారు. చైనా రక్షణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనప్రకారం, సెంట్రల్ మిలిటరీ కమిషన్(సిఎంసి) సీనియర్ వైస్‌చైర్మన్ జాంగ్ యౌషియా, మరోఇతర ఉన్నాధికారి లియూ జెన్ లీపై తీవ్రక్రమశిక్షణ ఉల్లంఘనల్లకు పాల్పడిన్నట్లు అనుమానంగా ఉందని తెలిపింది. చైనాలో ఈ పదజాలాన్ని సాధారణంగా అవినీతి కేసులకు ఉపయోగిస్తారు. 75 ఏళ్ల జాంగ్ యౌషియా చైనాసైన్యంలో అత్యున్నత ర్యాంక్ కలిగిన అధికారి. సెంట్రల్ మిటరీ కమిషన్ సీనియర్ వైస్ చైర్మన్,చైనా కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన శక్తివంతమైన పోలిట్ బ్యూరో సభ్యుడు. సిఎంసిలో ఆయనకంటే పైస్థాయిలో ఉన్నది కేవలం అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఒక్కరే. జిన్ పింగ్ 2012 నుంచి సిఎంసిఅధ్యక్షుడిగా కొనసా గుతున్నారు. మరో అధికారి 61 ఏళ్ లియూ జెన్ లీ, దిలీది జాయింట్ స్టాఫ్ డిపార్ట్మెంట్ చీఫ్‌గా ఉన్నారు. ఇది సైనిక యుద్ధ ప్రణాళికలు, ఆపరేషన్లను పర్యవేక్షిస్తుంది. జిన్‌పింగ్ అధ్యక్షతన జరిగిన ఇటీవలి సమావేశంలో వీరిద్దరు కనిపించకపోవడంతో వీరిపై విచారణ జరుగుతోందననే ప్రచారం ఊపందుకుంది. ఈ సమావేశానికి సెకండ్ లెవన్ వైస్‌చైర్మన్ జాంగ్ షెంగ్‌మిన్ హాజరయ్యారు. అవినీతిని కమ్యూనిస్ట్ పార్టీకి పెద్ద ముప్పుగా భావిస్తున్నారు. అయితే, కొందరు మాత్రం తన రాజకీయ ప్రత్యర్థుల్ని అడ్డు తొలగించుకునేందుకే జిన్‌పింగ్ ఇలా చేస్తున్నారని చెబుతున్నారు. గత అక్టోబర్ నెలలో 9 మంది సైనికాధికారులపై అవినీతి విచారణ ప్రారంభమైంది. ఇద్దరు అగ్రస్థాయి జనరల్స్‌ను సైన్యం నుంచి బహిష్కరించారు. 2024లో అప్పటి రక్షణ మంత్రి లీ షాంగ్‌ఫూను పార్టీ తొలగించింది. ఈయనకు ముందు ఉన్న రక్షణమంత్రి వే ఫెంగ్‌వాను కూడా ఇలాగేఅవినీతి ఆరోపణల్లో తొలగించారు. ఈ పరిణామాలు చూస్తే చైనా మిలటరీలో అవినీతి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు చైనా సైన్యం,రాజకీయ వ్యవస్థల్లో జిన్‌పింగ్ తన నియంత్రణను మరింత బలోపే తం చేసుకుంటున్నాడని విశ్లేషకులు భావిస్తున్నారు.



## అమెరికాలో మంచు తుపాను
# 8వేల విమానాలు రద్దు

**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికాను భారీ మంచు తుపాను తాకింది. దీంతో పలు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో మంచు, వర్షంతోపాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ప్రస్తుతం టెక్సాస్, ఓక్లహోమాపై మంచు తుపాను పంజా విసురుతోంది. ఈ భీకర తుపాను కారణంగా పలు రాష్ట్రాల్లో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. శనివారం నాటికి 3,200 విమాన సర్వీసులు, ఆదివారం నాటికి 4,800 విమాన సర్వీసులు రద్దయినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ అవేర్ వెల్లడించింది. ముమ్మందు ఈ పరిస్థితి మరింత తీవ్రతరమయ్యే అవకాశం ఉండడంతో పెద్ద సంఖ్యలో రవాణా సర్వీసులకు అంతరాయంకలగొచ్చని అంచాన వేసింది. మంచు తుపాను కారణంగా అమెరికాలోని 20కోట్ల మందికిపైగా ప్రజలు ప్రభావితం కానున్నట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు.

**అప్రమత్తం.. ఎమర్జెన్సీ:** వాతావరణ హెచ్చరికలతో అమెరికాలోని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సస్, ఆర్కాన్సాస్, జార్జియా, మిసిసిపి సహా పలు రాష్ట్రాలు ఎమర్జెన్సీ విధించాయి. మిసిసిపి, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట్రాల్లోనూ ప్రమాదకర చలి వాతావారణం ఉంటుందని మిస్సోరి, ఇల్లినోయిలలోనూ భారీ మంచు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రతికూల వాతావరణం కారణంగా అనేక ప్రాంతాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడనుందని, వాహనదారులు మంచులో చిక్కుకుపోయే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఇది ఆ దశాబ్దిలోనే అతి తీవ్రమైనదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్



**న్యూఢిల్లీ, జనవరి 24:** ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో తమ దేశానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భారత్ వ్యతిరేకించడంపై ఇరాన్ హర్షం వ్యక్తం చేసింది. భారత ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భారత్‌లోని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శనివారం ప్రకటించారు. ఇది అన్యాయమైన, రాజకీయ ప్రేరేపిత తీర్మానమని, దీనిని వ్యతిరేకించడం ద్వారా భారత్ న్యాయం, బహుపాక్షికత, జాతీయ సార్వభౌమత్వానికి కట్టుబడి ఉందని చాటిందని ఆయన ప్రశంసించారు. భద్రతా మండలి 39వ ప్రత్యేక సమావేశంలో ఇరాన్‌కు వ్యతిరేకంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గతేడాది డిసెంబర్ 28 నుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను ఇరాన్ ప్రభుత్వం హింసాత్మకంగా అణచివేయడాన్ని ఈ తీర్మానం తీవ్రంగా ఖండించింది. ఈ అణచివేతలో వేలాది మంది పౌరులు, చిన్నారులు మరణించారని, అనేకమంది గాయపడ్డారని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానానికి అనుకూలంగా 25 దేశాలు, వ్యతిరేకంగా 7 దేశాలు ఓటు వేయగా, 14 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఈ తీర్మానం ద్వారా ఇరాన్‌పై స్వతంత్ర అంతర్జాతీయ నిజనిర్ధారణ కమిటీ పదవీ కాలాన్ని రెండేళ్లు, మానవ హక్కుల పరిస్థితులపై ప్రత్యేక ప్రతినిధి పదవీ కాలాన్ని ఏడాది పాటు పొడిగించారు. నిరసనల అణచివేతపై తక్షణమే దర్యాప్తు జరపాలని, చట్టవిరుద్ధ హత్యలు, చిత్రహింసలు, అక్రమ అరెస్టులను ఆపాలని ఇరాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు, ఇరాన్‌లోని పరిస్థితుల దృష్ట్యా అక్కడికి వెళ్లవద్దని భారత ప్రభుత్వం తన పౌరులకు మరోసారి గట్టిగా సూచించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇరాన్‌కు ప్రయాణాలు మానుకోవాలని, ఇప్పటికే అక్కడ ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.



**అహ్మదాబాద్ విమాన ప్రమాదం**

# ఎయిరిండియాకు రూ.1,100 కోట్లు పైగా పరిహారం

**న్యూఢిల్లీ, జనవరి 24:** అహ్మదాబాద్‌లో గతేడాది చోటుచేసుకున్న దిగ్భ్రాంతికర విమాన ప్రమాద ఘటనలో విమానయాన సంస్థ ఎయిరిండియాకు పలు బీమా కంపెనీలు, రీ ఇన్సూరర్ల నుంచి పరిహారం అందింది. ఎయిర్‌లైన్‌కు రూ.1,100 కోట్లకు పైగా చెల్లించినట్లు ఇన్సూరెన్స్ వర్గాలు వెల్లడించాయి. గతేడాది జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలింది. అది ఒక మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడింది. ఈ ఘటనలో విమానం తునాతునకలైంది. అది పూర్తిగా ధ్వంసం కావడంతో బీమా కంపెనీలు, రీఇన్సూరర్లు 125 మిలియన్ డాలర్లు బీమా మొత్తాన్ని చెల్లించాయి.



# భారత్‌పై 25 శాతం సుంకాలు తగ్గొచ్చు!

**అమెరికా మంత్రి వెల్లడి**

**వాషింగ్టన్, జనవరి 24:** భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ సూచనప్రాయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అదనపు సుంకాలు (25 శాతం) విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అమెరికాకు భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు అమలవుతున్నాయి. స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకాలు విధించాం. అయితే రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించుకుంది. అది భారీ విజయం.

ఇప్పటికీ టారిఫ్‌లు అమల్లో ఉన్నాయి. వాటిని తొలగించడానికి ఒక మార్గం ఉందని నేను అనుకుంటున్నాను' అని సుంకాల తొలగింపు గురించి పరోక్షంగా వెల్లడించారు. కొన్ని రోజుల క్రితం అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ మాట్లాడుతూ భారత్‌తో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడా నికి విధానపరమైన అడ్డంకులు కారణం కాదన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోడీ నేరుగా మాట్లాడేందుకు నిరాకరించడమే కారణమని చెప్పారు. ఇలా కొన్ని రోజుల వ్యవధిలోనే ఇద్దరు మంత్రులు భిన్నమైన వాఖ్యలు చేయడం గమనార్హం.

## మిత్రులుగా మారిన బద్ధశత్రువులు: మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో పొత్తులు




**ముంబై, జనవరి 23 :** మహారాష్ట్రలోని మున్సిపల్ ఎన్నికల్లో ఒక ఆశ్చర్యకరమైన పరిణామం చోటుచేసుకుంది. రాజకీయంగా బద్ధ శత్రువులైన బీజేపీ, కాంగ్రెస్, ఏఐఎంఐఎం కూటమిగా ఏర్పడ్డాయి. అమరావతి జిల్లా అచల్‌పూర్ మున్సిపల్ కౌన్సిల్‌లో వివిధ కమిటీల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ఈ మూడు పార్టీలు పొత్తు కుదుర్చుకున్నాయి. అకోట్ మున్సిపాల్టీలో ఇదే తరహాలో బీజేపీ అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎంతో, అంబర్‌నాథ్ మున్సిపాల్టీలో కాంగ్రెస్‌తో పొత్తు కుదుర్చుకున్న ఒక రోజు తర్వాత అచల్‌పూర్‌లో సైతం ఇదే తరహా పరిణామాలు చోటుచేసుకున్నాయి. అచల్‌పూర్‌లో మొత్తం 41 సీట్లలో కాంగ్రెస్ 15, బీజేపీ 9, ఏఐఎంఐఎం 3, స్వతంత్రులు 10, ప్రహార్ జనశక్తి 2, ఎన్సీపీ 2 స్థానాలు గెల్చుకున్నాయి. తాజాగా మూడు పార్టీల మధ్య కుదిరిన పొత్తు మేరకు ఏఐఎంఐఎం కౌన్సిలర్ ఒకరు విద్య, క్రీడా కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే నీటి సరఫరా కమిటీకి కాంగ్రెస్ కౌన్సిలర్, మహిళ, శిశు సంక్షేమ కమిటీకి బీజేపీ కౌన్సిలర్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిద్ధాంతపరంగా తీవ్రంగా విభేదించే ఏఐఎంఐఎంతో ఈ ఎన్నికల్లో పొత్తు ఎలా పెట్టుకున్నారని అచల్‌పూర్ బీజేపీ ఎమ్మెల్యే ప్రవీణ్ తయడేను మీడియా ప్రశ్నించగా 'నేను హిందుత్వ భావాలున్న ఎమ్మెల్యేను. మా పార్టీ కూడా అదే భావాలను అనుసరిస్తుంది. కాబట్టి నేను ఎప్పుడూ దానికి వ్యతిరేకంగా పని చేయను. అయితే ఈ విషయంలో మా పార్టీ సీనియర్లు ఏ నిర్ణయం తీసుకుంటారో దానిని మేం అంగీకరిస్తాం. దానిని పాటిస్తాం అని ఆయన అన్నారు. గత నెల్లో స్థానిక ఎన్నికలు ముగిసిన తర్వాత అకోల జిల్లాలోని అకోట్ మున్సిపల్ కౌన్సిల్‌లో బీజేపీ, ఏఐఎంఐఎంతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. కాని ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మందలించడంతో తర్వాత అది రద్దయ్యింది. అంబర్‌నాథ్ మున్సిపాల్టీలో కూడా శివసేనను దూరం పెట్టడానికి బీజేపీ, కాంగ్రెస్ చేతులు కలిపాయి.

# సంపాదనలేని భర్త నుంచి భార్యకు భరణం అర్హతలేదు

**అలహాబాద్ హైకోర్టు స్పష్టీకరణ**

**అలహాబాద్,జనవరి 24:** భర్త సంపాదించే సామర్థ్యాన్ని కోల్పోవడానికి భార్య లేదా ఆమె కుటుంబ సభ్యుల చర్యలే కారణమైనప్పుడు, ఆమె భరణం పొందేందుకు అర్హురాలు కాదని అలహాబాద్ హైకోర్టు స్పష్టంచేసింది. భర్తకు తీవ్ర అన్యాయం జరుగుతున్నప్పుడు కోర్టులు కళ్లు మూసుకోలేవని స్పష్టం చేసింది. భార్య దాఖలు చేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌ను కొట్టివేస్తూ జస్టిస్ లక్ష్మీకాంత్ శుక్లా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన డాక్టర్ వేద్ ప్రకాశ్ సింగ్ అనే హోమియోపతి వైద్యుడికి వినీత అనే మహిళతో వివాహమైంది. 2019 ఏప్రిల్ 13న వేద్ ప్రకాశ్ తన క్లినిక్‌లో ఉండగా, వినీత సోదరుడు, తండ్రి మరో నలుగురితో కలిసి వచ్చి దాడి చేశారు. ఈ క్రమంలో వినీత సోదరుడు జరిపిన కాల్పుల్లో ఓ బుల్లెట్ (పెల్లెట్) వేద్ ప్రకాశ్ వెన్నెముకలో ఇరుక్కుపోయింది. శస్త్రచికిత్స చేస్తే పక్షవాతం వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెప్పడంతో దానిని తొలగించలేదు. ఈగాయం కారణంగా ఆయన ఎక్కువసేపు కూర్చోలేని పరిస్థితికి చేరుకుని, తన క్లినిక్ మూసివేసి నిరుద్యోగిగా మారారు. ఈ నేపథ్యంలో భరణం కోరుతూ వినీత కుషీ నగర్‌లోని ఫ్యామిలీకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆమె పిటిషన్‌ను విచారించిన ఫ్యామిలీ కోర్టు భర్త దుస్థితికి ఆమెకుటుంబమే కారణమని తేల్చి, పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ వినీత అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన హైకోర్టు కింది కోర్టు తీర్పును సమర్థించింది.

# ముంబ్రాను ఆకుపచ్చగా మార్చేయాలి

**వివాదాస్పదమైన మజ్లిస్ కార్పొరేటర్ వ్యాఖ్యలు**

**పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక క్షమాపణలు**



**ముంబయి, జనవరి 24:** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో గణనీయంగా స్థానాలు గెలిచిన ఎంఐఎం ఒక మహిళా కార్పొరేటర్ వ్యాఖ్యలతో వివాదంలో ఇరుక్కుంది. కొన్ని రోజుల క్రితం ఎంఐఎం కార్పొరేటర్ సహర్ యూనస్ షేక్ వివాదాస్పదలు చేశారు. ముంబ్రాను ఆకుపచ్చగా మార్చాలి అనే వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమె తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పారు. ఈ వ్యాఖ్యలపై విమర్శలు రావడంతో ముంబ్రా పోలీస్ స్టేషన్‌లో ఆమె లిఖితపూ ర్వకంగా క్షమాపణ పత్రాన్ని సమర్పించారు. తాను త్రివర్ణ పతాకానికి విధేయత చూపుతానని చెప్పింది. చెడు చేసిన వ్యక్తిని ఎప్పుడూ మరచి పోకూడదు గతంలో కనీసం మాట్లాడాలన్నా మాట్లాడలేని పరిస్థితి అని ఆమె చేసిన వ్యాఖ్య లపై రెండు సార్లు పోలీస్ స్టేషన్‌కు పిలిపిం చినట్లు సీనియర్ ఇన్స్పెక్టర్ అనిల్ షిండే చెప్పా రు. ఆమె తన ప్రకటనలకు క్షమాపణ చెప్పిందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం పోలీసులు ఆమె క్షమాపణల్ని అంగీకరించి నప్పటికీ, మళ్లీ ఏదైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ముంబ్రా పోలీసులకు చేసిన భావోద్వేగ ప్రకటనలో నేను మన త్రివర్ణ పతాకం కోసమే జీవిస్తాను, మరణిస్తాను అని దేశ జాతీయ గుర్తింపును తాను ఎప్పటికీ అగౌరవపరచనని చెప్పింది. ఈమె క్షమాపణలతో బీజేపీ నేత కిరిట్ సోమయ్య సంతృప్తి చెందలేదు. ఆమె వయసు 22 ఏళ్లే అని, ఈ సంఘటనను నిశి తమైన రాజకీయ వ్యూహంలో భాగమని అభివర్ణించారు. ఇటీవల బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలిచింది.

## కూతురు సహా బాలీవుడ్ దర్శకుడు విక్రమ్‌భట్‌పై మరోకేసు



**ముంబయి,జనవరి 24:** ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు విక్రమ్ భట్‌పై మరో భారీ మోసం కేసు నమోదైంది. సినిమాల్లో పెట్టుబడుల పేరుతో తనను రూ.13.5 కోట్లు మోసం చేశారంటూ ఓ వ్యాపారి చేసిన ఫిర్యాదు మేరకు ముంబైలోని వెర్సోవా పోలీస్ స్టేషన్‌లో విక్రమ్ భట్‌తో పాటు ఆయన కుమార్తె కృష్ణ భట్‌పైనా కేసు నమోదు చేశారు. ఈ కేసును ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యు) విచారిస్తోంది. సినిమాల్లో, ఇతర రంగాల్లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి విక్రమ్ భట్, ఆయన కుమార్తె తన నుంచి రూ.13.5 కోట్లు తీసుకుని మోసం చేశారని ఆ వ్యాపారి ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. ఇప్పటికే మరో చీటింగ్ కేసులో జైల్లో విక్రమ్ భట్ ఉన్నారు. రూ.30 కోట్ల మోసానికి పాల్పడ్డారన్న ఆరోపణలతో గతేడాది డిసెంబర్ 7న ఉదయ్‌పూర్ పోలీసులు విక్రమ్ భట్‌ను, ఆయన భార్య శ్వేతాంబరిని ముంబైలో అరెస్ట్ చేశారు. ఇందిరా ఐవీఎఫ్ యజమాని డాక్టర్ అజయ్ ముర్దియా తన భార్యపై బయోపిక్ తీస్తామని నమ్మించి నిధులు సేకరించి మోసం చేశారని ఫిర్యాదు చేశారు. రూ.7 కోట్ల పెట్టుబడితో నాలుగు సినిమాలు తీసి రూ.100 నుంచి 200 కోట్ల లాభాలు చూపిస్తామని విక్రమ్ భట్ హామీ ఇచ్చినట్లు డాక్టర్ ముర్దియా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసులో విక్రమ్ భట్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉండగానే, ఆయనపై తాజాగా మరో కేసు నమోదు కావడం గమనార్హం.

# ఆకాశంలో ఆత్మాహుతి దాడి.. ప్రయాణికులంతా సురక్షితం



**మొగదిషు, జనవరి 24:** విమానాన్ని పేల్చేయాలని భద్రతా సిబ్బందికి చిక్కకుండా విమానం ఎక్కేశాడో సూసైడ్ బాంబర్. ఎక్కడ కూర్చుంటే అందరూ టార్గెట్ అవుతారో చూసుకొని మరీ కూర్చున్నాడు. విమానం గాల్లోకి లేవగానే వెంట తెచ్చుకున్న బాంబులతో తనను తాను పేల్చుకున్నాడు. అక్కడే సీన్ మొత్తం రివర్స్ అయి.. అద్భుతం చోటుచేసుకుంది. పదేళ్ల క్రితం సోమాలియాలో జరిగిన సంచలన ఘటన తాజాగా వైరల్ అవుతోంది. ఆంగ్ల మీడియా కథనాల ప్రకారం 016 ఫిబ్రవరి 2న సోమాలియా జాతీయుడైన అబ్దులాహి అబ్దిసలామ్ బోర్లే దాల్లో ఎయిర్‌లైన్స్ విమానం (ఎయిర్‌బస్ ఎ321) ఎక్కాడు. విమానం సోమాలియా రాజధాని మొగదిషు నుంచి జిబౌటీకి బయల్దేరింది. విమానంలో ఎక్కడ కూర్చుంటే ఎక్కువ నష్టం వాటిల్లుతుందో అని గమనించిన బాంబర్ పేలుడు పదార్థాలున్న ల్యాప్‌టాప్‌తో మధ్యభాగంలోని సీటులో కూర్చున్నాడు. విమానంలో 70 మందికిపైగా ప్రయాణికులు, ఏడుగురు సిబ్బంది ఉన్నారు. సమయం కోసం ఎదురుచూస్తున్న అతడు టేకాఫ్ అయిన 15 నిమిషాలకు 11,000 అడుగుల ఎత్తులో బటన్ నొక్కేశాడు. అప్పుడు అద్భుతమే జరిగింది. పేలుడు ధాటికి అతడి సీటు పక్కన ఒక మీటర్ సైజులో రంధ్రం పడింది. బాంబర్ చనిపోయాడు. విమాన రంధ్రం నుంచి భూమిమీద పడిపోయాడు.

ప్రయాణికులకు ఏం జరుగుతుందో అర్థం కాలేదు. అందరూ ప్రాణాలు అరచేత పట్టుకొని ఉండిపోయారు. మరోవైపు పేలుడు జరిగిన ప్రదేశం ఇంధన ట్యాంకులకు అతి సమీపంలో ఉంది. అప్పుడే విమాన సిబ్బంది చాకచక్యంగా స్పందించారు. ఫ్లైట్ అటెండెన్స్ ముందు జాగ్రత్తగా ప్రయాణికులను విమానం వెనకవైపుగా తీసుకెళ్లారు. తాము పీడన సమస్యను ఎదుర్కొంటున్నామని చెప్పి మొగదిషు టవర్‌ను పైలట్లు అప్రమత్తం చేశారు. అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ పేలుడులో ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇక విమానం నుంచి పడిపోయిన బాంబర్ మృతదేహం సోమాలియాలోని బలాద్ ప్రాంతంలో దొరికింది.

ఈ ఘటనకు సోమాలియా గ్రూప్ అల్ షబాబ్ బాధ్యత ప్రకటించుకుంది. పాశ్చాత్య దేశాల అధికారులను లక్ష్యంగా చేసుకొని ఆ బాంబు దాడి చేసినట్లు అప్పట్లో వెల్లడించింది. ఈ అంశంపై దాల్లో ఎయిర్‌లైన్స్ అధిపతి మొహమ్మద్ ఇబ్రహీం యాసిన్ ఒలాద్ స్పందించారు. 'వాస్తవంగా ఆ ఉగ్రవాది, ఇతర ప్రయాణికులు టర్కిష్ ఎయిర్‌లైన్స్ విమానం ఎక్కాల్సింది. కానీ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆ సర్వీసు రద్దయింది. టర్కిష్ ఎయిర్‌లైన్స్ అభ్యర్థన మేరకు వారి జిబౌటీకి తీసుకెళ్లేందుకు అంగీకరించాం' అని పేర్కొన్నారు. ఈ దాల్లో విమానం కూడా 20 నిమిషాలు ఆలస్యంగా బయల్దేరడంతో అప్పటికీ తగినంత ఎత్తుకు ఎగరలేదు. దాంతో ప్లేన్‌లో పూర్తిస్థాయిలో పీడనం లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని అప్పట్లో పైలట్లు వెల్లడించారు.


ఈ సంచలన ఘటనపై 2016లో విచారణ జరిపిన సోమాలియన్ మిలిటరీ కోర్టు ఇద్దరికి జీవిత ఖైదు విధించింది. మరో ఎనిమిది మందిని కూడా దోషులుగా తేల్చింది.

## సంక్షిప్తంగా..

### ఆత్మాహుతి దాడిలో ఏడుగురు మృతి

**కరాచి, జనవరి 24:** పాకిస్థాన్‌లో ఓ పెళ్లివేడుకపై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడి జరిపారు. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మరణించగా, మరో 25మంది తీవ్రంగా గాయపడ్డారు. దేశ వాయవ్య ప్రాంతంలోని ఖైబర్ పఖ్తుంఖ్వాప్రావిన్స్‌లో శుక్రవారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. డేరా ఇస్మాయిల్ ఖాన్‌జిల్లాలో ప్రభుత్వ అనుకూల శాంతి కమిటీ నాయకుడిగా పేరున్న నూర్ ఆలం మెహసూద్ ఇంట్లో వివాహ వేడుకజరుగుతోంది. బంధుమిత్రులంతా డ్రమ్స్ చప్పుళ్లకు నృత్యం చేస్తూ ఆనందంగా గడుపుతున్నారు. ఇదే అదునుగా భావించిన ఓ ఆత్మాహుతి బాంబర్, నసమూహంలోకి చొరబడి తనను తాను పేల్చుకున్నాడు. ఈ శక్తిమంతమైన పేలుడుతో పెళ్లి పందిరిలో ఒక్కసారిగా భీతావహ వాతావరణం నెలకొంది. ఈ దాడికి సంబంధించి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించుకోలేదు.

### జార్జియాలో భార్యసహా నలుగురి కాల్చివేత



**జార్జియా(యుఎస్), జనవరి 24:** అమెరికాలోని జార్జియాలో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా తన భార్య సహా నలుగురిని కాల్చిచంపాడు. గ్విన్నెట్ కౌంటీలోని లారెన్స్‌విల్లే ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున ఈ విషాదం జరిగింది. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి హత్య కేసులు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం అట్లాంటాకు చెందిన విజయ్ కుమార్ (51) ఈఘాతుకానికి పాల్పడ్డాడు. మృతులను అతని భార్య మీమూ డోగ్రా (43), బంధు వులైన గౌరవ్ కుమార్ (33), నిధి చందర్ (37), హరీష్ చందర్ (38)గా గుర్తించారు. ఈ ఘటనపై అట్లాంటాలోని భారత కాన్సులేట్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతుల్లో ఒకరు భారత జాతీయుడు ఉన్నారని, బాధిత కుటుంబానికి అన్ని విధాలా సహాయం అందిస్తామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.

### సినీ నటుడు కమల్ ఆర్ ఖాన్ అరెస్టు




**ముంబయి, జనవరి 24:** వివాదాస్పద నటుడు, సినీ విమర్శకుడు కమల్ ఆర్ ఖాన్ (కేఆర్కే)ను ముంబై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముంబైలోని ఓషివారా ప్రాంతంలో ఈనెల 18న జరిగిన కాల్పు ల ఘటనలో ప్రధాన నిందితుడిగా గుర్తించి ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు తానే బాధ్యుడినని విచారణలో కేఆర్కే అంగీకరించినట్లు సమాచారం. ఈ నెల 18న ఓషివారాలోని నలందా అపార్ట్ మెంట్‌పైకి కొన్ని బుల్లెట్లు దూసుకొచ్చాయి. అపార్ట్‌మెంట్‌లోని రెండో అంతస్తులో నివసించే రచయిత నీరజ్ కుమార్ మిశ్రా, నాలుగో అంతస్తులో ఉండే మోడల్ ప్రతీక్ బైద్ ఫ్లాట్లలో ఈబుల్లెట్లను గుర్తించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు కేఆర్కేను ప్రధాన అనుమానితుడిగా గుర్తించారు. పోలీసుల విచారణలో కేఆర్కే ఆసక్తికర విషయాలు వెల్లడించినట్లు తెలుస్తోంది.

### దాల్‌లేక్ గెస్టుహౌస్‌లో భారీ అగ్నిప్రమాదం



**శ్రీనగర్, జనవరి 24:** శ్రీనగర్‌లోని దాల్‌గేట్ తీరాన ఉన్న గెస్ట్‌హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారమందుకున్న అగ్నిమాపక దళ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకు వస్తున్నారు. ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ కమాండ్ వివరాల ప్రకారం ప్రాథమిక అంచనా ప్రకారం దాల్ ఫాగ్ అనే మూడు అంతస్థుల గెస్ట్ హౌస్‌లో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. భారీగా నష్టంసంభవించింది. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది తక్కువ సమయంలో మంటలను అదుపులోకి తీసుకువచ్చింది. షార్ట్‌సర్క్యూట్‌లో ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక దర్యాప్తులో తేలగా అగ్నిప్రమాదానికి గల కారణాలపై విశ్లేషించేందుకు దర్యాప్తు కొనసాగుతున్నట్టు పేర్కొంది.

### రాత్రికిరాత్రే స్టీల్‌బ్రిడ్జిని ఎత్తుకెళ్లిన దొంగలు



**రాయ్‌పూర్, జనవరి 24 :** రాత్రిచూసిన వంతెన పొద్దుట కల్లా అదృశ్యం కావడం చూసిస్థానికులు కంగుతిన్నారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని కొర్బాలో చోటుచేసుకుంది. రెండు గ్రామాలను కలుపుతూ 40 ఏండ్ల క్రితం నిర్మించిన 60 అడుగుల ఇనుపవంతెన కొర్బాలో హఠాత్తుగా అదృశ్యమైంది. శనివారం రాత్రి వరకు దానిపై రాకపోకలు సాగించారు. తీరా ఆదివారం ఉదయం చూడగా, అక్కడ బ్రిడ్జి ఉన్న ఆనవాళ్లు కూడా లేవు. 30 టన్నుల ఈ బ్రిడ్జిని కొందరు చోరులు రాత్రికి రాత్రే విప్పేసి అపహరించుకుపోయారు.

# టిడ్కో గృహ లబ్ధిదారుల నెత్తిన అప్పు భారం మోపిన జగన్

## మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

**.పాలకొల్లు జనవరి 24 ప్రభాతవార్త** పేదలు, మహిళల సొంత ఇంటి కల నెరవేర్చేలా టిడ్కో గృహాలను 100శాతం గత టిడిపి ప్రభుత్వం నిర్మిస్తే వైసిపి ప్రభుత్వంలో ఆ గృహాలను బ్యాంకులో తాకట్టు పెట్టి లబ్ధిదారుల నెత్తిన అప్పుల భారమును జగన్ మోపాడని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో శనివారం ఆయన కూటమి నాయకులతో కలిసి రూ కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా పనులు వద్ద సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. అబ్దుల్ కలాం పార్క్ వద్ద రూకోటితో ప్రహరీ గోడ, ఇతర అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ విధ్వంస పాలన నుంచి నేడు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని అందుకు పాలకొల్లులో కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులే నిదర్శనం అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పూర్తయిన గృహాలకు వైసీపీ రంగులు వేసుకొని బ్యాంకులో తాకట్టు పెట్టుకుంది అన్నారు. వైసీపీ ఐదేళ్లల్లో కనీసం రూపాయలు ఖర్చు గానీ, సిమెంట్ బస్తా పని గానీ నోచుకోలేదన్నారు. కనీసం బ్యాంకు నుంచి లబ్ధిదారుల పేరుతో తీసుకున్న రుణం సొమ్మును మిగిలిన ఇళ్ళు పూర్తయ్యేందుకు కూడా ఖర్చు చేయని వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులను మోసగించిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ళు పూర్తి చేసి అందరికీ ఇచ్చేలా కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని, అందులో భాగంగా పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని మరో 20 ఏళ్లు ఉండేలా ఆశీర్వదించండని మంత్రి ప్రజలను కోరారు. ముందుగా పాలకొల్లులో రూ కోట్లతో శరవేగంగా జరుగుతున్న క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, టిడ్కో గృహాలు, టిడ్కో గృహాల కాలనీ వద్ద నరసాపురం ప్రధాన కాలవపై వంతెన నిర్మాణం, పాలకొల్లు వంద పడకల ప్రభుత్వాసుపత్రి నూతన భవనం, డాక్టర్ అబ్దుల్ కలాం పార్కు వంటి అభివృద్ధి పనులను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, కూటమి నాయకులు పెచ్చేట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చిన్నబాబు, తులా రామలింగేశ్వర రావు, జక్కంపూడి కుమార్, వల్లభు శ్రీనివాస్, పొట్నూరు శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, మల్లంపల్లి పకీర్ బాబు, విన్నకోట గోపి, మండేల రాంప్రసాద్, ముప్పిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. టిడ్కో గృహ లబ్ధిదారుల నెత్తిన అప్పు భారం మోపిన జగన్.



# అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతి ఇంటా సంతోషం

### - సోమరాజుపల్లి లో 78 లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి - విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ఇందుకూరుపేట (నెల్లూరు), జనవరి 24, ప్రభాతవార్త :** సీఎం చంద్రబాబునాయుడు పాలనలో ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరుస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. శనివారం ఇందుకూరుపేట మండలం సోమరాజుపల్లి గ్రామంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్, అలాగే 78 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో వారు పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న వీపీఆర్ దంపతులకు టీడీపీ నాయకులు దేవిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం వాటర్ ప్లాంట్‌ను స్వచ్ఛ సర్వేక్షన్ మొబైల్ వ్యాన్‌ను, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాము రాజకీయాల్లోకి వచ్చింది సేవ చేయడానికేనన్నారు. ప్రతి ఒక్కరి ముఖాల్లో సంతోషం కనిపిస్తోందని చెప్పారు. జిల్లాలో 190 వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని, అన్ని ప్లాంట్ల నిర్వహణ కూడా వీపీఆర్ ఫౌండేషన్ చూస్తోందన్నారు. అన్ని వాటర్ ప్లాంట్లు సమర్థవంతంగా పని చేస్తున్నాయని చెప్పారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని 24 వాటర్ ప్లాంట్ లు పెట్టామని, అవసరమైన ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల వీపీఆర్ నేత్రను ప్రారంభించి గ్రామీణులకు కంటి పరీక్షలు చేయిస్తున్నామన్నారు. త్వరలోనే కోవూరులో కూడా ఈ సేవలు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి గ్రామానికి వీపీఆర్ నేత్ర బస్సు వస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయగిరిలో నాలుగు మండలాల్లో ఇప్పటి వరకు 17 వేల మందికి కంటి పరీక్షలు చేశామని, 9 వేల మందికి అద్దాలు అందించామన్నారు. నడవలేని ఎంతో మంది దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్లు అందించామని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ సోమరాజుపల్లి గ్రామస్తుల కోసం ఏదైనా చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఈ రోజు 32 లక్షలతో పంచాయతీ భవనం, 32 లక్షలతో విలేజ్ హెల్త్ క్లీనిక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. అన్నదాత సుఖీభవ కింద 20 వేలు, మత్స్యకార సేవలో పథకం కింద మత్స్యకారులకు 20 వేలు అందించారన్నారు. ట్రూ డౌన్ పేరుతో ప్రభుత్వం విద్యుత్ యూనిట్‌పై 13 పైసలు తగ్గించిందన్నారు. ఇది పేదల ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వమన్నారు. ఇఫ్కో కిసాన్ సేజ్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పరిశ్రమలు వస్తున్నాయన్నారు. దీని ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

అనంతరం గ్రామానికి చెందిన పలువురు యువకులు తెలుగేదశం పార్టీలో చేరారు. వీరికి వేమిరెడ్డి దంపతులు టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్ర, ఎంఎస్ఎంఈ డైరక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి చంద్రబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకంలో అంతరాలయ దర్శనం

## - సంకట హార చతుర్థి వ్రతంలో మార్పులు

**కాణిపాకం, జనవరి 24 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో సామాన్య భక్తులను దృష్టిలో వుంచుకుని అంత్రాలయం దర్శనం టిక్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని పాలకమండలి ఏకగ్రీవంగా తీర్మానించింది. కాణిపాకం దేవస్థానంపాలకమండలి సమావేశం శనివారం స్థానిక ఈవో కార్యాలయ సమావేశ మందిరంలో పాలకమండలి చైర్మన్ మణి నాయుడు అధ్యక్షతన జరిగింది. భక్తులు సౌకర్యాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించారు. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను పాలకమండలి చైర్మన్ మణి నాయుడు, ఈవో పెంచల కిషోర్‌లు సమావేశం అనంతరం విలేకరులకు వివరించారు. భక్తుల నుండి వస్తున్న అభ్యర్థనలను దృష్టిలో వుంచుకుని సామాన్య భక్తులకు కూడా అం త్రాలయం దర్శనం కల్పించేందుకు పాలకమండలి నిర్ణయం తీసుకునున్నట్లు తెలిపారు. ఈమేరకు వచ్చేనెల 1 నుండి ఆలయంలో 500 రూపాయల టిక్కెట్‌తో ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు, సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల వరకు అంత్రాలయ దర్శనం ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. అలాగే ప్రతి నెలా ఆలయంలో నిర్వహించే సంకటహర చతుర్థి వ్రతంకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరుగుతుండడంతో భక్తుల సౌకర్యార్థం ప్రస్తుతం రెండు దఫాలుగా నిర్వహిస్తున్న వ్రతంను వచ్చే నెల నుండి మూడు దఫాలుగా నిర్వహించాలని నిర్వహించాలని నిర్ణయం తీసుకునున్నట్లు తెలిపారు. అలాగే ప్రస్తుతం ఒక్కరికి 350 రూపాయలుగా వున్న టిక్కెట్‌ను 500 రూపాయలుకు పెంచుతూ వ్రతంకు ఇద్దరు వ్యక్తులను అనుమతించాలని నిర్ణయం తీసుకున్నట్లు చైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్‌లు తెలిపారు. ప్రస్తుతం ఆకుల్లో ఇస్తున్న పూజా ద్రవ్యాలను ఇకపై రాగి తట్టలో ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ఆలయ దర్శనార్థం వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ప్రస్తుతం వున్న బస్టాండ్ స్థలం ఇరుగ్గా మారడంతో దేవస్థానం డార్మెంటరీ ముందు భాగంలో వున్న ఖాళీ స్థలంలో సుమారు 16 కోట్లు రూపాయల వ్యయంతో బస్టాండ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. అలాగే స్వర్ణ రథం మండపం వద్ద, ప్రసాదం విక్రయ కేంద్రం, సెల్ ఫోన్ కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని, ప్రధాన ఆలయంలో, అన్నదాన భవన్ ముందు భాగంలో భక్తుల సౌకర్యార్థం టెన్సిల్ రూపింగ్‌ను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వచ్చే ఫిబ్రవరిలో దేవస్థానం చైర్మన్ కార్యాలయం నూతన భవనవ నిర్మాణం చేపట్టాలని కూడా సమావేశంలో నిర్ణయించినట్లు వారు తెలిపారు. మారు 50 కోట్లు రూపాయలతో భక్తుల సౌకర్యార్థం వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు చైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లు వెల్లడించారు. కాణిపాకం దేవస్థానం వద్ద గెస్ట్‌హౌస్, కళ్యాణ మండపాల నిర్మాణానికి 25 కోట్లు రూపాయలను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపింది.

# ఎపి హస్తకళలకు ప్రపంచ స్థాయి గుర్తింపు

## - సింగపూర్‌లోని భారత రాయబారి కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర హస్త కళల గిఫ్ట్‌బాక్సులు: మంత్రి సవిత

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హస్తకళలకు ప్రపంచ స్థాయి గుర్తింపు దక్కిందని హస్తకళలు, చేనేత కళాకారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి సవిత అన్నారు. సింగపూర్ లోని భారత్ హై కమిషన్ 400 ప్రత్యేక గిఫ్ట్ బాక్స్ లకు లేపాక్షి కి ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. సింగపూర్ లోని భారత రాయబారి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ఏపీ హస్త కళల గిఫ్ట్ బాక్స్ అందజేయాలని భారత్ హై కమిషన్ నిర్ణయించింది. ఇందుకుగానూ లేపాక్షి గిఫ్ట్ బాక్సులను ఎంపిక చేసుకుంది. ఏకంగా 400 గిఫ్ట్ బాక్సుల కోసం లేపాక్షి కి ఆర్డర్ ఇచ్చింది. ఈ గిఫ్ట్ బాక్స్‌లో సీతాదేవి లెదర్ పప్పెట్రీ, ఏనుగు ఆకారపు బ్యాగేజ్ ట్యాగ్, హ్యాండ్ పెయింటెడ్ కోస్టర్ వంటి అద్భుతమైన కళారూపాలు పొందుపరుస్తున్నారు. గతేడాది ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో ఏపీ హస్తకళల శకటానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో ఇటువంటి ఆర్డర్లు రావడానికి దోహదపడుతోంది. చేనేత, హస్తకళలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. వీటిపై ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. కళలను అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా నేత చీరలు, కలంకారీ వస్తువులకు దేశవిదేశాల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. సింగపూర్‌లోని భారత రాయబారి కార్యాలయంలో జరిగే గణతంత్ర వేడుకల్లో ఏపీ హస్త కళల గిఫ్ట్ బాక్స్ అందజేయాలని భారత్ హై కమిషన్ నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు గతేడాది రిప్లబిక్ లో ఏపీ హస్తకళల శకటానికి గుర్తింపుతో మరింత ప్రాచుర్యం వచ్చిందని తెలిపారు. ఏపీలో హస్త కళలకు, కళాకారులకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచిందని మంత్రి వెల్లడించారు. కళారూపాల తయారీలో ఆధునిక హంగులు అద్దేలా కళాకారులకు శిక్షణ ఇస్తున్నామని మంత్రి సవిత అన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా లేపాక్షి షోరూమ్ ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. విశాఖపట్నం, అనంతపురం, కడప సహా ప్రధాన కేంద్రాల్లోని 15 షోరూమ్‌లు ఆధునీకరించినట్లు తెలిపారు. త్వరలో ఇతర దేశాల్లోనూ లేపాక్షి షోరూమ్ ల ఏర్పాటుకు ప్రణాళికలు చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. కలంకారీ వస్త్ర ఉత్పత్తులను పలు ప్రాంతాల్లో తయారు చేస్తున్నారు. కానీ కలంకారీ అంటే ముందుగా మనకు గుర్తొచ్చేది శ్రీకాళహస్తి. ఇది అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి ఆర్జించింది. దేశ విదేశాల్లో కలంకారీ హస్తకళల్లో కార్పెట్లకు ప్రత్యేక స్థానం ఉంది.

ఇంటీరియర్ డెకరేటర్‌గా వినియోగించే వీటికి

# వచ్చే ఎన్నికల్లో వైసిపి ఒంటరిగానే పోటీ చేస్తుంది

## - రాజ్యసభ సభ్యుడు మేడ రఘునాథ రెడ్డి

**వెంకటగిరి, జనవరి 24, ప్రభాతవార్త** వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని రాజ్యసభ సభ్యులు, జిల్లా వైసీపీ పరిశీలకులు మేడ రఘునాథరెడ్డి తెలిపారు. వెంకటగిరి లోని ఎన్‌జేఆర్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ కూడా పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. సిపిఎం సిపిఎం నాయకులు కూడా వైసీపీతో పొత్తు పెట్టుకునే ప్రయత్నాలు జరిగాయని తెలిపారు. అయితే జగన్మోహన్ రెడ్డి ఎవరితో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే మూడుసార్లు పోటీ చేసిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉండగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. మూడు రాజధానులను రాష్ట్ర మొత్తం అభివృద్ధి చేసేందుకు అప్పుడు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించారని తెలిపారు. పలు రాష్ట్రాల్లో మూడు రాష్ట్రాల్లో ఉన్నాయని చెప్పారు. పార్లమెంటును కూడా నార్త్‌లో ఏర్పాటు చేయాలని తాను ఎంపీ గురుమూర్తి కలిసి పార్లమెంటులో ప్రశ్నించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం కూడా అమరావతిలో రాజధాని పెట్టి మిగతా ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నంలోని సీఎం చంద్రబాబు నాయుడు అన్ని సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. విశాఖపట్నం అభివృద్ధి చెందిన పట్టణం కాబట్టి ఎవరు వచ్చినా దాన్ని చూసి ఆనందిస్తారని అందువల్లే సీఎం చంద్రబాబు నాయుడు అక్కడ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి కూడా రాజధాని విశాఖపట్నంలో పెట్టాలని ప్రయత్నించినట్లు తెలిపారు. రాష్ట్ర మొత్తాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేసినట్లు తెలిపారు. వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన నిర్వీర్యమైపోయినట్లు తెలిపారు. రాష్ట్రంలో అరాచకాలు ఎక్కువ విమర్శించారు. కూటమి ప్రభుత్వాన్ని సాగలంపాలని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ విషయమై తాము కండలేరు పరిశీలించేందుకు వెళ్లగా పోలీసులు అడ్డుకున్నట్లు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సీఎం చంద్రబాబు నాయుడు మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని తమకు అనుమానంగా ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు కడలే డ్యాం వద్దకు వెళితే రైతులు ఎవరు రాలేదని తెలిపారు. వైసిపి వారు తాము వెళితే అడుగడుగునా రైతులొచ్చి సమస్యలు తెలిపారని చెప్పారు. 25 లక్షల రూపాయల కోట్లు పెట్టుబడులు వచ్చాయని 25 లక్షల ఉద్యోగాలు వచ్చాయని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పడం ఆశాస్పదం అన్నారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ యాక్ట్ పై కూటమి ప్రభుత్వ వారు అసత్య ప్రచారాలు చేశారని తెలిపారు. రైతుల భూములు లాక్కుంటారని ప్రచారాలు చేసే ప్రజలను పట్టించారని తెలిపారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకే నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు పార్టీ నిర్మాణ రచ్చబండ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరికీ గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ్ రెడ్డి

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), జనవరి 24, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆదిలక్ష్మి,చెంచులక్ష్మి అమ్మవార్లతో వేదపండితులువేదమంత్రోచ్ఛరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్,సిబ్బంది పులగల నరసింహా, వెంకటసుబ్బయ్య, హరీష్, పెంచల స్వామి, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.



**నేడు కోనలో రథసప్తమి వేడుకలు**

రథసప్తమి పర్వదిన వేడుకలను ఆదివారం పెంచలకోనలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి అభిషేకం అనంతరం స్వామి వారికి సూర్యప్రభ వాహనం, శేషవాహనం, సింహ వాహనం, బంగారు గరుడ సేవ, చక్ర స్నానం, బంగారు హనుమంత వాహనం, చంద్ర ప్రభ వాహన సేవ నిర్వహించనున్నట్లు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు.

## గిరిజనుల అభ్యున్నతి మాజీ సిఎం జగన్మోహాన్ రెడ్డితోనే సాధ్యం

### వైఎస్సార్సీ ఎస్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మునీంద్ర నాయక్

**పుంగనూరు జనవరి 24 ప్రభాతవార్త** రాష్ట్రంలో గిరిజనుల అభ్యున్నతి గురించి కృషి చేయడం ఒక వైఎస్ఆర్సిపి పార్టీకే సాధ్యమవుతుందని, త్వరలో అధికారంలోకి వచ్చే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గిరిజనులకు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి రాష్ట్ర గిరిజన విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్ అన్నారు. రాష్ట్ర పార్టీ ఎస్ టి విభాగం ప్రధాన కార్యదర్శిగా ఆయన నియామకం కావడం పట్ల శనివారం సుగాలిమిట్టలో ఎస్టి నాయకుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి తొలుత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి హయాంలోనే గిరిజనుల అభ్యున్నతి సాధ్యమైంది అన్నారు. ఆ తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కాలంలో గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలు, కార్పొరేషన్ ద్వారా అనేక వెసులుబాటు కల్పించారన్నారు. మరో రెండేళ్ల తర్వాత అధికారంలోకి రానున్న జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో గిరిజనులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు నూటికి నూరు శాతం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

# మాంసం, చేపల దుకాణాల కేటాయింపునకు ఇ-వేలం నిర్వహించడంపై హైకోర్టు అసహనం

## - విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ 6న ఇచ్చిన ఇ - వేలం నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేసిన కోర్టు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** మాంసం, చేపల దుకాణాల కేటాయింపునకు ఈవేలం నిర్వహించడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు పరిగణనలోకి తీసుకోకుండా, అధికారులు ఏసీ గదుల్లో కూర్చొని నిర్ణయాలు తీసుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేసింది. మాంసం, చేపల దుకాణాలు నిర్వహించే వారికి కంప్యూటర్ ఎలా పనిచేస్తుందో కూడా అవగాహన ఉండదని పేర్కొంది. వేలంలో పాల్గొనేందుకు పలు పత్రాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, అలాంటివారు ఈ వేలంలో ఎలా పాల్గొంటారని ప్రశ్నించింది. అలాగే ఈవేలం టెండర్‌ను తెలుగు పత్రికల్లో ఇంగ్లీష్‌లో ప్రచురించడంపైనా న్యాయస్థానం విస్మయం వ్యక్తం చేసింది. చిరువ్యాపారాల విషయంలో సాంప్రదాయ టెండర్ విధానాన్ని అనుసరిస్తే, మరింత మంది వేలంలో పాల్గొనేందుకు వెసులుబాటు ఉంటుందని వ్యాఖ్యానించింది. విజయవాడలోని మహంతి మార్కెట్‌లో మాంసం, చేపల దుకాణాల కేటాయింపు కోసం అధికారులు ఈవేలం నోటిఫికేషన్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ శంకరరావు అనే చేపల వ్యాపారి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ-వేలం గురించి ప్రచారం నిర్వహించలేదన్నారు. తెలుగు పత్రికల్లో సైతం ఆంగ్లంలో ప్రకటన ఇచ్చారని వివరించారు. మహంతి మార్కెట్‌లో మాంసం, చేపల దుకాణాల కేటాయింపు కోసం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఈ నెల 6న ఇచ్చిన ఈ-వేలం నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేసింది. తాము తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించింది.

తదుపరి విచారణను మార్చి 3కి వాయిదా వేస్తూ న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఉత్తర్వులు ఇచ్చారు. విజయవాడ కార్పొరేషన్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.... ఈవేలంపై షాపు యజమానులకు అవగాహన కల్పించామన్నారు.

### రూ. కోటితో అబ్దుల్ కలాం పార్క్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు

**పాలకొల్లు జనవరి 24 ప్రభాతవార్త** పేదలు, మహిళల సొంత ఇంటి కల నెరవేర్చేలా టిడ్కో గృహాలను 100శాతం గత టిడిపి ప్రభుత్వం నిర్మిస్తే వైసిపి ప్రభుత్వంలో ఆ గృహాలను బ్యాంకులో తాకట్టు పెట్టి లబ్ధిదారుల నెత్తిన అప్పుల భారమును జగన్ మోపాడని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో శనివారం ఆయన కూటమి నాయకులతో కలిసి రూ కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా పనులు వద్ద సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. అబ్దుల్ కలాం పార్క్ వద్ద రూకోటితో ప్రహరీ గోడ, ఇతర అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ విధ్వంస పాలన నుంచి నేడు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని అందుకు పాలకొల్లులో కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులే నిదర్శనం అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పూర్తయిన గృహాలకు వైసీపీ రంగులు వేసుకొని బ్యాంకులో తాకట్టు పెట్టుకుంది అన్నారు. వైసీపీ ఐదేళ్లల్లో కనీసం రూపాయలు ఖర్చు గానీ, సిమెంట్ బస్తా పని గానీ నోచుకోలేదన్నారు.



# మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్

## - రూ. 8.50లక్షలు విలువ చేసే 17 వాహనాలు స్వాధీనం

**నెల్లూరు క్రైమ్, జనవరి 24, ప్రభాతవార్త :** నెల్లూరుతో పాటు చుట్టుపక్కల పట్టణాల్లోని లోని పలు ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్ళను చోరీ చేసే దొంగను వేదాయపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శనివారం వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెల్లూరు ఏఎస్పి దీక్ష వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు తిరుపతి జిల్లా పెల్లకూరు మండలం సిర్సనంబేడు గ్రామానికి చెందిన కల్లూరు శ్రావణ్ కుమార్ చెడు వ్యసనాలకు బానిసై నగదు కోసం దొంగతనమే అలవాటుగా చేసుకున్నాడు. పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేయడం ప్రారంభించాడు. నెల్లూరు నగరంలో ఇటీవల కాలంలో తరచూ జరుగుతున్న మోటారు సైకిళ్ళ చోరీలను నియంత్రించే క్రమంలో జిల్లా ఎస్పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, నగర ఏఎస్పి దీక్ష పర్యవేక్షణలో వేదాయపాలెం సీఐ కె శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి నిందితుని కోసం గాలించారు. ఈ క్రమంలో శనివారం ముద్దా యిని అరెస్ట్ చేసి, సుమారు రూ.8, 50,000ల విలువ గల 17 మోటార్ సైకిళ్లను స్వాదీనం చేసుకున్నారు.

వేదాయ పాలెం, చిన్న బజార్, సంతపేట, దర్గామిట్ట, బాలాజి నగర్, నాయుడుపేట, తడ పోలీస్ స్టేషన్ల పరిధిలో ముద్దాయి ఈ వాహనాలను చోరీ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

## కూటమి పాలనలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థ!

### వైసీపీ నేత మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కొత్తవలస

**(విజయనగరం జిల్లా) : జనవరి 24,ప్రభాతవార్త) :** కూటమి పాలనలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయని, విజయనగరం జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యేనే ధర్నా చేయాల్సిన పరిస్థితి రావడం సిగ్గుచేటని విజయనగరం జిల్లా వైసీపీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ( చిన్న శ్రీను) ఆక్షేపించారు. రాష్టంలో అసలు పాలన జరుగుతోందా అని, రెవిన్యూ వ్యవస్థ నిద్రావస్థలో ఉందా అని ఆయన ప్రశ్నించారు. శనివారం ఆయన కొత్తవలసలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ తీరుపై విమర్శల వర్షం కురిపించారు. కూటమి ప్రభుత్వ పాలనలో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. భూ సమస్య పై సాక్షాత్తు టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి ధర్నాకి దిగడాన్ని ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. కూటమి నాయకులు వర్గాలుగా విడిపోయి విలువైన భూములు దోచేస్తున్నారని ఆరోపించారు.

## పరిటాల రవి 21వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి జనసంద్రంగా మారిన వెంకటాపురం

### ఘాట్ వద్ద నివాళులర్పించిన పరిటాల సునీత, శ్రీరామ్, ఇతర కుటుంబ సభ్యులు



రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమం దృశ్యాలు

**అనంతపురం, జనవరి 24, (ప్రభాతవార్త బ్యూరో)** శ్రీ సత్య సాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం వెంకటాపురం గ్రామం శనివారం జన సముద్రంగా మారింది. దివంగత నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి పురస్కరించుకొని వెంకటాపురం గ్రామానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రాంతాల నుంచి, కర్ణాటక సరిహద్దు ప్రాంతాల నుంచి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి పరిటాల రవీంద్ర పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారూ. రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న పరిటాల రవీంద్ర కు అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు వెంకటాపురంలోని పరిటాల రవీంద్ర ఘాటు వద్ద ఘన నివాళి అర్పించారు. రామగిరి మండలం వెంకటాపురంలో మాజీ మంత్రి టిడిపి నాయకుడు పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి పురస్కరించుకొని ముందుగా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సునీత శ్రీరామ్ పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, ఇతర కుటుంబ సభ్యులతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, అనంతపురం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి జిల్లా నేతలు ఆలం నరసానాయుడు, రామలింగా రెడ్డి, గడ్డం సుబ్రహ్మణ్యం, బాంబే డయింగ్ నాగన్న , ఎల్ నారాయణ చౌదరి, రామ్మోహన్ చౌదరి,ఇతర ముఖ్య నాయకులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జ్ శ్రీరామ్ మాట్లాడుతూ రాజకీయాల్లో తనకంటూ ఒక చరిత్ర సృష్టించిన మాజీ మంత్రి పరిటాల రవీంద్ర చనిపోయి 21సంవత్సరాలు గడుస్తున్నా.. అభిమానుల గుండెల్లో నేటికీ ఆయన చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఆయన అభిమానులు ఎక్కడ ఉన్నా ఈరోజు నివాళులర్పించడం చూస్తుంటే మాకు తెలియని ఎన్నో విషయాలు ఆయన సహచరులు, ఆరోజు ప్రత్యక్షంగా చూసినవారు నేటికీ చెబుతుంటారన్నారు. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చి... ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఈ ప్రాంతానికి ఎన్నో సేవలు అందించారన్నారు. పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించాలన్నది ఆయన చిరకాల స్వప్నమని.. అయితే ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో వీలు కాలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిటాల రవీంద్ర కాలువ పేరుతో ఈ ప్రాజెక్టును ప్రారంభించినా ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని పూర్తిగా పక్కన పెట్టిందన్నారు. మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు మరోసారి నిధులు కేటాయించారని.. రేపటి రోజు ఆ పనులు ప్రారంభమవుతాయని వారు తెలిపారు. పరిటాల రవి ఆశయ సాధన కోసం ఊపిరి ఉన్నంతవరకు తాము కృషి చేస్తామన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇరువురు అరెస్ట్ 171.2కేజిల గంజాయి స్వాధీనం



పట్టుబడిన గంజాయిని మీడియాకు చూపిస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

**గన్నవరం(కృష్ణా), జనవరి 24, ప్రభాతవార్త :** నిషేధిత గంజాయిని తరలిస్తున్న ఇరువురు వ్యక్తులను కృష్ణాజిల్లా ఆత్కూరు పోలీసులు పట్టుకుని వారి వద్దనుండి 171.2 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను శనివారం కృష్ణా జిల్లాకేంద్రమైన మచిలీపట్నంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు మీడియాకు వివరించారు. ఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కృష్ణాజిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు నిరంతరాయంగా వాహనాల తనిఖీలు చేస్తున్నారు. ఇందులో భాగంగా హనుమాన్‌జంక్షన్ సిఐ ఎల్.రమేష్, ఆత్కూరు ఎస్ఐలకు అందిన ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం రాత్రి జాతీయరహదారిపై గన్నవరం మండలం చిన్నఆవుటపల్లి వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. పోలీసులను గమనించిన గంజాయి స్మగ్లర్లు తమ ఐచర్ వాహనాన్ని పక్కకి తిప్పి వేరేరోడ్డులో పారిపోతుండగా గమనించిన ఎస్ఐ సిబ్బంది సహాయంతో వ్యాన్‌ను వెంబడించి గంగానమ్మగుడి వద్ద వ్యాన్‌ను అడ్డగించి వ్యాన్‌లోని ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 171.2 కేజిల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు వినియోగిస్తున్న రెండు సెల్‌ఫోన్‌లు, వాహనాన్ని సీజ్‌చేసి ఆత్కూరు స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన ఇద్దర్ని విశాఖపట్నం గాజువాకకు చెందిన హను మంతు దుర్గాప్రసాద్(38), కర్నాటకరాష్ట్రం కోలార్‌కు చెందిన సయ్యద్ ముబారక్(36)గా గుర్తించారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా అనకాపల్లికి చెందిన ఒవ్యక్తి వ్యాన్‌తోసహా గంజాయిని నిందితులకు ఇచ్చి కర్నాటకలో ఓవ్యక్తికి అప్పగించాలని చెప్పినట్లు విచారణలో వెల్లడయ్యిందని ఎస్పీ తెలిపారు. గంజాయి రవాణా వినియోగంపై సమాచారాన్ని తెలియచేయాలని ఈసందర్భంగా ఎస్పీ కోరారు. యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈసందర్భంగా హనుమాన్‌జంక్షన్ సిఐ, ఆత్కూరు ఎస్ఐ, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి.నాయుడు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ బి.సత్యన్నారాయణ, గన్నవరం డిఎస్పీ చలసాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1వ తేదీన అపరిష్కృత సమస్యలపై విఆర్ఓల అత్యవసర సమావేశం

### - సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తప్పదని హెచ్చరిక

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :** గ్రామ రెవెన్యూ అధికారులు బయోమెట్రిక్ అటెండెన్స్ 20 రోజుల నుండి వేయడం లేదంటూ జిఎస్‌డబ్ల్యూఎస్ డైరెక్టర్ మెమోలు ఇవ్వడాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు తీవ్రంగా ఖండించారు. గత నెలలో జరిగిన కలెక్టర్ల సదస్సులో బయోమెట్రిక్ అటెండెన్స్ విషయంపై చర్చ జరిగినప్పుడు రెవిన్యూ అధికారులు ఏపీఎఫ్ఆర్ఎస్‌లో బయోమెట్రిక్ వేస్తున్నారని స్వయంగా ఒక జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో అక్కడే ఉన్న జిఎస్డబ్ల్యూఎస్ సెక్రటరీ కాటంనేని భాస్కర్ గారు కూడా ఏపీఎఫ్ఆర్ఎస్‌ను కూడా పరిగణలో తీసుకుంటున్నామని చెప్పడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆమోదించారని గుర్తు చేశారు. విఆర్‌వోలు ఏపీఎఫ్ఆర్ఎస్‌లో బయోమెట్రిక్ వేస్తున్నారని కానీ అధికారులు దానిని పరిశీలించలేదన్నారు. ప్రస్తుతం విఆర్‌ఓలు, అనేక విధులు రాత్రులు, పగలు, టైమ్‌తో సంబంధం లేకుండా రెవెన్యూ విధులుతో ఇబ్బంది పడుతూ ఉంటే మరోపక్క జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు సర్వేలు చేయాలని విఆర్‌ఓలు పై జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు ఒత్తిడి చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. తమ ఇబ్బందులను, రెవెన్యూ మంత్రి, రెవెన్యూ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి న్యాయం జరగకపోవడంతో ఈనెల 12వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు వర్కు టూ రూల్ పాటించాలని నిర్ణయం తీసుకున్నామని అయినా ఇంకా మెమోలు షోకాజ్ నోటీసులతో జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు మా గ్రామ రెవిన్యూ అధికారులను ఇబ్బందులు పెడుతున్నందున వీఆర్ఏ, విఆర్ఓ, సర్వేర్లు, రెవిన్యూ ఉద్యోగులు అందరూ కలిపి రెవిన్యూ జేఏసీ ఏర్పాటు చేసి జేఏసి ఫిబ్రవరి 1వ తేదీన విజయవాడ గాంధీనగర్ ఫిల్మ్ చాంబర్లో రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యచరణ పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని భూపతిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు తెలిపారు.

## దుర్గమ్మ ఆలయంలో ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవం



శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం

**ఇంద్రకీలాద్రి, జనవరి 23, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం మాఘ శుద్ధ షష్ఠి సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్, పాలక మండలి పాల్గొన్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. విజయవాడ శ్రీ దాసాంజనేయస్వామి శ్రీ కోదండ రామస్వామివార్ల దేవస్థానంలో వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఈ కల్యాణోత్సవంలో అర్చకస్వాములు రాఘవ గోపీకృష్ణమాచార్యులు, అగ్నిహోత్రం నారాయణ, దండిబొట్ల వెంకట రమణ లు వేదమంత్ర పఠనం చేస్తుండగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవంలో భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ వేడుకలో పాల్గొన్నారు. శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు తలంబ్రాలు సమర్పించారు. అర్చకులు శ్రీ స్వామి అమ్మవార్లకు ధూప, దీప, నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ ఉత్సవంలో పివిడి ప్రసాద్ దంపతులు, సాగర్, లక్‌పతి, కరుణ, సాగర్ తదితరులు భక్తులకు కావాల్సిన వసతులందించారు.

## భూముల విలువల పెంపుపై అభ్యంతరాలు తెలియచేయండి : జాయింట్ కలెక్టర్ జెసి ఇలక్కియా



అధికారులకు సూచనలిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా

**విజయవాడ (గన్నవరం), జనవరి 24, ప్రభాతవార్త :** భూముల మార్కెట్ విలువల పెంపు మార్గదర్శకాలపై ప్రజలు తమ అభ్యంతరాలను ఈనెల 29వతేదీలోపు సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందచేయాలని ఎన్‌టిఆర్‌జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా సూచించారు. ఈమేరకు శనివారం విజయవాడలోని జేసి కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత మార్కెట్ విలువ మార్గదర్శక విలువలను 25వతేదీ నుండి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నోటీస్ బోర్డుల్లోనూ, శాఖ అధికారిక వెబ్‌సైట్‌లోనూ ప్రజల పరిశీలనార్థం ఉంచుతున్నట్లు తెలిపారు. వీటిపై ప్రజలు తమ అభ్యంతరాలు, సూచనలను ఈనెల 29లోగా తెలియచేయాలని కోరారు. ఈనెల 30వతేదీ నిర్వహించే సమావేశంలో ప్రజల అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. 31వతేదీ మార్కెట్ విలువల మార్గదర్శక విలువలకు తుది ఆమోదం ఇవ్వబడుతుందన్నారు. తుది ఆమోదం పొందిన మార్గదర్శక విలువలు ఫిబ్రవరి 1వతేదీ నుండి అమలులోకి వస్తాయని జేసి వివరించారు. భూముల యజమానులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభ్యంతరాలు, సూచనలు గడువు తేదీలోగా సమర్పించాలని కోరారు.

## న్యూఢిల్లీలో గణతంత్ర దినోత్సవ 2026 వేడుకల్లో పాల్గొనేందుకు ఏపిఎస్‌డిఎంఎ అధికారుల ఎంపిక

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ)లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారి,ఆపద మిత్ర వాలంటీర్లలో ఒకరు న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌ను వీక్షి ంచడానికి ఎంపికయ్యారు. విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. విపత్తు ప్రమాదాల తగ్గింపు, సమాజ ఆధారిత సన్నద్ధత, విపత్తులు ఎదుర్కొనే సామర్థ్యాల నిర్మాణంలో మరియు ఆపద మిత్ర కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా, ఏపీఎస్‌డీఎంఏ కెపాసిటీ బిల్డింగ్ ఆఫీసర్ (సీబీఓ) రామాయణపు తనూజ, విశాఖపట్నం జిల్లాకు చెందిన ఆపద మిత్ర వాలంటీర్ పిట్టా స్వాతి ఈ గౌరవానికి ఎంపికయ్యారన్నారు. దేశ ప్రథమ పౌరురాలు, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రత్యేక అతిథులతో నిర్వహించే సమావేశాల్లో వీరు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ఢిల్లీ చేరుకున్న వీరు శనివారం జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (విడీలీతి) మెంబెర్ డాక్టర్ దినేష్ కుమార్ అస్వాల్, ఎన్డీఆర్ఎఫ్, డిఐజి డాక్టర్ హరి ఓం గాంధీతో ఇంటరాక్షన్ సమావేశంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్‌డీఎంఏ కెపాసిటీ బిల్డింగ్ ఆఫీసర్ తనూజ మాట్లాడుతూ ఈ ఎంపిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమాజ ఆధారిత విపత్తు ప్రతిస్పందన వ్యవస్థలను నిర్మించడంలో ఏపీఎస్‌డీఎంఏ చేస్తున్న దీర్ఘకాలిక ప్రయత్నాలకు ఇది బలమైన గుర్తింపన్నారు. ఆపదమిత్ర కార్యక్రమం, ముఖ్యంగా రాష్ట్రంలోని తుపాను ప్రభావిత తీర ప్రాంతాలలో క్షేత్రస్థాయి వరకు సన్నద్ధతను, వేగవంతమైన ప్రతిస్పందన సామర్థ్యాన్ని గణనీయంగా పెంచిందని ఆమె తెలిపారు. ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశవ్యాప్తంగా సుమారు 10,000 మంది ప్రత్యేక అతిథులతో పాటు తమకు ఆహ్వానం అందడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళా ఉద్యోగులకు ఈ గుర్తింపు మరింత గొప్ప స్ఫూర్తినిస్తుందన్నారు. దేశ రాజధానిలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షి ంచే అరుదైన అవకాశం రావడం పట్ల ఆనందం వ్యక్తపరిచారు. విశాఖపట్నం నుండి ఆపద మిత్ర వాలంటీర్ అయిన శ్రీమతి పిట్టా స్వాతి తన కృతజ్ఞతను తెలియజేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం గొప్ప గౌరవమని అన్నారు. ఈ గుర్తింపు ఆపద మిత్ర వాలంటీర్లను విపత్తులు, అత్యవసర పరిస్థితులలో ఎక్కువ అంకితభావంతో కమ్యూనిటీల్లో సేవ చేయడానికి మరింత ప్రేరేపిస్తుందని తెలిపింది.

జాతీయ స్థాయిలో మొత్తం 36 మంది నోడల్ అధికారులు, 150 మంది ఆపద మిత్ర వాలంటీర్లు న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంపికయ్యారు.

ఎంపికైన విపత్తుల సంస్థ ప్రతినిధులను తిశిళీ దీలీతి మేనేజింగ్

డైరెక్టర్ ప్రఖర్ జైన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట

## పొగాకు వేలం కొనుగోళ్లలో ఐటిఎ సభ్యులు పాల్గొనటం లేదు

### - పొగాకు బోర్డు ఇడికి అసోసియేషన్ కార్యదర్శి లేఖ

**గుంటూరు, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రాసెస్ చేయని పొగాకుపై కేంద్ర ఎక్సైజ్ సుంకం, జీఎస్టీ విధించడంపై స్పష్టత లేకపోవడం వల్ల 24వ తేదీ నుండి పొగాకు వేలం కొనుగోళ్లలో పాల్గొనడాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం గురించి ఇండియన్ టుబాకో అసోసియేషన్ సెక్రటరీ వైఎ చౌదరి.. టుబాకో బోర్డు, ఇడి,గుంటూరును కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నారు.

ప్రాసెస్ చేయని పొగాకుపై ఇటీవల 18శాతం కేంద్రం ఎక్సైజ్ సుంకం మరియు 28శాతం నుండి 40శాతం వరకు జీఎస్టీ విధించడం వల్ల పొగాకు పరిశ్రమ ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆందోళనలను మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నామని పేర్కొన్నారు. తెలిసినట్లుగా, ప్రాసెస్ చేయని పొగాకుపై ప్రతిపాదిత మొత్తం పన్ను భారం చాలా ఎక్కువగా ఉందన్నారు. ఈ ఆకస్మిక పన్ను విధింపు వాణిజ్యం మరియు పరిశ్రమకు తీవ్రమైన అనిశ్చితిని మరియు ఆర్థిక ఒత్తిడిని సృష్టించిందని తెలిపారు. దీనివల్ల కొనుగోలుదారులు ఖర్చులను కచ్చితంగా అంచనా వేయడం మరియు వేలం ప్రక్రియలో అర్థవంతంగా పాల్గొనడం అసాధ్యంగా మారిందన్నారు. పైన పేర్కొన్న పన్నుల వర్తింపు, మూల్యాంకనం మరియు సమ్మతి యంత్రాంగానికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు లేనందున, ఇండియన్ టుబాకో అసోసియేషన్ సభ్యులు పొగాకు వేలం కొనుగోళ్లలో పాల్గొనలేకపోతున్నారని వెల్లడించారు.

ఇందుకు కారణం ప్రతిపాదిత పన్ను చర్యలు అమల్లోకి రాకముందే, జనవరి 31వ తేదీ లోపు లేదా అంతకు ముందు వేలంలో కొనుగోలు చేసిన పొగాకును తరలించాల్సి ఉంటుందన్నారు. పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, స్పష్టత లభించి, సమస్య పరిష్కారమయ్యే వరకు, ఇండియన్ టుబాకో అసోసియేషన్ సభ్యులు 24వ తేదీ నుండి పొగాకు వేలం కొనుగోళ్లలో పాల్గొనబోవటం లేదని తెలియజేస్తున్నామన్నారు.

పొగాకు సాగుదారులు, వ్యాపారులు, ఎగుమతిదారులు మరియు మొత్తం పొగాకు శ్రేణులపై తీవ్ర ప్రతికూల ప్రభావాలను పరిగణనలోకి తీసుకుని, ప్రాసెస్ చేయని పొగాకుపై ప్రతిపాదిత పన్నులను తొలగించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ, అసోసియేషన్ ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి మరియు వాణిజ్య మంత్రికి ఈ విషయాన్ని విన్నవించిందని తెలిపారు. ఈలోగా, మా ఇబ్బందులను దయచేసి పరిగణనలోకి తీసుకుని,

ఈ క్లిష్ట సమయంలో వాణిజ్యం మరియు పరిశ్రమకు సహకరించాలని పొగాకు బోర్డును గౌరవపూర్వకంగా అభ్యర్థిస్తున్నామన్నారు.

ఈ మేరకు ది ఇండియన్ టుబాకో బోర్డు కార్యదర్శి వై.ఎ. చౌదరి వినతిపత్రంలో పేర్కొన్నారు.

## రూ.3లక్షలు లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన డీఆర్వో

**ఒంగోలు, ప్రభాతవార్త** క్యాటరింగ్ బిల్లుల చెక్కు ఇచ్చేందుకు రూ.3లక్షలు లంచం తీసుకుంటూ పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లోనే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి వరకు ఒంగోలు నగరంలోని రామ్ నగర్‌లో ఆయన నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యుల అక్కడ ఏమి లభించిందనేది ఏసీబీ అధికారులు చెప్పేందుకు నిరాకరించారు. గతంలో ఒంగోలు ఎమ్మార్వోగా, ఆర్డీవోగా మురళి పని చేశారు. ఆయన నివాసం ఉండేది కూడా ఒంగోలులోనే. అందువల్ల ఏసీబీ అధికారులు ఒంగోలులో నివాసముంటున్న ఆయన ఇంటిపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటకు చెందిన కరీముల్లా సాగరమాత క్యాటరింగ్ సర్వీసు నడుపుతున్నారు. 2023లో మాచర్లలో జరిగిన వరికపూడిసెల ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల శంకుస్థాపనకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారీ సభ ఏర్పాటు చేశారు. దీనికి హాజరైన ప్రజలకు 41,500లు భోజనం ప్యాకెట్లు సాగరమాత క్యాటరింగ్ తరుపున సరఫరా చేశారు. అందుకు బిల్లులు రూ.36లక్షలు అయ్యాయి. ఇందులో రూ.10లక్షలు ముందుగా చెల్లింపు జరిగిపోయాయి. మిగిలిన బిల్లు రూ.26లక్షలకు చెక్కు ఇచ్చేందుకు రూ.3లక్షలు లంచం డీఆర్వో డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు కరీముల్లా ఏసీబీని ఆశ్రయించగా ఏసీబీ అదనపు ఎస్పీ మహేందర్, సీఐ మన్మధరావు, సురేష్, నాగరాజు, సుబ్బారావు, ఎస్సైలు సుబ్బయ్య, ఊరుకుంద, జయభరత్‌రెడ్డి దాడులు చేశారు. ఆ సమయంలో డీఆర్వో నగదు లెక్కపెట్టి పాలిథిన్ కవర్లో తన ఛాంబర్లో దాచిపెట్టడంతో స్వాధీనం చేసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లు మంజూరు చేయాలని డీఆర్వో మురళిని ఎన్ని సార్లు తిరిగి కోరిన మంజూరు చేయలేదు. బిల్లు మంజూరు కోసం రూ.3లక్షలు డిమాండ్ చేశారు. అయితే సదరు అధికారికి లంచం ఇవ్వడం ఇష్టం లేని కరిముల్లా ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. లంచం వ్యవహారంపై ఫిర్యాదు చేశాడు. దీంతో పక్కా పథకం ప్రకారం డీఆర్వో రూ.3లక్షలు లంచంగా తీసుకుంటున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు డీఆర్వో మురళిని అదుపులోకి తీసుకున్నారు. డీఆర్వో మురళిని ఏసీబీ కోర్టులో హాజరు పరిచేందుకు విజయవాడకు తీసుకొని వెళ్లారు. ఏసీబీ కోర్టులో డీఆర్వో మురళిని హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు సమాచారం. ఇటీవల కాలంలో డీఆర్వో స్థాయి అధికారి ఏసీబీకి పట్టుబడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

## నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల దుశ్చర్య

### అబ్కారీ సిబ్బందిని కారుతో ఢీకొట్టిన వైనం

### మహిళా కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు

### ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు




నిజామాబాద్‌లో అబ్కారీ సిబ్బందిని స్మగ్లర్లు ఢీకొట్టిన కారు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** గంజాయి స్మగ్లర్లు బరితెగించారు. నిజామాబాద్ జిల్లాలో రహదారిపై తనిఖీ చేస్తున్న అబ్కారీ సిబ్బందిని కారుతో ఢీకొని పారిపోయేందుకు యత్నించిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఈ ఘటనలో ఓ మహిళా కానిస్టేబుల్ గాయపడగా ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ఘటనలో పారిపోతున్న స్మగ్లర్లను అబ్కారీ సిబ్బంది వెంటాడగా కారుతోపాటు ఇద్దరు రెండున్నర కిలోల గంజాయితో దొరికిపోగా మరో ఇద్దరు పారిపోయారు. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్‌లోని మాధవనగర్ ప్రాంతంలో గంజాయి రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు పట్టణ అబ్కారీ పోలీసు స్టేషన్ ఎస్ఐ సహా ఇతర సిబ్బంది వాహనంలో రహదారిపై వాహనాలను ఆపి తనిఖీలు చేస్తుండగా ఒక కారు వేగంగా వచ్చింది. ఈ కారును ఆపేందుకు అబ్కారీ సిబ్బంది ప్రయత్నించగా డ్రైవర్ ఒక్కసారిగా వేగం పెంచి అబ్కారీ సిబ్బందిని ఢీకొట్టాడు. ఈ ఘటనలో అబ్కారీ మహిళా కానిస్టేబుల్ సౌమ్య (23) తీవ్రంగా గాయపడగా మిగతా సిబ్బంది తృటిలో తప్పించుకున్నారు. దీంతో అప్రమత్తమైన అబ్కారీ సిబ్బంది గంజాయి స్మగ్లర్ల కారును వెంటాడగా ఆ కారు కొద్ది దూరం వెళ్లి ఒక చెట్టును ఢీకొని ఆగిపోయింది. కారులో నుంచి ఇద్దరు స్మగ్లర్లు పారిపోగా మరో ఇద్దరు పట్టుబడ్డారు. పట్టుబడ్డ వారిని సోఫియుద్దీన్ (19), సొహైల్ (27)గా గుర్తించారు. పారి పోయిన వారిని రాహిల్, మతిన్‌గా గుర్తించారు. వీరంతా నిర్మల్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు.

కాగా పట్టుబడ్డ స్మగ్లర్ల నుంచి రెండున్నర కిలోల గంజాయిని జప్తు చేశారు. ఈ ఘటనపై నిజామాబాద్ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. స్మగ్లర్ల కారు ఢీ కొనడం వల్ల తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్ సౌమ్య పరిస్థితి తీవ్రంగా ఉందని వైద్యులు తెలిపారు. మరోవైపు అబ్కారీ సిబ్బంది శనివారం ఉదయం జిల్లా అబ్కారీ అధికారి కార్యాలయం వద్ద ధర్నా చేబట్టారు. గంజాయి సహా ఇతర డ్రగ్స్ స్మగ్లర్ల కోసం తనిఖీలు చేబట్టే సమయంలో తమను ఒంటరిగా పంపకుండా ఆయుధాలతో వున్న పోలీసులను తోడుగా పంపాలని వారు కోరారు. నిరాయుధులైన అబ్కారీ సిబ్బందిపై స్మగ్లర్ల దాడులు ఇటీవల కాలంలో పెరిగాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

## మహిళా ప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబి తొలి ఓటమి

### ఏడు వికెట్ల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ విజయం




ఈమ్యాచ్‌లో గత మ్యాచ్‌లో జరిగిన పరాభవానికి ఢిల్లీ బౌలర్లు చెక్‌పెట్టారు. చెన్లెప హెన్రీ 22 పరుగులకు రెండు వికెట్లు, మారినే కాప్ 17 పరుగులకు రెండు వికెట్లు తీసి తమ పంజా విసిరారు.

**వదోదర, జనవరి 24:** మహిళల ప్రీమియర్‌లీగ్‌లో భాగంగా శనివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళా జట్టుకు తొలి ఓటమి ఎదురయింది. ఢిల్లీకేపిటల్స్‌లో జరిగిన మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో ఆర్సీబీ ఓటమి చవిచూసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ 20 ఓవర్లలో 109 పరుగులుచేసింది. తదనంతరం లక్ష్య ఛేదనలో 110 పరుగుల మైలురాయిని ఢిల్లీకేపిటల్స్ సాధించేంతవరకూ చెలరేగి ఆడింది. మూడు వికెట్ల నష్టంతో 111 పరుగులు సాధించి విజయం సొంతంచేసుకుంది. నిర్ణీత ఓవర్లలో 26 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. లార్వా వాల్వార్డ్ 42 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 24, కాప్ 19, షెఫాలివర్మ 16, లిజెల్లీ ఆరు పరుగులుచేసారు. బెంగళూరు బౌలర్లలో సయాలీ రెండు వికెట్లు రాధాయాదవ్ ఒక వికెట్‌తీసారు. ఈ సీజన్‌లో ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు చేరిన ఆర్సీబీకి ఇది తొలి ఓటమి కావడం గమనార్హం. కాగా



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన వ్యవసాయ శాఖ రిటైర్డ్ అధికారుల సంఘం రాష్ట్రస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ప్రణాళిక సంఘం వైస్‌ఛైర్మన్ చిన్నారెడ్డి

# పంటల ధర నిర్ణయాధికారం రైతులకు ఉండాలి

### మార్కెట్‌లో మోసాల నియంత్రణ బాధ్యత ప్రభుత్వానిదే

### ఖర్చులు తగ్గించి అధిక ఉత్పత్తి సాధించాలి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌ఛైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త :** పంట ధరల నిర్ణయ అధికారం రైతులకు ఉండాలని, మార్కెట్‌లో మోసాల నియంత్రణ బాధ్యత ప్రభుత్వాలదేనని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌ఛైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి పేర్కొన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన వ్యవసాయ శాఖ రిటైర్డ్ అధికారుల సంఘం రాష్ట్రస్థాయి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ఇతోధికంగా ప్రభుత్వం చేయూతను అందించాలన్నారు.దళారులు, వ్యాపారుల పాత్ర తగ్గాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో 68.లక్షల మంది రైతులు, 75.లక్షల కమతాలు ఉన్నాయని, ఖరీఫ్ సీజన్‌కు నెల రోజులు వ్యవసాయ శాఖ అధికారులు విధిగా భూసార పరీక్షలు చేసి రైతులకు సూచనలు చేయాలన్నారు. ఎరువులు, క్రిమి సంహారక మందులు తగ్గించాలని, మార్కెటింగ్ ముఖ్యమని, వ్యాపారులు పంట ధర తగ్గిస్తే పోలీస్ కేసులు పెట్టాలని చిన్నారెడ్డి తెలిపారు. వ్యవసాయ, రైతు కమీషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ విశ్రాంత అధికారులు తమ సూచనలు సలహాలు ప్రభుత్వానికి తెలపాలని, రాష్ట్రంలో పంట మార్పిడి అవసరమని, సాంప్రదాయ వ్యవసాయం చేయాలన్నారు. సదస్సులో వ్యవసాయ అధికారుల సంఘం ఛైర్మన్ బొమిరెడ్డి కృపాకర్‌రెడ్డి, రిటైర్డ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి, రైతు కమీషన్ సభ్యులు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న టిజి సెట్ దరఖాస్తు గడువు

### ఫిబ్రవరి 22న ప్రవేశపరీక్ష

### 637 స్కూళ్లలో 51,408 సీట్లు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే టిజి కామన్ ఎంట్రన్స్ టెస్ట్(టిజి సెట్)-2026 దరఖాస్తు గడువు నేటి(ఆదివారం)తో ముగియనుంది. ఇప్పటి వరకు సుమారు 1.45 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. గత యేడాది కంటే ఈ సంవత్సరం ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. గత యేడాది దరఖాస్తు గడువు ముగిసే నాటికి 96వేల దరఖాస్తులు రాగా ఈ యేడాది ఇప్పటికే 1.45 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గత యేడాది కంటే సుమారు 49వేల దరఖాస్తులు అధికంగా వచ్చినట్టు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు దరఖాస్తు గడువు ఈ నెల 21 నుంచి నేటి(ఆదివారం) వరకు పొడిగించారు. వచ్చే నెల 22న ప్రవేశపరీక్షను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ సంక్షేమ గురుకులాల్లో 2026-27 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలతోపాటు 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లభర్తీకి కోసం టిజిసెట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మే నెలాఖరు నాటికి ప్రవేశాల ప్రక్రియను పూర్తిచేయాలని లక్ష్యంగా ఎస్సీ గురుకులం అధికారులు ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకుల సొసైటీల పరిధిలో 637 పాఠశాలల్లో 5వ తరగతిలో 51,408 సీట్లు అందుబాటులో ఉన్నా యి. అవికాకుండా 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ ఖాళీలు అందు బాటులో ఉన్నాయి. టిజిసెట్ నోటిఫికేషన్‌లో భాగంగా గత యేడాది డిసెం బరు 11 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఫిబ్రవరి 22న అన్ని జిల్లాల్లో ప్రవేశపరీక్షను నిర్వహించనున్నారు.ఉదయం 5వ తరగతిలో ప్రవేశాలకు పరీ క్షను నిర్వహించనుండగా.. మధ్యాహ్నం 6 నుంచి 9వ తరగతి వరకు మిగిలి పోయిన సీట్లలో అడ్మిషన్ల కోసం ప్రవేశపరీక్షను

# వార్నింగ్‌లకు భయపడను.. ఆధారాలతో సమాధానమిస్తా

### వ్యక్తిగత దూషణలు చేయను.. చిల్లర భాష వాడను

### ఇది రేవంత్ ప్రతీకార చర్యే: బిఆర్ఎస్ నేత ప్రవీణ్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జనవరి24:** తెలంగాణభవన్‌లో పత్రికా సమావేశంలో ఖండించిన 12 గంటల లోపే రాత్రి 12 గంటలకు ఇంటికి వచ్చి సిట్ పోలీసులు నోటీసులు ఇచ్చి రెండు రోజుల్లో ఆధారాలతో సహా రిప్లై ఇవ్వకపోతే సివిల్, క్రిమినల్ చర్యలకు సిద్ధం కావాలని వార్నింగ్ ఇచ్చారని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, దౌర్జన్యాలపై గొంతెత్తడం నా హక్కు అని, పోలీసుల వార్నింగ్ లకు బయపడేది లేదని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ కూడా వ్యక్తిగత దూషణలు , చిల్లర భాషను వాడనని, అదేవిధంగా వాస్తవాలు దాచనని తెలిపారు. దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం కూడా ఆపనని వెల్లడించారు. రేవంత్ రెడ్డి ట్యాపింగ్ జరగడం మామూలే అని ఢిల్లీలో చెప్పినట్లుగా కూడా వార్తలున్నాయి. అలాంటప్పుడు సిట్ దర్యాప్తు ఎందుకు? అని ప్రశ్నించారు. సిట్ ఛీఫ్ సజ్జనార్‌పై ఆంధ్ర ప్రదేశ్‌లో నమోదైన కేసుల మీద మరో సిట్ వేయాలి అని డిమాండ్ చేసినట్లుగా నోటీసులో ఉందని, ఇది వాస్తవ విరుద్ధమని అన్నారు. ఓటుకు నోటు కేసులో లైవ్ కెమెరాలో నాటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిన తరువాత, ఆంధ్రప్రదేశ్ నాయకుల ఫోన్లు తెలంగాణ ప్రభుత్వం,ఇంటలిజెన్స్ అధికారులు ట్యాప్ చేశారని 2015 జూన్ నెలలో ఆంధ్రలో అనేక పోలీసు స్టేషన్లలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై కేసులు నమోదయ్యా యని పత్రికల్లో చాలా వార్తలొచ్చాయి. ఆ సమయంలో ఆంధ్రలో కూడా ఒక సిట్ కూడా ఏర్పాటు అయ్యింది.

నాడు తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగంలో అధికారిగా సీపీ సజ్జనార్ పనిచేశారు అన్న అవగాహన తనకుందని అన్నారు. ప్రస్తుత ట్యాపింగ్ వ్యవహారం పై వేసిన రెండో తెలంగాణ సిట్‌కు ఛీఫ్‌గా ఉండడం నైతికంగా కరెక్టు కాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా మరుగున పడిన విషయాలను ప్రజల ముందుకు తీసుకరావాల్సిన కనీస బాధ్యత తనపై ఉంద న్నారు. ఈ విషయం మీకు నచ్చకపోతే వివరణ ఇవ్వాలని సూచించారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పలు కుంభకోణాల (బొగ్గు కుంభకోణం తో సహా) మీద సిట్ వేయాలని డిమాండ్ చేశానని వివరించారు. తాను సజ్జనార్‌తో సహా ఏ అధికారి, ఏ రాజకీయ నాయకుడి వ్యక్తిత్వ హననానికి పాల్పడలేదని వెల్లడించారు. గత రెండేళ్లుగా కేటీఆర్, హరీష్ రావు, మరెందరో బీఆర్ఎస్ నాయకులపై రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనలో తీవ్రమైన వ్యక్తిత్వ హననానికి గురయ్యారని పేర్కొన్నారు. ఆ విషయంలో నిందితులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.ప్రభుత్వం చేస్తున్న ట్యాపింగ్ పై చేసిన ఫిర్యాదు చేస్తే పోలీసులు ఇంతవరకు రేవంత్ రెడ్డికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదని అన్నారు. కనీసం తనకు అక్నాలెడ్జ్మెంటు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే నోటీసుల మీద నోటీసులు రావడం, మీడియా లీకులు, జర్నలిస్టుల, సోషల్ మీడియా ఆక్టివిస్టుల విచ్చలవిడి అరెస్టులు దేనికి సంకేతమని నిలదీశారు. నాలుగు గోడల మధ్య జరగాల్సిన దర్యాప్తుపై గాంధీభవన్ లో కాంగ్రెస్ నాయకులు ప్రతిరోజూ లైవ్ కామెంటరీ ఇవ్వడం దేనికి సంకేతంమని ప్రశ్నించారు.

# వేగం పుంజుకున్న ఫోన్‌ట్యాపింగ్ కేసు విచారణ

### అసెంబ్లీ ఎన్నికల సమయం నాటి వాట్సాప్ కాల్స్‌పై సిట్ అధికారుల విశ్లేషణ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఊపందుకుంది. ఈ కేసులో ఇప్పటి వరకు నిందితులు, సాక్షుల విచారణ వరకే పరిమితమైన సిట్ అధికారులు తాజాగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ట్యాపింగ్ జరిగినట్లు భావిస్తున్న రాజకీయ నేతలు, ప్రముఖులు, జర్నలిస్టులు, జడ్జిలు, బ్యూరోక్రాట్ల వాట్సాప్ కాల్స్‌పై లోతుగా విశ్లేషణ చేబట్టారు. అప్పట్లో అసెంబ్లీ ఎన్నికలకు రెండు మూడు నెలల ముందు జరిగిన వాట్సాప్ కాల్స్‌పై దృష్టి సారించిన సిట్ అధికారులు ఎవరు ఎవరితో మాట్లాడారు? ఎన్నిసార్లు మాట్లాడారు? ఎంతసేపు సంభాషించారు? ఇందులో వున్న మతలబు ఏమిటీ? అనే దానిపై ఆరా తీయసాగారు. ఇందుకోసం ఇంటర్నెట్ ప్రోటోకాల్ డివైజ్ రికార్డ్స్ కోసం ఇంటర్నెట్ ప్రొవైడర్ల నుంచి సమాచారం కోరేందుకు సిట్ అధికారులు నిర్ణయించారు. దీనివల్ల వచ్చే సమాచారంతో ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ ప్రముఖులను విచారించాలని సిట్ అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది.

బిఆర్ఎస్ హయాంలో వెలుగు చూసిన ఫోన్ ట్యాపింగ్ కొత్త మలుపు తిరుగుతోంది, 2024 మార్చి నెల లో వెలుగు చూసిన ఈ కేసులో నలుగురు పోలీసు అధికారులు అరెస్టు కాగా నాటి ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావులు పోలీసుల అరెస్టు నుంచి రక్ష ణ వుండేలా సుప్రీం కోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు పొందడం తెలిసిందే. అయితే ఈ కేసులో రెండవ సిట్ ఏర్పాటయ్యాక ప్రభాకర్ రావును రెండు వారాల పాటు పోలీసు కస్టడీలో వుంచి విచారించడం గమనార్హం. అంతకు ముందు మొదటి సిట్ హయాంలో కేంద్ర మంత్రి బండి సంజ య్, బిజెపి ఎంపిలు ఈటల రాజేందర్, విశ్వేశ్వర్ రెడ్డి సహా అనేక మంది వాంగ్మూలం ఇచ్చారు. రెండవ సిట్ ఏర్పాటయ్యాక మొదట బిఆర్ఎస్ ఎంఎల్‌సి నవీన్ రావు, ఆ తరువాత అగ్రనేత హరీష్ రావు వాంగ్మూలం ఇవ్వగా దీని తరువాత మరో నేత కెటిఆర్ వాంగ్మూలం ఇచ్చారు. వీరిద్దరిని సాక్షులుగానే పరిగణించి వాంగ్మూలం తీసుకున్నామని పోలీసు అధికారులు ప్రకటించారు. హరీష్ రావు, కెటిఆర్ విచారణ తరువాత ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి అనేక అంశాలలో సిట్ అధికారులు స్పష్టతకు వచ్చినట్లు సమాచారం. దీని ఆధారంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో జరి గిన ఫోన్ ట్యాపింగ్‌లో వాట్సాప్ కాల్స్‌పై సిట్ అధికారులు దృష్టి సారించారు. ఆ సమయంలో తమ ఫోన్‌లు ట్యాపింగ్ జరుగుతున్నాయనే భయ ంతో చాలా మంది నాయకులు, అధికారులు, ప్రముఖులు వాట్సాప్ కాల్స్, ఫేస్ బుక్ కాల్స్, సిగ్నల్ యాప్‌ల ద్వారా ఎక్కువగా మాట్లాడేవారని ప్రచారం వుంది. అప్పట్లో ఈ విషయాన్ని పలువురు బహిరంగంగా చెప్పుకున్నారు కూడా. అప్పట్లో 600 నంబర్ల వాట్సాప్ కాల్స్‌పై పోలీసు శాఖ నిఘా వుంచిందని సిట్ అధికారులకు తాజాగా కీలక ఆధారాలు లభించినట్లు తెలిసింది. అప్పట్లో ఎస్ఐబి బాస్‌గా వున్న ప్రభాకర్ రావు ఆదేశాల మేర కు ఈ 600 ఫోన్ల వాట్సాప్ కాల్స్ ట్యాపింగ్ గురయ్యిందని సిట్ అధికారులకు ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఈ 600 నంబర్లు ఎవరివనే దానిపై ఇప్పుడు రాజకీయ వర్గాలతో పాటు వ్యాపార వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ఇందులో అనేక మందిని పోలీసులు బెదిరించి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు రాగా ఇవి నిజమనడానికి సిట్‌కు ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఈ వివరాల ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను వేగవంతం చేయడానికి సిట్ సమాయత్తమవు తోంది.

**ప్రభాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ ముఖ్యుల విచారణకు సిట్ నిర్ణయం?**

ఇదిలా ఉండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో తాజాగా వెల్లడైన వివరాల ఆధారంగా ప్రభాకర్ రావును మరోసారి విచారించాలని సిట్ భావిస్తున్నట్లు తెలిసింది. దీని తరువాత ప్రభాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ ప్రముఖులను వుంచి ట్యాపింగ్‌పై విచారణ చేయాలని సిట్ భావిస్తున్నట్లు సమాచారం. గతంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన నలుగురు పోలీసు అధికారులను వేరువేరుగా విచారించడంతోపాటు ఒకేచోట వుంచి విచారిం చడం తెలిసిందే. దీంతోపాటు కొందరు ఫిర్యాదిదారులను కూడా పోలీసు స్టేషన్‌కు పిలి పించి వారి ఎదుట నిందితులను విచారించారు. ఇప్పుడు కూడా ఇదే పద్ధతిని అనుసరించి ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను వేగవంతం చేయాలని సిట్ అధికారులు భావిస్తున్నారు.

# విద్యార్థులకు గూగుల్ మీట్‌తో సహకారం ప్రశంసనీయం




కటుకం మధుకర్‌కు బెస్ట్ సర్వీస్ అవార్డు ప్రదానం చేస్తున్న అక్షరమాల చైర్మన్ డా. ఎంఎస్ఆర్ మూర్తి

### అక్షరమాల చైర్మన్ డా. ఎంఎస్ఆర్ మూర్తి

### 5వ వార్షికోత్సవంలో జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్‌కు బెస్ట్‌సర్వీస్ అవార్డు ప్రదానం

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 24, ప్రభాతవార్త :** పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ విద్యా సహకారం అందిస్తున్న అక్షరమాల సంస్థ 5వ వార్షికోత్సవం శనివారం సాయంత్రం ఐఐటీ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పాఠశాల విద్యాశాఖ పరిధిలో అక్షరమాల కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలోను, మాస్టర్ మైండ్స్ కార్యక్రమం ద్వారా విశేష సేవలందించిన జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అక్షరదాన్, ఐఐటీ హైదరాబాద్, ఎస్‌సిఇఆర్‌టి తెలంగాణ సంయుక్తంగా చేపట్టిన అక్షరమాల కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ అందించిన విషయం తెలిసిందే. ఈ కార్య క్రమంలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా విద్యార్థులకు అందించిన సహకారం ప్రశంసనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్షరమాల చైర్మన్ డా. ఎంఎస్ఆర్ మూర్తి చేతుల మీదుగా కటుకం మధుకర్‌కు బెస్ట్ సర్వీస్ అవార్డు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి హాజరయ్యారు. గ్రామ ప్రాంతాలలోని విద్యా ర్థులు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వివరించారు.

అక్షరమాల చైర్మన్ డాక్టర్ ఎ.ఎస్.ఆర్ మూర్తి మాట్లాడుతూ జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న మాస్టర్ మైండ్స్ కార్య క్రమం ద్వారా ఐదేళ్లుగా పదో తరగతి విద్యార్థులకు గూగుల్‌మీట్ ద్వారా ఇస్తున్న శిక్షణ ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరడానికి మార్గం సులభమైందని పేర్కొన్నారు.

# యువతను మోసగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### రాజ్యాంగ సూత్రాల అమలును విస్మరిస్తున్న పాలకులు

### ఎఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్‌కుమార్ సిన్హా

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను మోసం చేస్తున్నాయని, మోసం చేస్తున్న ప్రభుత్వాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా అన్నారు. ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు వలీఉల్లా ఖాద్రి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి రోషన్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రోషన్‌కుమార్ సిన్హా మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్రమోడీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాద కరమని, దేశాన్ని 100 సంవత్సరాలు వెనక్కి తీసుకొనేలా ఆర్ఎస్ఎస్ విధానాలతో పాలించడానికి ఎన్డీఏ ప్రభుత్వం నీచరాజకీయాలకు తెర లేపారని మండిపడ్డారు. దేశంలోని యువత, పౌరులు దీనిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. పౌరులకు అందించాల్సిన సంక్షేమ ఫలాలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిరక్ష్యం చేస్తోందని విమర్శించారు. మోడీ కార్పొరేట్ సంస్థలకు రెడ్‌కార్పెట్ వేసి ఊడిగం చేసే ప్రధాని అని, ఆయన ప్రధాని బాధ్యతను సైతం దుర్వినియోగం చేస్తున్న చరిత్రహీనుడని ధ్వజమెత్తారు. దేశంలోని కార్పొరేట్ సంస్థలు, దేశ అభివృద్ధి కన్నా వారి స్వలాభమే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు తప్ప, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదన్నారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఉచిత విద్య.. ఆర్టికల్ 39, 41 ప్రకారం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.. ఆర్టికల్ 47 ప్రకారం ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటం వంటి హక్కులను అమలు చేయాలన్నారు. కానీ పాలకులు నిరక్ష్యంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సూత్రాలకు తూట్లు పొడుస్తున్నారని రోషన్ విమర్శించారు. దేశంలో మోడీ ఆర్ఎస్ఎస్ భావ జాలాన్ని బలవంతంగా మతఉన్మాదం అనే కాషాయ విషబీజాలను విద్యార్థులు, యువత మెదలల్లో చొప్పించడానికి తీవ్రప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలో చరిత్రను వక్రీకరించి సినిమాలు తీస్తున్నారని, ఇవి సమాజానికి హానికరమని, దేశ ప్రజలు చరిత్రను అధ్యయనం చేయాలన్నారు. మోడీ అనేకసార్లు తనలా యువత తయారు కావాలని అంటున్నారని.. కానీ మోడీలా మారాలంటే దేశ సమైక్యతను దెబ్బతీసే విధానాలను అనుసరించి మత ఉన్మాద రాజకీయాలను ప్రోత్సహించడమేనని, ఈ విధానాలను దేశ యువత అంగీకరించడానికి సిద్ధంగా లేరన్నారు. తమ సంఘం ఎఐవైఎఫ్ యువతను మంచి సమాజం వైపు సన్నద్ధం చేయడానికి కృషి చేస్తుందన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజాస్వామ్య యుతంగా అమలు కొరకు పోరాటాలను ఉధృతం చేస్తుందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లోపే ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే.. ప్రతి యేటా రెండు లక్షల కొలువులు భర్తీ చేస్తామన్న హామీని నెరవేర్చకపోవడం సిగ్గు చేటన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా తీవ్ర జాప్యం చేస్తోందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వరకు భృతిగా రూ.4 వేలు చెల్లింపుతోపాటు రాజీవ్ యువవికాసం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రాయితీలు పొందుతున్న ప్రైవేటు కంపెనీల్లో స్థానిక యువతకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు.

# చొరబాటుదారులు, జిహాదీల నుండి హిందూ జాతిని రక్షించుకోవాలి

### బాలాపూర్ ధర్మరక్షణ సభలో ఆచార్య గిరిధర్‌స్వామీజీ పిలుపు




ధర్మరక్షణ సభలో ప్రసంగిస్తున్న ఆచార్య గిరిధర్‌స్వామీజీ, వేదికపై ఎమ్మెల్యే రాజాసింగ్, చిలుకూరి ఆలయ ప్రధానపూజారి రంగరాజన్, ఆదిత్య పరాశ్రీ స్వామీజీ తదితరులు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 24, ప్రభాతవార్త:** అక్రమ వలసదారులు, జిహాదీల నుండి హిందూ సమాజాన్ని రక్షించుకోవాలని ఆచార్య గిరిధర్ స్వామీజీ పిలుపునిచ్చారు. దేశంలో కోరలు చాస్తున్న అధర్మాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయాలని ఆయన సూచించారు. హైదరాబాద్, శివార్లలో బంగ్లాదేశ్, బర్మా రోహింగ్యా ముస్లిం చొర బాటుదారులను అరెస్టుచేసి వారి దేశాలకు తిప్పి పంపాలని డిమాండ్ చేస్తూ జాగో భాగ్య నగర్, చలో బాలాపూర్ నినాదంతో భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి, గణేష్ సేన ఆధ్వర్యంలో బాలాపూర్‌లో భారీ ఎత్తున తలపెట్టిన ధర్మ రక్షణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజస్థాన్ నుండి ప్రత్యేకంగా ఈ సభ కోసం హాజరైన గిరిధర్ స్వామీజీ మాట్లాడుతూ పూర్వం నుండి నేటి వరకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో హైందవ జాతిపై దాడులు వివిధ రూపేణా జరుగుతున్నాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అక్రమ చొరబాట్లు, వలసలు ఆందోళనలు కలిగిస్తున్నా యని ఆయన పేర్కొన్నారు. దేశంలో చాపకింద నీరులా సాగుతున్న అన్ని రకాల జిహాదీలను ఆపాలని, ఇందుకు హిందువులు సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. హిందూ సమాజ పరిరక్షణకే ప్రాధాన్యతనివ్వాలని గిరిధర్ స్వామీజీ సూచించారు.

**సభలో ధర్మరక్షణ తీర్మానాలు**

కాగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ సభలో పలు తీర్మానాలు చేశారు. ఈ మేరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్ ప్రకటించారు. అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశ్, రోహింగ్యాలను గుర్తించి అరెస్టుచేసి వారిని స్వదేశాలకు పంపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వ యంగా ప్రత్యేక జాయింట్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలనీ, అక్రమంగా నివసిస్తున్న వారికి ఆశ్రయం కల్పించి వారికి నకిలీ పత్రాలు ఇచ్చే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ధర్మరక్షణ సభలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ఆదిత్య పరాశ్రీ స్వామీజీ, చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానపూజారి రంగరాజన్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మేడారం జాతరలో పిల్లలు, దివ్యాంగుల రక్షణ కోసం రూపొందించిన రిస్ట్ బ్యాండ్లను ఆవిష్కరించిన డిజిపి శివధర్‌రెడ్డి. చిత్రంలో శాంతిభద్రతల అదనపు డిజి మహేష్‌భగవత్ సహా ఇతర అధికారులు

# మేడారం జాతరలో పిల్లలు, దివ్యాంగుల రక్షణకు రిస్ట్ బ్యాండ్ల రూపకల్పన

### ఆవిష్కరించిన డిజిపి శివధర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరగనున్న మేడారం జాతరకు వచ్చే పిల్లలు, దివ్యాంగుల ర క్షణకు పోలీసు శాఖ వొడాఫోన్ సహకారంతో చిల్డ్రన్ ట్రాకింగ్ అండ్ మానిటరింగ్ సిస్టం (సిటిఎంఎస్) రిస్ట్ బ్యాండ్లను రూపొందించింది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం జాతరకు వచ్చే వారిలో పిల్లలు, దివ్యాంగులు తప్పిపోతే వారి ఆచూకి వెంటనే తెలుసు కునేందుకు వీలుగా ఈ రిస్ట్ బ్యాండ్లను రూపొందించారు. వీటిని డిజి శివధర్ రెడ్డి శనివారం నాడు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ స ందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూ ఆర్ కోడ్‌తో ఇవి పనిచేస్తాయని తెలిపారు. మేడారం జాతరకు పోలీసు శాఖ భారీ ఏర్పాట్లు చేసిందని తెలిపా రు. ఈ జాతరకు వచ్చే పిల్లలతో పాటు దివ్యాంగులు, వయో వృద్ధులు తప్పిపోయే అవకాశం వుందని, ఈ నేపథ్యంలోనే జాతరకు వచ్చే వారిలో పిల్లలతో పాటు దివ్యాంగులు, వయో వృద్ధుల చేతికి రిస్ట్ బ్యాండ్లను కడతామని, ఇదే సమయంలో వారి ఫోన్ నంబర్లను తీసుకుంటామని ఆయన తెలిపారు. క్యూ ఆర్ కోడ్‌లో వారి నంబర్లు వుంటాయని, ఒకవేళ తప్పిపోతే పోలీసుల వద్ద వున్న నంబర్ల ఆధారంగా పోలీసు సిబ్బంది వద్ద వున్న స్మార్ట్ ఫోన్ల ద్వారా పరిశీలించి వారు ఎక్కడున్నారనేది సులభంగా కనిపెట్టి, వారి బంధువులకు సమాచారం అందిస్తామని ఆయన తెలిపారు. భవిష యత్తులో మహా కుంభమేళ వంటి ఉత్సవాలలోనూ వీటిని వాడుకోవచ్చని డిజిపి తెలిపారు. దీని రూపకల్పనలో ఎస్ఐబి ఐజి సుమతి ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఆయన తెలిపారు. ఈ రిస్ట్ బ్యాండ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 11 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇక్కడ వున్న పోలీసులు పి ల్లలతో పాటు వారి తల్లిదండ్రుల వివరాలు, ఫోన్ నంబర్లు నమోదు చేస్తారని డిజిపి తెలిపారు. ఇందు కోసం 25 వేల రిస్ట్ బ్యాండ్లను అందుబాటు లో వుంచామని ఆయన తెలిపారు. ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 24 గంటల పాటు పనిచేసే 11 ప్రత్యేక కేంద్రాల్లో ఇవి లభిస్తాయ ని ఆయన తెలిపారు. హనుమకొండలోని హయగ్రీవచారి గ్రౌండ్స్, ఉప్పల్ బస్టాండ్, ఎంజిబిఎస్, కరీంనగర్, పరకాల, పెద్దపల్లి, మంథని, ఏటూ రు నాగారం, కాటారం బస్ స్టేషన్లలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని డిజిపి తెలిపారు. స్థానిక పోలీసులతో పాటు ఆర్టీసీ సిబ్బంది సహకారంతో వీటిని అందచేస్తామని ఆమన వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, సిఐడి చీఫ్ చారు సిన్హా, పర్సనల్ విభాగం అదనపు డిజి డిఎస్ చౌహాన్, ఐజిపిలు చంద్రశేఖర్ రెడ్డి, సుమతి, గజారావు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

### సుప్రీంకోర్టులో ప్రాతినిధ్యం చేయాలి

### పాఠశాల విద్య డైరెక్టర్‌కు ఎస్ఎల్‌టిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకి టెట్ తప్పనిసరి నుంచి మినహాయింపు ఇవ్వాలని స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం (ఎస్ఎల్‌టిఏ టిఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్య డైరక్టర్ నవీన్ నికోలస్‌కు ఎస్ఎల్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రెం గౌరీ శంకర్‌రావు శనివారం వినతిపత్రం సమర్పించారు. 2010 సంవత్సరానికి ముందు నియమించబడిన ఉపాధ్యా యులకు టెట్ ఉత్తీర్ణత నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు సైతం టెట్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రాతినిధ్యం చేయాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తిలో చేరుటకు తగిన అర్హతలు పొందడమే కాక, ఉద్యోగము పొందుటకు నిర్వహించిన డిఎస్‌సిలో మెరిట్ పొంది ఉపాధ్యాయులుగా చేరి 20 సంవత్సరాలపైబడి అనుభవమున్న వారిని ప్రధానంగా స్కూల్ అసిస్టెంట్‌కు సరిపడు అర్హతలతో నియమించబడిన వారిని టెట్ అర్హత సాధించాలని అనడం అసమంజసమైన విషయమన్నారు.




విప్లవ రచయితల సంఘం 30వ మహాసభలు ప్రారంభించిన సందర్భంగా పుస్తకాలను ఆవిష్కరించిన దృశ్యం

# ఐదు దశాబ్దాలుగా ప్రజావిముక్తి పోరాటాల్లో విరసం

### విప్లవ రచయితల సంఘం 30వ మహాసభలు ప్రారంభం

**హైదరాబాద్ (చిక్కడపల్లి) జనవరి 24, ప్రభాతవార్త :** విప్లవ రచయితల సంఘం 30 వ మహాసభలు శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రారంభం ఆయాయ్యి. భావజాల సాంస్కృతిక రంగాలలో వర్గ పోరాటం శీర్షికన మ్ తో కగార్ అమర వీరుల వేదికపై ఖిఅముఖ్ఖి సంపాదకుడు కంచన్ దా పోడియం నుండి సభలు ప్రారంభమైనవి.విరసం పతాకాన్ని విరసం సీనియర్ రచయిత చెంచయ్య ఆవిష్కరించగా, ఎత్తినాం విరసం జెండా... అంటూ మాభూమి సంధ్య, తంగెళ్ళ సుదర్శనం, విరసం సభ్యులు సామూహికంగా పతాక గీతం ఆలపించారు. అనంతరం అమర వీరుల స్థూపాన్ని అమరుల కుటుంబ సభ్యులు మోడెమ్ బాలకృష్ణ తల్లి మల్లమ్మ, చంద్రవాస్ కుటుంబ సభ్యులు పార్వతి, బాబు, పాక హనుమంతు ప్రదీప్ ఆవిష్కరించారు. ఎర్రజెండా కాతా రామచంద్రారెడ్డి సహచరి మాలతి, కుమారుడు కిరణ్, తమ్ముడు వెంకట రెడ్డి ఆవిష్కరించారు. పికెఎం, అరుణోదయ కళాకారులు అమరుల సంస్మరణ గీతాలు, ఉద్యమగీతాలు ఆలపించారు. అమరవీరులకు ఉద్వేగభరిత హృదయాలతో, నినాదాలతో జోహార్లర్పించారు. సభలకు శివరాత్రి సుధాకర్ ఆహ్వానం పలుకగా, అరసవెల్లి క్రిష్ణ అధ్యక్ష ప్రసంగం చేస్తూ, విరసం మాత్రమే గత ఐదు దశాబ్దాలుగా ప్రజా విముక్తి పోరాటాలతో కలసి నడుస్తున్నదని, దీర్ఘకాలిక ప్రజల పోరాటాన్ని సృజనాత్మక సాహిత్యంగా అందిస్తున్నదని, రక్తసిక్త గాయాలతో కవిత్వం, కథలు, నవలలు, వ్యాసాలు రాస్తున్నదని అన్నారు. జి. కళ్యాణ రావు, సీనియర్ కవి కె. శివారెడ్డి పంపిన సందేశాలు ఆయన చదివి వినిపించారు. రాంకీ ఫెలో ట్రావెలర్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. తమిళ కవయిత్రి, ఉపాధ్యాయురాలు సుకీర్త రాణి సభల ప్రారంభ ప్రసంగం చేస్తూ, సాహిత్యానికి తనవైన సూత్రాలు, సిద్ధాంతాలు ఉన్నాయని అన్నారు. సిఎస్ ఆర్ ఆమె ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించి చెప్పారు. వడ్డెబోయిన శ్రీనివాస్ సుకీర్త రాణి రాసినస్వేచ్ఛ పతాక కవితను తెలుగు అనువాదంలో వినిపించారు.

# ఉప్పును తగ్గించే చిట్కాలు

వంటకాల్లోనైనా సరే.. ఉప్పు, సరిగ్గా కారం ఉంటేనే దాని రుచి పెరుగుతుంది.. మన జిహ్వాకూ రుచిస్తుంది. అయితే కొంతమంది వీటి దోసు పెంచి వాడుతుంటారు. ఈ ఉప్పు మితిమీరితే మాత్రం బీపీ, హైపర్ టెన్షన్, సమస్యలకు సంబంధించిన సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. ఏ అందుకే ఉప్పును తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలు, ప్రత్యామ్నాయ మార్గాలను పాటించమం టున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందామా...





జామ పండు, పచ్చి మామిడి కాయ, మొక్కజొన్న.. వాటిపై ఉప్పు చల్లుకొని తినడం చాలామందికి అలవాటు. అయితే ఇలాగే తినాలని ఇష్టపడే వారు ఉప్పుకి బదులుగా నిమ్మ పొడి (నిమ్మతొక్కలను ఎండబెట్టి చేసే పొడి), ఆమ్‌చూర్ పొడి (మామిడి కాయల్ని ఎండబెట్టి చేసే పొడి), వాము, మిరియాల పొడి, ఒరెగానో.. ఎండబెట్టి ఉపయోగించుకోవచ్చు. కూరలు వండుకునే టప్పుడు చాలామంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసేస్తుం టారు. కానీ కూర పూర్తిగా ఊడిన తర్వాత.. దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందని నిపుణులు. ★పాస్లు, నిల్వ పచ్చళ్లు.. మొదలైన వాటిలో ఉప్పుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఇలాంటి పదార్థాలు తీసుకోవ దం బాగా తగ్గించాలి. ★పెరుగు, సలాడ్స్, పండ్లు.. వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది. వాటిలోని అసలు రుచి తెలుస్తుంది. అలాగే ఉప్పునూ తగ్గించు కున్నవాళ్లమవుతాం ★ ఉప్పు ఎక్కువగా తీసుకోవడంవల్ల శరీరంలో నీటి స్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా ముఖం, పొట్ట, ఇతర శరీర భాగాలు ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అందుకే ఉప్పు మోతాదు క్రమంగా తగ్గించుకోవాలి. ★ చాలామందికి డైనింగ్ టేబుల్‌పై ఉప్పు డబ్బా పెట్టడం అలవాటు.. కొంతమంది అలాగే తినేటప్పుడు ఉప్పు డబ్బాను తమ వెంటే ఉంచుకుంటారు. ఇలా కూడా ఎక్కువ ఉప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం వల్ల ఉప్పు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. ఒకవేళ ఇప్పటికే బీపీ, హైపర్టెన్షన్ గుండె సంబంధిత సమస్యలు.. ఇప్పటికే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలో వైద్యులను అడిగి తెలుసుకోండి. వారు మీ ఆరోగ్యాన్ని పరిశీలించారు, ఎంత మోతాదులో పరిస్థితి తీసుకోవచ్చో సూచిస్తారు. □

# సూర్యునికి కృతజ్ఞతలు చెప్పే రథసప్తమి

సూర్య భగవానుడి జన్మదినంగా భావించే "రథసప్తమి" భారతీయులకు అత్యంత పవిత్రమైన పండుగ. మాఘ మాసంలో వచ్చే ఈ పర్వదినం ప్రకృతికి ఆరోగ్యానికి, మరియు ఆధ్యాత్మికతకు ప్రతీక మన భారతీయ సంస్కృతిలో సూర్యారాధనకు విశిష్ట స్థానం ఉంది. ప్రకృతిని దైవంగా భావించే మన సంప్రదాయంలో సూర్యుడు కేవలం ఒక గ్రహం మాత్రమే కాదు, కంటికి కనిపించే ప్రత్యక్ష దైవం హిందూ పంచాంగం ప్రకారం. మాగశుద్ధ సప్తమిని రథసప్తమిగా జరుపుకుంటారు. ఈరోజే కంటికి కనిపించే ప్రత్యక్ష దైవమైన సూర్యభగవానుడు అతిథి, కశ్య ప్రజాపతులకు జన్మించాడు. సూర్యుడు తన ఏడు గుర్రాల రథంపై సంక్రాంతి రోజున దక్షిణాయన నుంచి ఉత్తరాయణానికి మరలు తాడు. అలా మరలిన సూర్యుడు ఈరోజున చురుకును పుట్టిస్తాడు. అందుకే ఆయన జన్మదినంగా భావించే ఈ రోజును "మాఘ సప్తమి" లేదా "జయసప్తమి" అని కూడా పిలుస్తారు. ఈ 2026లో రథసప్తమి జనవరి 25 ఆదివారం నాడు వచ్చింది. అంటే ఈ రోజున వచ్చింది. సాధారణంగా రథసప్తమి మాఘశుద్ధ సప్తమి నాడు వస్తుంది. అలాగే ఈరోజు ఆదివారం కావడం మరో ముఖ్య విశేషం. సూర్యుడికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు ఆదివారం. కాబట్టి 2026లో వచ్చే ఈ పండుగను "బాను సప్తమి" అని కూడా పిలుస్తారు. ఇది అత్యంత శక్తివంతమైన మరియు పవిత్రమైన యోగంగా పరిగణించబడుతుంది. దీనిని పర్యావరణ కోణంలో ఆలోచిస్తే ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అంటే సౌరశక్తి ప్రాముఖ్యత పెరుగుతున్న తరుణంలో సూర్యుడిని శక్తికి మూలంగా ఆరాధించడం పర్యావరణ పరిరక్షణకు సంకేతం. మానసిక ఆరోగ్య రీత్యా ఆలోచిస్తే సూర్యరశ్మి ద్వారా లభించే మానసిక ఒత్తిడి తగ్గుతుందని ఆధునిక విజ్ఞానం చెబుతుంది. ఈ సంవత్సరం 'ఇయర్ ఆఫ్ ది సన్' భావించి అనేక సౌర దేవాలయాలను సందర్శించడం ఓ గొప్ప విశేషం. అలాగే సూర్య భగవానుని రథం కేవలం ఒక వాహనం మాత్రమే కాదు అది కాల గమనానికి, ఖగోళ శాస్త్రానికి మరియు మానవ శరీర తత్వానికి ఒక అద్భుతమైన ప్రతీక. పురాణాల ప్రకారం సూర్యుని రథానికి ఏడు గుర్రాలు ఉంటాయి. వీటికి చందోబద్ధమైన పేర్లు కూడా ఉన్నాయి. గాయత్రీ, బృహతి, ఉష్ణిక్, జగతి, త్రిష్టుప్, అనుష్టుప్ మరియు పంక్తి. శాస్త్రీయ కోణంలో ఆలోచిస్తే ఆధునిక విజ్ఞాన శాస్త్ర ప్రకారం సూర్యకాంతి ఏడు రంగుల మిశ్రమం. మన పూర్వీకులు ఈ ఏడు రంగులనే ఏడు గుర్రాలుగా అభివర్ణించారు. ఈరోజు



ఉదయాన్నే నిద్ర లేచి తల స్నానం చేయాలి. ఈరోజున చేసే స్నానానికి ప్రత్యేకమైన పద్ధతి ఉంది. దీనిని 'సప్తమి స్నానం' అంటారు. స్నానం చేసే సమయంలో తల మీద ఏడు జిల్లేడు ఆకులను ఉంచి రేగుపాళ్లను కూడా ఉంచాలి. అలాగే భుజాల మీద కూడా జిల్లేడు ఆకులను ఉంచుకోవాలి. ఆపై స్నానం చేయాలి. ఈ ఏడు జిల్లేడు ఆకుల్ని సూర్యుని ఏడు రథాలకు, ఆయన కాంతి లోఏడు రంగులకు ప్రతీకగా భావిస్తారు. స్నానం ముగిసిన తర్వాత ఆవు పిడకలని కుంపటిలో వేసి వెలిగించి ఆ పిడకలపై ఆవుపాలతో, కొత్త బియ్యంతో, బెల్లంతో పొంగలి



వండుతారు. పొంగలి పూర్తయ్యేలోపు చిక్కుడు కాయాల్ని వెదురు పుల్లలకి గుచ్చి రథం ఆకారాన్ని రూపొందిస్తారు. ఆ రథం ఆకారం మీద 12 చిక్కుడు ఆకుల్ని ఉంచి ఆకుల మీద పొంగలిని నైవేద్యంగా పెడతారు. ఇక ఈరోజు పూజా గదిలో ఉన్న సూర్యనారాయణుని ప్రతిమకు విశేష పూజలను చేస్తారు. సూర్యాష్టకం, ఆదిత్య హృదయం లాంటి స్తోత్రాలను చదివి ఆయనను ప్రసన్నం చేసుకుంటారు. సూర్యునికి ఎరుపు రంగు అంటే ఇష్టం కాబట్టి ఎరుపు రంగు ఆధ్యాత్మికపరంగా, ఆరోగ్యపరంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న ఈ రథసప్తమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు. అది మనకు శక్తినిచ్చే సూర్యునికి కృతజ్ఞతలు చెప్పుకునే రోజు. ప్రకృతిని ఆరాధించడం, సుచిగా ఉండటం మరియు క్రమశిక్షణతో కూడిన జీవన శైలిని అలవర్చుకోవడమే ఈ పండుగలోని అంతరార్థం. లోకబాంధవుడైన సూర్య భగవానుని కృప అందరిపై ఉండాలని కోరు కుంటూ... అందరికీ రథసప్తమి పర్వదిన శుభాకాంక్షలు జేజేలు వందనాలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

# అందానికీ 'గుడ్డు'



సంపూర్ణ పోషకాహారమనే గుడ్ విషయం. ప్రొటీన్లతో పాటు విటమిన్లు, ఖనిజాలెన్నో నిండి ఉన్న గుడ్డు అందానికీ మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. అదెలాగో తెలుసుకుందాం ..

✦ తెల్లసొనను ముఖంపై పూతలా వేయడం వల్ల వయసు పెరిగే కొద్దీ వచ్చే ముడతలు, సన్నటి గీతలు రాకుండా ఉంటాయి. ఇలా చేయడం వల్ల చర్మం బిగుతుగా మారు తుంది. వారం లో రెండుసార్లు ఈ పూత వేసుకోవడం వల్ల యవ్వనంగా మెరిసి పోవచ్చని నిపుణులు చెబు తున్నారు కళ్ల కింద వాపును తగ్గించాలంటే గుడ్డులోని సొనతో కంటి కింది నెమ్మదిగా నెమ్మదిగా మర్దన చేయాలి. అలా కాసేపు ఉంచి చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఆ తర్వాత అక్కడ కొబ్బరినూనె రాయాలి. ఇలా చేయడం వల్ల ఫలితం ఉంటుంది.

✦ గుడ్డులోని తెల్లసొనలో రెండుమూడు చుక్కల టీట్రీ ఆయిల్ వేసి మొటిమలు ఉన్న చోట నెమ్మదిగా రాయాలి. ఇలా చేయడం వల్ల మొటిమలు, వాటివల్ల వచ్చే మచ్చలు తగ్గిపోతాయి. అంతేకాదు జిడ్డు చర్మం ఉన్న వారు ఈ చిట్కా పాటించడం వల్ల సమస్య నుంచి విముక్తి పొందచ్చు.


✦ముందుగా గోరువెచ్చటి నీటితో ముఖం కడుక్కొని గుడ్డులోని తెల్లసొనను పొరలా అప్లై చేసుకోవాలి. అది పూర్తిగా ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మరంధ్రాలు శుభ్రపడతాయి.

# అద్దం చూడొచ్చు



**అద్దంలో చూసుకుని మురిసిపోని వారుంటారా?** పిల్లల విషయంలో మాత్రం ఇది తప్పంటారు పెద్దలు. పళ్లు రావనీ, మాటల ఆలస్యం అవుతాయనీ పసిపిల్లల్ని అద్దం చూడనివ్వరు. అందుకు శాస్త్రీయంగా ఆధారాలు లేవు. సరికదా 4 నెలల నుంచి సంవత్సరం వయసున్న పిల్లలు అద్దం చూడటం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. పిల్లల్ని రోజులో కొద్ది సేపయినా అద్దం ముందు ఉంచితే... మెదడు పనితీరూ, కంటిచూపు మెరుగుపడతాయి. పిల్లలు తమని తాము గుర్తుపట్టడానికి ప్రయత్నించారట. అయితే వాళ్లకి రెండు సంవత్సరాల వయసు వచ్చేదాకా అద్దంలో ఉన్నది వేరే వాళ్లనే అనుకుంటారు. వాళ్లతో ఆడుకోవచ్చు అని అనుకుంటారు. పిల్లల కదలికలు మారడానికి ఇది తోడ్పడుతుందట. పిల్లలు ఒకవైపే చూస్తున్నారంటూ చాలామంది తల్లులు బాధపడు తుంటారు. వాళ్ల నిద్రపోయే యాంగిల్ సరిగా లేకపోవడమే కారణం. ఇందుకు ఫిజియోలను ఆశ్రయించే వారు లేకపోలేరు. అయితే ఇలాంటి వారి దగ్గర అద్దం ఉంచితే ప్రయోజనం ఉంటుందట. వాళ్లకి వాళ్లే తలతిప్పుతూ ఆడు కుంటారు. సమస్య మరీ ఎక్కువైతే మాత్రం వైద్యులను తప్పక సంప్రదించాలి. □

# వ్యాయామం ఆరోగ్యం..



✦ రోజూ వ్యాయామం చేయాలి అన్నది మీ బకెట్ లిస్ట్‌లో ఉండమంటే ఇప్పట్నుంచే రోజూ ఓ పావు గంట చేయండి. తక్కువ సమయమే కాబట్టి, సరదాగా ఉంటుంది. అలా చేస్తూనే తెలియకుండానే అలవాటుగా మారుతుంది. ఈ ఏడాదిలో కొనసాగి స్తాం. అనుకున్నది చేస్తున్నామన్న సంతృప్తి. ✦ కొత్త సంవత్సరం మాట దేవుడెరుగు కానీ ఎంత ఒత్తిండి? 'ఈ సంవత్సరంలో వాళ్లని ప్రయత్ని స్తున్నారు. వీళ్లివి చేస్తున్నారు అని తెగ కంగారుపడతాం మనమూ గలగల ఓ జాబితా సిద్ధం చేస్తాం. తీరా అవన్నీ చేయలేక ఇంకో ఇబ్బంది. అదే ముందే మొదలుపెట్టాం అనుకోండి. ఒక్కోటిగా ప్రయత్నించొచ్చు. ఉదాహరణకు రోజుకో పది పేజీలు చదవాలి అని అనుకున్నారను కోండి. రెండు రోజులు చదివేసరికి అది అసాధ్యం అనిపించొచ్చు అయిదు పేజీలకు తగ్గించుకుని చూస్తే సులువుగా తోయొచ్చు. అదే కొనసాగిస్తే సరిపోతుంది. అంటే మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందన్నమాట. ✦ జంకుఫుడ్ దూరంగా ఉండాలి. పోనీ ఆరోగ్యకర మైనవే తినాలన్నది లక్ష్య మనుకుందాం. కొత్త ఏడాది చికెన్ వద్దు, నూనె వద్దు, కూరగాయలు పండ్లే తినాలి అను కుంటూ వెళితే నోరు చప్పబడి పోదూ? ఇంకేం కొనసాగిస్తాం. □

# '100 డేస్ లవ్ స్టోరీ' ట్రైలర్ విడుదల



శ్రీ సాయి శివ ప్రియ క్రియేషన్స్ పతాకంపై పురిపండ .వి. వెంకటరమణ మూర్తి శర్మ నిర్మాతగా.. విజయమిత్ర దర్శకత్వంలో '100 డేస్ లవ్ స్టోరీ' అనే చిత్రం రూపుదిద్దు కుంటోంది. 'అతి ప్రేమ భయానకం' అనేది క్యాప్షన్. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ రిలీజ్ శుక్రవారం ప్రసాద్ ల్యాబ్ లో నిర్మాత సాయి వెంకట్ చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ '100 డేస్ లవ్ స్టోరీ' చిత్రం ట్రైలర్ అత్యంత అద్భుతంగా ఉంది. ట్రైలర్ ని చూస్తే చక్కటి ప్రేమకథలా అనిపిస్తుంది. ఈ చిత్రానికి క్యాప్షన్‌గా 'అతి ప్రేమ భయానకం'ని పెట్టడంలోనే సినిమా ఎలా ఉండబోతోందో అంచనా వేయొచ్చు అన్నారు. ప్రస్తుతం ప్రేమ పేరుతో సమాజంలో ఎన్నో మోసాలు జరుగుతున్నాయి. యువత ప్రేమ మోజులో జీవితాలను కోలోతున్నారు. ఈ విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాల్సిన యువతరం విచ్చలవిడి అలవాట్లకు బానిసలుగా మారిపోతున్నారు. ఈ పరిస్థితుల్లో యువత మేల్కోవాల్సిన అవసరం ఉంది అని నిర్మాత సాయి వెంకట్ పేర్కొన్నారు. హీరో జయ శివ సూర్య మాట్లాడుతూ.. నన్ను చూసిన అందరూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లా ఉన్నానని చెబుతుంటే ఎంతో ఆనందమేస్తోంది. నన్ను పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో పోల్చడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ సినిమాకు కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించిన విజయ్ మిత్ర మాట్లాడుతూ... ప్రస్తుతం టాలీవుడ్ లో వస్తోన్న చిత్రాలకు భిన్నంగా ఈ '100 డేస్ లవ్ స్టోరీ' తెరకెక్కింది. అన్ని వర్గాల ప్రేక్షలు మెచ్చే అంశాలు మనకు ఈ సినిమాలో ప్రతీ ఫ్రేమ్ లోనూ కనిపించి హృదయాలను హత్తుకుంటాయి. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 13న లవర్స్ డే కు ఒకరోజు ముందే విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు

# ఘనంగా 'దేవగుడి' ట్రైలర్ రిలీజ్



పుష్యమి ఫిలిం మేకర్స్ బ్యానర్ పై బెల్లం సుధారెడ్డి సమర్పణలో బెల్లం రామకృష్ణ రెడ్డి రచనా దర్శకత్వంలో స్వీయ నిర్మాతగా రూపొందిన చిత్రం "దేవగుడి". ఈ సినిమాలో ఈ అభినవ శౌర్య, నరసింహ, అనుశ్రీ, రఘు కుంచె ప్రధాన పాత్రల్లో నటించారు. "దేవగుడి" సినిమా ఈ నెల 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. పలువురు సినీ పాత్రికేయుల సమక్షంలో ఈ రోజు హైదరాబాద్ లో ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మీడియా మిత్రుల సమక్షంలో మా సినిమా ట్రైలర్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మా సినిమా టీజర్ ను హీరో శ్రీకాంత్ గారు రిలీజ్ చేసి సపోర్ట్ అందించారు అన్నారు.హీరో అభినవ్ శౌర్య మాట్లాడుతూ హీరో కావాలనేది నా కల. ఎన్నో ఆడిషన్స్ చేశాను, కొన్నేళ్లు వేచి చూశాను. ఈ రోజు ఈ వేదిక మీద ట్యాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్ నిలబడటం సంతోషంగా ఉంది. హీరోయిన్ అనుశ్రీ మాట్లాడుతూ తెలుగు హీరోయిన్ గా మీ ముందుకు "దేవగుడి" చిత్రంతో వస్తుండటం సంతోషంగా ఉంది. నటుడు రఘుకుంచె మాట్లాడుతూ ఈ సినిమాలో నేను కీలక పాత్రలో నటించాను. సీన్స్ తో పాటు యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయి. నా కారుతో పాటు పది పదిహేను సుమోలతో ఛేజింగ్స్ ఉంటాయి. . అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ కే మదీన్ మాట్లాడుతూ "దేవగుడి" సినిమాకు మ్యూజిక్ చేసే అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాత బెల్లం రామకష్ణా రెడ్డి గారికి థ్యాంక్స్.

# తెర

# 'చాయ్ వాలా' టైటిల్ సాంగ్ లాంఛ్ ఈవెంట్‌లో సిటీ కమిషనర్ సజ్జనార్



శివ కందుకూరి హీరోగా హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాధా వి పాపుడిప్పు నిర్మించిన చిత్రం 'చాయ్ వాలా'. ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, తేజు అశ్విని, రాజ్‌కుమార్ కసిరెడ్డి, చైతన్య కృష్ణ, వడ్లమాని శ్రీనివాస్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ప్రమోద్ హర్ష ఈ మూవీకి దర్శకత్వం వహించారు. వెంకట్ ఆర్ పాపుడిప్పు సహ నిర్మాతగా వస్తున్న ఈ సినిమాకి ప్రశాంత్ ఆర్ విహారి సంగీతమందించారు. ఈ మూవీని ఫిబ్రవరి 6న విడుదల చేయబోతోన్నారు. సిటీ కమిషనర్ సజ్జనార్ మాట్లాడుతూ.. ..'మన జీవితంలో చాయ్ అనేది ఎంతో ముఖ్యమైనదిగా మారింది. ఈ'చాయ్ వాల్గా టైటిల్ సాంగ్ చాలా బాగుంది. అని అన్నారు.నీలోఫర్ ఫౌండర్ బాబురావు మాట్లాడుతూ.. ..'నేను చాయ్‌తోనే ఈ స్థాయికి వచ్చాను. ఈ'చాయ్ వాల్గా కార్యక్రమానికి నన్ను పిలవడం ఆనందంగా ఉంది. సత్యనారాయణ మాట్లాడుతూ.. .. ఎలాంటి పరిస్థితిలో ఉన్నా మనం చాయ్ తాగుతూనే ఉంటాం. నేను బాబురావు గారితో కలిసి పని చేశాను...కిమ్స్ ఎండీ రవి కిరణ్ వర్మ మాట్లాడుతూ.. అందరినీ కనెక్ట్ అయ్యే సినిమా తీయాలని ప్రమోద్ చెబుతుండేవాడు. చాయ్ అనేది అందరికీ కనెక్ట్ అయ్యే ఎమోషన్. ఇక ఇందులో తండ్రీకొడుకుల రిలేషన్‌ను చూపించాడు.

# 'బా బా బ్లాక్ షీప్' టీజర్ విడుదల




ఒక రోజు జరిగిన అనుకోని ఓ ఘటనతో 6 వ్యక్తుల జీవితాల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయనే వైవిధ్యమైన కథాంశంతో రూపొందుతోన్న న్యూ ఏజ్ క్రైమ్ కామెడీ'బా బా బ్లాక్ షీప్. దోనేపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోపై వేణు దోనేపూడి నిర్మిస్తున్న ఈ మూవీకి గుణి మంచికంటి దర్శకత్వం వహిస్తున్నారు. టినా ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్ , విష్ణు, కార్తికేయ, విస్మయశ్రీ, మాళవి, కశ్యప్, రాజారవీంద్ర తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను ప్రముఖ స్టార్ హీరో శర్వానంద్ విడుదల చేసి చిత్ర యూనిట్‌ను అభినందించారు. టీజర్‌ను గమనిస్తే.. చుట్టూ పచ్చదనం, కొండలున్న అందమైన ఊరిని చూపిస్తారు. చెప్పుకోడానికి ఇది మామూలు కథ కాదు. అండ పిండ బ్రహ్మాండాలను కూడా అల్లాడించే కథ్ల అనే డైలాగ్ వినిపిస్తే, దానికి తగ్గట్లుగా ఏం చెప్పాలను కుంటున్నారో కాస్త క్లారిటీగా చెప్పవ్వా అనే మరో డైలాగ్ వినిపిస్తుంది. ఈ గ్యాప్‌లో కొన్ని సీన్స్ కొంత మంది గన్స్‌తో కనిపిస్తారు. సినిమా ప్రధాన పాత్రధారుల్లో ఒకరైన అక్షయ్ ఈవెంట్‌లో చెఫ్ లుక్‌లో కనిపిస్తాడు. అప్పుడే మనకు మరో మెయిన్ క్యారెక్టర్ విష్ణు ఎంట్రీ కనిపిస్తుంది. విష్ణు దగ్గరకెళ్లి ఈవెనింగ్ మంచి సర్‌ప్రైజ్ ప్లాన్ చేశా మామ అని అంటాడు.

# విజయ్ దేవరకొండ లాంచ్ చేసిన 'ఓం శాంతి శాంతి శాంతిః ట్రైలర్



తరుణ్ భాస్కర్ తన అద్భుతమైన నటనతో కూడా అలరిస్తున్నారు. ఆయన లీడ్ రోల్ లో నటిస్తున్న చిత్రం ఓం శాంతి శాంతి శాంతిః. ఈషా రెబ్బా హీరోయిన్ గా నటిస్తున్నారు. A Rసజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం, సహజమైన హాస్యం, ఆకట్టుకునే డ్రామాతో కూడిన వినోదభరితమైన విలేజ్ కామెడీ.ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ బ్యానర్స్ పై సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్ర శేఖరన్, సాధిక్ షేక్ , నవీన్ సనివరపు ఈ వెంచర్‌ను నిర్మిస్తుండగా, కిషోర్ జాలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తు న్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.ఈ రోజు హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా ట్రైలర్ ని లాంచ్ చేశారు. పెళ్లి చూపుల్లో ఓంకార్ నాయుడు (తరుణ్ భాస్కర్) ని ఈశా రెబ్బా మీరు లాస్ట్ చూసిన సినిమా ఏది? అంటూ అడిగే ప్రశ్నతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం అలరించింది. ఓంకార్ నాయుడు పాత్రలో తరుణ్ భాస్కర్ అదరగొట్టేశారు. కలకత్తాలలో చేపలని జలపుష్పాలు అంటారు. మీ పుష్పాలు నా చెవిలో పెట్టకండి అంటూ గోదారి యాసలో తరుణ్ పలికిన డైలాగులు, తన బాడీ లాంగ్వేజ్ చాలా కొత్తగా వున్నాయి. తరుణ్ భాస్కర్ - ఈశా రెబ్బా మధ్య కెమిస్ట్రీ ట్రైలర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# గోపీచంద్ మ్యాసీవ్ క్లైమాక్స్ షూటింగ్



మ్యాచో స్టార్ టి గోపీచంద్, విజనరీ దర్శకుడు సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్న హిస్టారికల్ మూవీ గోపీచంద్33 తో రాబోతున్నారు. పవన్ కుమార్ ప్రజెంట్స్ చేస్తున్న ఈ చిత్రం గోపీచంద్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రాలలో ఒకటిగా రూపొందుతోంది. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ పర్యవేక్షణలో షూటింగ్‌ను ప్రారంభించింది. రాత్రిపూట చిత్రీకరించే క్లైమాక్స్ కోసం ప్రత్యేకంగా ఒక భారీ సెట్‌ను నిర్మించారు. దీనిని 25 రోజుల లెన్తీ షెడ్యూల్‌లో పూర్తి చేయబోతున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ క్లైమాక్స్ టాలీవుడ్‌లో ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, స్కేల్, ఎగ్జిక్యూషన్ పరంగా ఫస్ట్‌ఆఫ్‌ఇట్స్‌కైండ్‌గా ఉండబోతుంది. ప్రేక్షకులకు మరచిపోలేని అనుభూతిని అందించనుంది.ఇప్పటికే విడుదలైన గోపీచంద్ బర్త్‌డే స్పెషల్ పోస్టర్, గ్లింప్స్‌లో, పొడవైన జుట్టు, రగ్డ్ గడ్డం, వారియర్ గెటప్‌లో కనిపించడం భారీ అంచనాలను పెంచింది.

# 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' బాబా సెహగల్ సాంగ్



త్రిగుణ్, పాయల్ రాధాకృష్ణ, అనీష్ కురువిల్లా ప్రధాన పాత్రల్లో చేస్తున్న హోల్సమ్ ఎంటర్టైనర్ 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' మధుదీప్ చెలికాని రచన, దర్శకత్వం వహించారు. CH.V.S.N బాబ్జీ సమర్పణలో లోటస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై అరవింద్ మండెం నిర్మించారు. అరుణ్ చిలువేరు, ప్రకాష్ చెరుకూరి సంగీతం సమకూర్చారు. ఈ సినిమా టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా యాంథమ్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. ఈ సాంగ్ లో కృష్ణుడు వ్యవ సాయం చేస్తున్నట్లుగా చూపించిన విధానం మరింత ఆసక్తిని రేకెత్తిస్తుంది .ప్రకాశ్ చెరుకూరి అం దించిన మ్యూజిక్ సాంగ్‌కు ప్రాణం పోసింది. బాబా సెహగల్ వాయిస్ యూత్‌ను వెంటనే అట్రాక్ట్ చేసే ఎనర్జీతో పాటకు మాస్ అప్పీల్ తీసు కొచ్చింది.

# టి20 వరల్డ్ కప్.. బరిలో యంగ్ గన్స్




## కీలక సమరానికి రెడీ

**న్యూఢిల్లీ:** క్రికెట్ ప్రపంచంలో మరో కీలక సమరానికి రంగం సిద్ధమైంది. భారత్, శ్రీలంక వేదికలుగా ఫిబ్రవరి 7న ప్రారంభం కానున్న టి20 ప్రపంచకప్-2026లో యంగ్ గన్స్ రెడీ అవుతున్నాయి. ఇప్పటికే తమ ఆటతో అందరి దృష్టిని ఆకర్షించిన పలువురు యువ ఆటగాళ్లు ఈ మెగా టోర్నీలో వివిధ జట్లు తరపున సంచలనం సృష్టించడానికి రెడీ అవుతున్నారు. వీరిలో దక్షిణాఫ్రికా విధ్వంసక బ్యాట్స్‌మన్ డెవాల్డ్ బ్రూయిస్ నుండి ఐర్లాండ్‌కు చెందిన భయంకరమైన ఫాస్ట్ బౌలర్ కర్టిస్ కాంఫర్ వరకూ ఉన్నారు. 22 ఏళ్ల ఆల్ రౌండర్ కూపర్ కొన్నోలీ టి20 ప్రపంచ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టుకు ఎక్స్‌ఫాక్టర్. ఎడమచేతి వాటం స్పిన్, విస్ఫోటక బ్యాటింగ్‌కు పేరుగాంచిన కొన్నోలీ 2025-26 బిబిఎల్ లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అతను ఇప్పటివరకు 15.38 సగటుతో 13 వికెట్లు పడగొట్టాడు. అందులో హోబర్ట్‌పై అద్భుతమైన 3/23 కూడా ఉంది. మైఖేల్ లెవిట్ నెదర్లాండ్స్‌కు చెందిన 22 ఏళ్ల తుఫాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ 140 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ కలిగి, అగ్రస్థానంలో బ్యాటింగ్ చేసే సత్తా ఉన్నోడు. 2025 యూరప్ రీజియన్ ఫైనల్ క్వాలిఫైయర్‌లో ఇటలీపై 25 బంతుల్లో 34 పరుగులు, గ్వెర్న్సీ పై 3/11 ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ వైస్ కెప్టెన్ ఇబ్రహీం జాద్రాన్ అద్భుతమైన బ్యాటింగ్ ఫామ్‌లో ఉన్నాడు. 24 ఏళ్ల ఈ ఓపెనర్ ఈ యేడాది జనవరిలో వెస్టిండీస్‌తో జరిగిన తొలి టి20లో 56 బంతుల్లో 87 రన్స్‌తో అజేయంగా నిలిచాడు. జింబాబ్వేపై వరుసగా నాలుగు టి20 అర్ధ సెంచరీలతో చెలరేగాడు.

దక్షిణాఫ్రికాకు చెందిన 22 ఏళ్ల మిడిల్ ఆర్డర్ డైనమో డెవాల్డ్ బ్రెవిస్ 173.70 స్ట్రైక్ రేట్‌తో ఓ పవర్‌హిట్టర్‌గా పేరుగాంచాడు. ఆగస్టు 2025లో ఆస్ట్రేలియాపై 56 బంతుల్లో 125 రన్స్ చేసి రికార్డు బద్దలు కొట్టాడు. జింబాబ్వేకు చెందిన 22 ఏళ్ల బ్యాటింగ్ స్టార్ బ్రియాన్ బెన్నెట్ టి20లో ఒక కీలక ప్లేయర్‌గా ఎదిగాడు. 2025లో సెంచరీతో సహా 936 రన్స్ (స్ట్రైక్ రేట్ 145+) చేశాడు. బెన్నెట్ దూకుడుతోపాటు, తుఫాన్ ఇన్నింగ్స్ ఆడగల సామర్థ్యం జింబాబ్వేకు కీలకం. న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ జాకబ్ డఫీ 2025లో అద్భుతంగా రాణించాడు. అతను అన్ని ఫార్మాట్లలో కలిపి 17 సగటుతో 81 వికెట్లు పడగొట్టాడు. 2025లో అతని టీ20 ప్రదర్శన 35 వికెట్లుగా మారింది. నమీబియా ఆల్ రౌండర్ జాన్ ఫ్రైలింక్ ఇటీవలి టోర్నీల్లో కీలక ఆటగాడిగా ఉన్నాడు. 2025 ఆఫ్రికా క్వాలిఫయర్‌లో నైజీరియాపై సెంచరీతో తనదైన ముద్ర వేశాడు. 130 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్, ఎకనామిక్ సీమ్ బౌలింగ్ చేయడం అతని స్పెషల్. ఐర్లాండ్ ఆల్ రౌండర్ కర్టిస్ కాంఫర్ మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ తోపాటు, సీమ్ బౌలింగ్ అతని సొంతం. ఐర్లాండ్ ఇటీవలి టీ20లో కీలక పాత్ర పోషించాడు. బంగ్లాదేశ్‌పై విజయంలో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు.




## టాటా స్టీల్ చెస్ ..
## గుకేష్‌కు తొలి ఓటమి

**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ విజ్క్ ఆన్ జీ-2026 లో భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ టోర్నమెంట్‌లో తొలి ఓటమిని ఎదుర్కొన్నాడు. మునుపటి రౌండ్‌లో తన తొలి విజయం తర్వాత, గుకేష్ అదే జోరును కొనసాగించలేకపోయాడు. నెదర్లాండ్స్‌లో జరిగిన ఈ ఆరో రౌండ్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్‌కు నల్లటి పావులతోతలొగ్గాడు. ఈ ఓటమితో, గుకేష్ ఇప్పుడు 6 ఆటల్లో కేవలం 3 పాయింట్లతో టాప్ 5 నుండి నిష్క్రమించాడు. నోడిర్బెక్ కంటే 1.5 పాయింట్ల పెద్ద తేడాతో వెనుకబడి ఉన్నాడు. అలాగే గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞాన్ తన ఆరో రౌండ్ మ్యాచ్ అప్‌లో స్లోవేనియాకు చెందిన వ్లాదిమిర్ ఫెడోసీవ్‌తో జరిగిన టోర్నమెంట్‌లో వరుసగా నాలుగో డ్రా ఆడాడు. డిఫెండింగ్ ఛాంపియన్ ఇప్పుడు 2/6తో, ప్రస్తుతం టోర్నమెంట్ సగం దశలో టాప్ 10 కి వెలుపల ఉన్నాడు. ఇంకా 7 రౌండ్లు మిగిలిఉన్నాయి. బ్లాక్ పావులు కలిగి ఉన్న గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ జర్మనీకి చెందిన మాథియాస్ బ్లూబామ్‌తో జరిగిన మ్యాచ్‌లో పూర్తిగా భిన్నమైన స్థితిలో ఆడాడు. గత రెండు ఆటల్లో కేవలం సగం పాయింట్ మాత్రమే గెలిచిన అర్జున్ 3పాయింట్లతో టాప్ 5 కంటే దిగజారిపోయాడు. మరోవైపు, గ్రాండ్ మాస్టర్ అరవింద్‌చితంబరం ఉజ్బెకిస్తాన్‌కుచెందిన సిందరోవ్‌తో జరిగిన మ్యాచ్‌ను డ్రాగా ముగించాడు.

## స్క్వాట్ టోర్నమెంట్ ఆఫ్ ఛాంపియన్స్‌లో..
# రెండో రౌండ్‌కు అనాహత్



**న్యూఢిల్లీ:** భారత్ ప్రముఖ మహిళా టీనేజ్ క్రీడాకారిణి అనహత్ సింగ్ న్యూయార్క్‌లో జరిగిన పిఎస్ఎ ప్లాటినం ఈవెంట్ అయిన స్క్వాట్ టోర్నమెంట్ ఆఫ్ ఛాంపియన్స్‌లో రెండవ రౌండ్‌కు దూసుకెళ్లింది. అయితే పురుషుల విభాగంలో అభయ్ సింగ్ మాత్రం తన ప్రారంభ గేమ్‌లో ఐదు సెట్ల మ్యాచ్‌లో స్వల్ప తేడాతో ఓడిపోయాడు. న్యూయార్క్‌లో శనివారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో ప్రపంచ 29వ ర్యాంకర్ అభయ్‌ను స్పెయిన్‌కు చెందిన ఐకర్ పజారెస్ 4-11, 11-4, 7-11, 11-3, 3-11 స్కోరుతో ఓడించాడు. ఇక ప్రపంచ 31వ ర్యాంకర్ అనాహత్ సింగ్ ఇంగ్లాండ్‌కు చెందిన లూసీ టర్మెల్‌ను 11-3, 11-6, 9-11, 13-11 స్కోరుతో ఓడించింది. తదుపరి మ్యాచ్‌లో జపాన్ ఆరో సీడ్ సతోమి వటనాబేతో తలపడనుంది. కాగా ఈ నెల ప్రారంభంలో, బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయంలో జరిగిన బ్రిటిష్ జూనియర్ ఓపెన్ స్క్వాష్ టోర్నమెంట్‌లో మహిళల అండర్19 ఫైనల్‌లో అనాహత్ నాలుగు హోరాహోరీ పోటీలలో ఓడిపోయింది. వివిధ వయసుల విభాగాల్లో ఆమె తొమ్మిదవ బిజెఒ ఫైనల్‌లో అనహత్ 9-11, 11-7, 3-11, 9-11 స్కోరుతో ఫ్రెంచ్ రెండవ సీడ్ లారెన్ బాల్టయాన్ చేతిలో ఓడిపోయింది. సెమీఫైనల్‌లో కేవలం 28 నిమిషాల్లోనే ఈజిప్టుకు చెందిన మలికా ఎల్ కరాక్సీ (3/4)ను 11-8, 11-7, 11-9 తేడాతో ఓడించడం ద్వారా ఆమె ప్రతిష్టాత్మక స్క్వాష్ ఈవెంట్‌లో తొలిసారిగా మహిళల అండర్19 ఫైనల్‌కు చేరుకుంది. ఆ ఫైనల్‌లో అనహత్ 9-11, 11-7, 3-11, 9-11 స్కోరుతో ఫ్రెంచ్ రెండవ సీడ్ లారెన్ బాల్టయాన్ చేతిలో ఓడిపోయింది. అయితే ఈ టోర్నీలో తొలి విజయం సాధించి రెండో రౌండ్‌కు చేరుకుంది.



## ప్రో రెజ్లింగ్ లీగ్‌లో..
# ఆధిక్యంలో మహారాష్ట్ర
## హర్యానాకు తొలి ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్-2026 సందర్భంగా జరిగిన పోటీల్లో మహారాష్ట్ర కేసరి హర్యానా థండర్‌కు తొలి ఓటమిని ఇచ్చింది. ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో మహారాష్ట్ర తన ప్రత్యర్థి హర్యానాను 5-4 తేడాతో ఓడించింది. 4-4తో టై ముగిసిన తర్వాత, అమిత్ (86 కిలోల) పురుషుల విభాగంలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి ఒకే పాయింట్ తేడాతో విజయాన్ని సాధించాడు. నాలుగు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో మహారాష్ట్రని అగ్రస్థానంలో నిలిపాడు. గతంలో అజేయంగా నిలిచిన హర్యానా థండర్స్ ఈ సీజన్‌లో తొలి ఓటమిని చవిచూసి ఉన్నత స్థాయి మ్యాచ్‌లో పూర్తిగా ఓడిపోయింది. అలాగే తొలి మహిళల (53) విభాగంలో హర్యానా కెప్టెన్ యుయి సుసాకి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఆమె వరుసగా టేక్‌డౌన్లు, ఎక్స్‌పోజర్ సీక్వెన్స్‌లతో కేవలం 85 సెకన్లలోనే హర్యానాకు 1-0 ఆధిక్యాన్ని ఇచ్చింది. పురుషుల పోటీలో (74) పర్వీందర్ టేక్‌డౌన్ అండ్‌టర్న్ సీక్వెన్స్‌ను ప్రారంభించి 14-8 తేడాతో అద్భుతమైన విజయాన్ని సాధించాడు. హెవీవెయిట్ విభాగంలో మహారాష్ట్ర కెప్టెన్ రాబర్ట్ బరాన్ ద్వారా ఖాతా తెరిచింది. 125 కిలోల పోటీలో బరన్ చివరి దశలో తీవ్ర ఒత్తిడితో అనిరుధ్ గులియాను 7-3తో ఓడించాడు. మహిళల (52) టైలో మహారాష్ట్రకు దుడోవా బిల్యానా జివ్కోవా అనుకూల ప్రదర్శన ఇచ్చింది. మహిళల విభాగంలో (57) మనీషా భన్వాలా ద్వారా మహారాష్ట్ర సగం దశలో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. వ్యూహాత్మక పోరులో భన్వాలా నేహా సంగ్వాన్‌ను 7-6తో ఓడించి మహారాష్ట్రను 3-2తో ఆధిక్యంలోకి తీసుకెళ్లింది. పురుషుల విభాగంలో (65) టెవాన్యన్ వాజ్గెన్ 10-4 తేడాతో ఘన విజయం సాధించి మహారాష్ట్రను 4-2తో ఆధిక్యంలో నిలిపింది. పురుషుల (57) టైలో హర్యానాకు అంకుష్ చంద్రం గట్టి పోటీ ఇచ్చి 11-5 విజయాన్ని సాధించాడు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో.. ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు
# బాంబ్రీ, గోరాన్సన్ జోడీ



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2026లో భారత్ స్టార్ ఆటగాడు యుకీ బాంబ్రీ, తన స్వీడిష్ భాగస్వామి ఆండ్రీ గోరాన్సన్‌తో కలిసి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. మెల్‌బోర్న్‌లో శనివారం 2 గంటల 11 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండోస్వీడిష్ జంట 4-6, 7-6, 6-3 తేడాతో డచ్‌మెక్సికన్ జంట డేవిడ్ పెల్-శాంటియాగో గొంజాలెజ్‌లను ఓడించింది. ఒక సెట్ వెనుకబడిన తర్వాత ఈ జంట రెండవ సెట్‌లో గెలిచి చివరి 16కి చేరుకున్నారు. యుకీకి, ఇది ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అతని రెండవ ప్రీక్వార్టర్ ఫైనల్ ప్రదర్శన. కాగా ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్‌లో యుకీకి ఇది 5వ ప్రదర్శన. గతంలో అతను పెద్దగా మంచి ఫలితాలను సాధించలేదు, గత 3 పోటీలలో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. ఇక ఇప్పుడు ఈ ఇండోస్వీడిష్ ద్వయం ఈ నెల 26న బ్రెజిలియన్ జోడీ ఓర్లాండో లూజ్-రాఫెల్ మాటోస్‌పై విజయం సాధించడం ద్వారా ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తన తొలి క్వార్టర్ ఫైనల్ చేరుకోవాలనే లక్ష్యంగా పెట్టుకున్నాడు. కాగా మరో భారత్ స్టార్ ప్లేయర్ శ్రీరామ్ బాలాజీ అతని ఆస్ట్రియన్ భాగస్వామి నీల్ ఒబెర్లీట్నర్‌తో కలిసి రెండవ రౌండ్‌లో ఓటమి పాలయ్యాడు.

# 100 డాలర్లకు పెరిగిన ఔన్స్ వెండి



వాణిజ్యం

## ఐదువేల డాలర్లకు చేరువగా పసిడి
## స్పాట్‌మార్కెట్‌లో వెండి రూ.3.55 లక్షలు
## బంగారంధరలు తులం 1.58 లక్షలు

**ముంబయి,జనవరి 24:** వెండిధరలు బులియన్‌చరిత్రలో మొదటిసారిగా అంతర్జాతీయ మార్కెట్లలోఔన్స్ ఒక్కింటికి 100 డాలర్లకు పెరిగింది. స్పాట్ మార్కెట్ దరలు కూడా 4.2శాతంపెరిగి 100.29 డాలర్లకు చేరింది. 2025లో వెండిదరలు సుమారు రెట్టింపు అయ్యాయి. 40శాతం కొత్తసంవత్సరంలో ఇప్పటివరకూ పెరిగాయి. అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటినుంచి చూస్తే వెండి బంగారం ధరలు 225 శాతంపెరిగినట్లు బులియన్ రంగ నిపుణులు చెపుతున్నారు. భౌగోళిక ఉద్రిక్తతలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడులవైపు మొగ్గుచూపించడమే వెండిధరలు పెరుగుదలకు కారణం అవుతుంది. 2026లో ఇప్పటివరకూ 15శాతం పెరిగింది. ఇక పసిడిధరల పరంగా వారాంతంలో ఔన్స్ ఒక్కింటికి 4967గా నిలిచింది. తదనంతరం ఐదువేల డాలర్లకు చేరువ అయింది. యూరోప్, అమెరికాలమధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొంతవరకూ సర్దుబాటు కావడం, గ్రీన్‌ల్యాండ్ ఆక్రమణలు వంటివాటినుంచి ధోరణి మార్చుకోవడంతో వెండి బంగారం ధరలు కొంతమేర ఈ వారంలో తగ్గినట్లే తగ్గి మళ్లీపెరిగాయి. వెనిజులా, ఇరాన్, గ్రీన్‌ల్యాండ్‌లపై అమెరికా అనుసరించే వ్యూహాలు అనిశ్చితంగా ఉండటంతో ఇన్వెస్టర్లు వెండిపైనే ఎక్కువ పెట్టుబడులుపెట్టారు. దీనికితోడు అంతర్జాతీయంగా వెండి సరఫరాలో తీవ్ర లోటు కనిపిస్తోంది. గనులనుంచి సరఫరా కావడమే తగ్గింది. కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు కూడా ఆరోపణలున్నాయి. ప్రస్తుత డిమాండ్ సరఫరాకు మించి రెట్టింపుస్థాయిలో ఉంది. విద్యుత్ వాహన బ్యాటరీలు, లిథియం ఇయాన్ బ్యాటరీలు, చిప్‌లు, సోలార్ ప్యానెళ్ల తయారీలో వాడకం పెరగడంతో పారిశ్రామిక డిమాండ్‌కూడా సరఫరాకు మించిపోయింది. అందువల్లనే వెండిధరలు నింగినితాకుతున్నట్లు తెలుస్తోంది.

ఈ ఏడాది చివరినాటికి బంగారంఔన్స్ ఒక్కింటికి 5400 డాలర్లకు చేరుతుందన్న అంచనాలున్నాయి. అంతకుముందు గోల్డ్‌మ్యాన్ శాక్స్‌సంస్థ 4900 డాలర్లుగా అంచనావేసింది. బంగారంధరలు 0.5శాతం పెరిగి 5959.39గా సింగపూర్ మార్కెట్‌లో చేరాయి. వెండిధరలు సింగపూర్‌వరకూ 96.91 డాలర్లు ప్లాటినం, పల్లాడియమ్‌వంటి విలువైన ఖనిజాలు కూడా పెరిగాయి. స్పాట్ మార్కెట్‌లో తులం బంగారం ఒక్కరోజే 1470 పెరిగింది. దీనితో బంగారం 24 క్యారెట్ల ధర రూ.1,58,620వద్దట్రేడ్ అయింది. 22 క్యారెట్ల బంగారం 1350 పెరిగి రూ.1,45,400వద్ద అమ్మకాలుసాగాయి. స్పాట్‌మార్కెట్‌లో కొంత ఉపశమనం కలిగించినా కిలో వెండి రూ.3.35 లక్షలవద్ద విక్రయిస్తున్నారు. హైదరాబాద్, చెన్నైలలో మాత్రం కిలో వెండి రూ.3.55 లక్షలుగా ఉంది. ఢిల్లీ, ముంబయి, కోల్‌కత్తాల్లో కిలో వెండి రూ.3.35 లక్షలుగా ఉన్నట్లుబులియన్ రంగ నిపుణులు చెపుతున్నారు.

## 14 బిలియన్ డాలర్లు పెరిగిన
# భారత ఫోరెక్స్ నిల్వలు!



**ముంబయి, జనవరి 24:** భారత విదేశీ కరెన్సీ నిల్వలు 14 బిలియన్ డాలర్లుపెరిగాయి. ఈనెల 16వ తేదీతో ముగిసిన వారానికి సంబంధించిన డేటాను రిజర్వుబ్యాంకు విడుదలచేసింది. అంతకుముందువారంలో నిల్వలు 392మిలియన్ డాలర్లుపెరిగి 687 బిలియన్ డాలర్లకు చేరాయి. మొత్తంగా రిజర్వులు 701.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు కూడా 9.6 బిలియన్ డాలర్లుపెరిగి 560 బిలియన్ డాలర్లకు చేరాయి. అదనంగా బంగారం నిల్వలు కూడా 4.6 బిలియన్ డాలర్లుపెరిగాయి. మొత్తం విదేశీ కరెన్సీ కిట్టీలో గడచిన 13 వారాలతోపోలిస్తే గరిష్టంగా ఉన్నాయి. భారత ఫారెక్స్ నిల్వలు 2024 సెప్టెంబరులో ఒక్కసారి 705 బిలియన్ డాలర్లకు చేరాయి. ఆర్థిక వ్యవస్థపరంగా తన నెలవారీ జనవరి నివేదికలో ఆర్బీఐ భారత విదేశీ కరెన్సీ నిల్వలు శ్రేయోదాయక స్థాయిలోనే ఉన్నాయని, 11 నెలలవరకూ దిగుమతులకు ఇబ్బందులు ఉండవని, అంతేకాకుండా 92శాతం బాహ్యరుణాల వాటాకు సమానంగా నిల్వలున్నట్లు వెల్లడించింది. 2025-26లో ఇప్పటివరకూ భారత విదేశీ కరెన్సీ నిల్వలు ఆరు బిలియన్ డాలర్లు పెరిగాయి. రిజర్వుబ్యాంకు డాలర్ల విక్రయం బాడ్ల విక్రయాలు వంటి వాటివల్లనే 10 బిలియన్ డాలర్లవరకూ పెరిగాయని తేల్చింది. బంగారం ధరలు కూడా 7,3శాతంపెరిగి ఔన్స్ ఒక్కింటికి 4933 డాలర్లుగా నడిచింది. నవంబరు చివరినాటికి డాలర్ల స్థాయిలో కొంతమేర కొరత కనిపించింది. 66.04 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ మొత్తంలో 18.8 బిలియన్ డాలర్లు ఒకనెల కాంట్రాక్టులు, 16.8 బిలియన్ డాలర్లు ఒకటినుంచి మూడు నెలల వ్యవధిలోనివి, 2.1 బిలియన్ డాలర్లు మూడునెలలు లేదా ఏడాది వ్యవది ఉన్నవి ఉన్నాయి. మిగిలిన 28 బిలియన్ డాలర్లు ఏడాదికిమించి కాలపరిమితి తీరితే చెల్లించాల్సి ఉంటుంది. ఇక స్పెషల్‌డ్రాయింగ్ రైట్స్ కూడా 35 మిలియన్ డాలర్లు తగ్గి 18,7 బిలియన్ డాలర్లకు చేరాయి. ఐఎంఎఫ్ వద్ద భారత రిజ్వుస్థాయి 73 మిలియన్ డాలర్లు తగ్గి 4.6 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్బీఐ విశదీకరించింది.

## 12 కంపెనీల ఐపిఒలకు
# సెబీ అనుమతులు




**ముంబయి, జనవరి 24:** స్టాక్ మార్కెట్ల పర్యవేక్షణ సంస్థ సెబీ వారాంతంలోనే 12 ఐపిఒలు జారీచేసేందుకు కంపెనీలకు అనుమతి నిచ్చింది. హెల్లా ఇన్‌ఫ్రా మార్కెట్‌కూడా వీటిలో ఉంది. పర్పుల్ స్టైల్‌ల్యాబ్స్, జైజగదాంబ, యుకెబి ఎలాక్ట్రానిక్స్, సిఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్, ట్రాన్స్‌లైన్ టెక్నాలజీస్, మెడికాప్ హెల్త్‌కేర్, ఓ స్వాల్ కేబుల్స్, బివిజి ఇండియా, సాయి పేరేంటరల్స్, కమ్‌టెల్ నెట్‌వర్క్స్, సిఫి ఇన్ఫినిట్ స్పేసెస్ వంటివి ఉన్నాయి. ఈ 12 కంపెనీలు సెబీ వద్ద గత ఏడాది జూన్, అక్టోబరు నెలల్లోనే డిఆర్‌హెచ్‌పిని దాఖలుచేసాయి. సెబీ పరిశీలన తర్వాత జనవరి 19 నుంచి 23 మధ్యలోనే అనుమతులు జారీచేసింది. పబ్లిక్ ఇష్యూలకు అనుమతులు జారీచేసింది. టైగర్ గ్లోబల్ మద్దతున్న హెల్లా ఇన్‌ఫ్రా మార్కెట్ రూ.4500 నుంచి 5500 కోట్లు సమీకరించేం దుకు నిర్ణయించింది. సిఫి ఇన్ఫినిట్ స్పేసెస్ రూ.2500 కోట్లు, ఒఎఫ్ఎస్‌లో 1200 కోట్లు సమీకరించాలని నిర్ణయించింది. పర్పుల్‌స్టైల్ ల్యాబ్స్ రూ.660 కోట్లు, యుకెబి ఎలక్ట్రానిక్స్ 400 కోట్లు, ఆఫర్‌ఫర్‌సేల్ ద్వారా మరో రూ.400 కోట్లు సమీకరించేందుకు నిర్ణయించాయి. ఓస్వాల్‌కేబుల్స్ రూ.300 కోట్లు రాబట్టుకునేయత్నాలు ప్రారంభించింది. తర్వాత 2.22 కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్‌ఫర్‌సేల్‌కూడా ఉంది. అదేవిధంగా బివిజి ఇండియా ఐపిఒ రూ.300 కోట్లు, ఆఫర్‌ఫర్‌సేల్‌లో 2.85 కోట్ల ఈక్విటీషేర్లు విక్రయిస్తోంది. కామ్‌టెల్ నెట్‌వర్క్స్ కూడా రూ.900 కోట్ల పబ్లిక్ ఇష్యూక వస్తోంది. తాజా ఇష్యూతో రూ.150 కోట్లు,ఒఎఫ్ఎస్‌ద్వారా రూ.750 కోట్లు సమీకరిస్తుంది. అలాగే సీఎంఆర్‌గ్రీన్ టెక్నాలజీస్ ఐపిఒద్వారా రూ.4.28కోట్ల ఈక్విటీషేర్లను లిస్టింగ్‌చేస్తోంది.




## అల్ట్రాటెక్ నికరలాభం
# రూ.1729.44కోట్లు

**ముంబయి, జనవరి 24:** అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ మూడోత్రైమాసికంలో నికరలాభం 1729.44కోట్లు ఆర్జించింది. ఏడాదిక్రితం ఇదే త్రైమాసికంలో 1363.44కోట్లు ఆర్జించిన సంస్థ ఈ సారిభారీగా పెంచుకోగలిగింది. లావాదేవీల ద్వారా రాబడులు రూ.21,829.68 కోట్లు ఆర్జించింది. అదే గత ఏడాది ఇదేకాలంలో 17,778.83 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది మూడు, తొమ్మిది నెలల కాలంలో కూడా భారీ వృద్ధిని నమోదుచేసింది. ఇండియా సిమెంట్స్, బిర్లావైట్ వాల్‌కేర్; రాస్ అల్‌ఖైమా, యుఎఇ కేంద్రంగా ఉన్న రాక్‌డబ్ల్యుసిటి కంపెనీలను ఆర్జించడంతో ఆర్థికపరిపుష్టికూడా పెరిగింది. ఇక కేశోరామ్ ఇండస్ట్రీస్ విలీనం కూడా 2025 మార్చి ఒకటవ తేదీనుంచి అమలులోకి వచ్చింది.

సమిష్టి రాబడులపరంగా డిసెంబరు త్రైమాసికంలో 21,965.26 కోట్లుగా ఉన్నాయి. అమ్మకాలు కూడా 15శాతం పెరిగి 33.85శాతంపెరిగాయి. గ్రేసిమెంట్ ఉత్పత్తి 36.37 మిలియన్ టన్నులుగా ఉంది. డిసెంబరు త్రైమాసికంలో 15.4శాతంపెరిగింది.

కెపాసిటీ వినియోగం కూడా ఐదుశాతంపెరిగి 77శాతంగా ఉంది. రెడిమిక్స్ కాంక్రీట్ 26శాతంపెరిగి 1848 కోట్ల రాబడులు తెచ్చింది. రెడిమిక్స్‌వాటా సిమెంట్ విబాగంపరంగద 3శాతం వాటాతో ఉంటుంది. అల్ట్రాటెక్ నిర్వహణ లాభం ప్రతి మెట్రిక్ టన్నుకు 140 రూపాయలు పెరిగింది. త్రైమాసికం వారీగా 1051కి చేరినట్లు కంపెనీ ప్రకటించింది. అమ్మకాలు మొత్తంగా 2.59 మిలియన్ టన్నులు ఉన్నట్లు వెల్లడించింది. గత ఏడాదికంటే 25శాతంపెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ మూలధన వ్యయం కింద 2357 కోట్లు వెచ్చించినట్లు వివరించింది.

# కోటక్ బ్యాంకు నికరలాభం రూ.4924కోట్లు




**ముంబయి,జనవరి 24:** ప్రైవేటు రంగంలోని కోటక్ మహీంద్ర బ్యాంకు మూడోత్రైమాసికంలో నికరలాభాలు ఐదుశాతం పెంచుకోగలిగింది. డిసెంబరు త్రైమాసికంలో రూ.4924 కోట్లు నికరలాభం ఆర్జించినట్లు బ్యాంకు ప్రకటించింది. కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. నికరవడ్డీ ఆదాయం, ఇతర వడ్డీయేతర ఆదాయాలు కూడా స్వల్పవృద్ధిని నమోదుచేసాయి. క్రమానుగతంగా చూస్తే బ్యాంకు నికరలాభం ఆరుశాతం పెరిగింది. నికర వడ్డీ ఆదాయం ఐదుశాతం పెరిగి 7565 కోట్లకు చేరితే స్థూల అడ్వాన్సులు 15శాతం పెరిగాయి. వార్షికవృద్ధితో చూస్తే నాలుగుశాతం పెరిగి 4.99 లక్షలకోట్లకు చేరాయి. ఇతర రాబడులు 8శాతంపెరిగి 2838 కోట్లకు చేరాయి. నిరకవడ్డీ మార్జిన్ 4.54శాతంగా ఉంది. నిమ్‌గా పిలిచే ఈ అంశం 39 బేసిస్ పాయింట్లు తగ్గింది. మూడో త్రైమాసికంలో రూ.810 కోట్లు కేటాయింపులున్నట్లు బ్యాంకు ప్రకటించింది. తాజాగాచూస్తే బ్యాంకు 1605 కోట్లు స్లిప్పేజి ఉన్నట్లు వెల్లడించింది. స్థూల నిరర్ధక ఆస్తులు 1.30శాతం ఉంటే నికర నిరర్ధక ఆస్థులు మొత్తం అడ్వాన్సుల్లో 0.31శాతం ఉన్నాయి. బ్యాంకు నికర అడ్వాన్సులు 16శాతంపెరిగి 4.80 లక్షలకోట్లకు చేరాయి. బ్యాంకు కన్స్యూమర్ బ్యాంకింగ్ పోర్టుఫోలియోలో స్థిరాస్థి తనఖా రుణాలు 18శాతం పెరిగాయి. 1.44 లక్షలకోట్లకు చేరాయి. క్రెడిట్‌కార్డు విభాగం 13శాతం తగ్గాయి. కమర్షియల్ బ్యాంకింగ్ విభాగంలో ఏడుశాతం ఉంది. 1.02 లక్షలకోట్లుగా ఉన్నట్లు బ్యాంకు ప్రకటించింది. ఇక హోల్‌సేల్ బ్యాంకింగ్ పోర్టుఫోలియో 17శాతం వృద్ధికనిపించింది. 1.52 లక్షలకోట్ల రూపాయలుగా ఉందని బ్యాంకు ప్రకటించింది. బ్యాంకు మొత్తం డిపాజిట్లు రూ.5.42 లక్షలకోట్లుగా ఉన్నాయి. సగటు డిపాజిట్లు 5.26 లక్షలకోట్లకు పెరిగాయి. వార్షికవృద్ధి 15శాతం ఉందని తెలిపింది. కాసా రేషియో కూడా 41.3శాతంగా ఉంది. బ్యాంకు నిధుల వ్యయం 4.54శాతంగా ఉంది. క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తికూడా 88.6శాతంగా ఉంది. బ్యాంకు రూ.15 వేలకోట్లను ఎన్సీడీరూపంలో సమీకరించేందుకు బోర్డు ఆమోదం తెలిపిందని వెల్లడించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.